
చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**అరటి ధరలపై జగన్ తప్పుడు ప్రచారం**
- వాస్తవాలు వక్రీకరించి ట్వీట్లు
8



# వినియోగదారే ఉత్పత్తిదారు!

- ప్రభుత్వ భవనాలపై విస్తృతస్థాయిలో సౌర విద్యుదుత్పత్తి
- ఫెర్రో అల్లాయ్స్‌కు మరో ఏడాది ప్రోత్సాహకాలు పొడిగింపు
- ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు
- రాష్ట్రంలో 5 వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు
- ఎనర్జీ రంగంలో ఒప్పందాలు 60 రోజుల్లో కార్యారూపం దాల్చాలి
- పీపీఏల రద్దుతో ప్రజలపై రూ.9 వేల కోట్ల భారం మోపిన గత పాలకులు
- విద్యుత్ వ్యవస్థల సమర్థ నిర్వహణతో భారాన్ని జీరో చేశాం
- విద్యుత్ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన

2



## కామన్ డేటా సెంటర్.. ఆర్టీజీఎస్

3

- నెలాఖరునుంచి డేటాలేక్ ద్వారా సమాచార విశ్లేషణ
- ప్రజల్లో సానుకూల దృక్పథం పెరిగేలా పౌరసేవలు
- ఆర్టీజీఎస్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



## 'స్క్రబ్ టైఫస్'పై అవగాహన కల్పించండి

2

- వ్యాధి విస్తృతానికి ముందే చికిత్సలు అందించండి
- స్క్రబ్ టైఫస్ కేసులు నమోదుపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఇది అంటువ్యాధి కాదని సీఎం దృష్టికి తెచ్చిన అధికార్లు



## ఉత్తరాంధ్రలో మెటల్ క్లస్టర్

- ఖనిజ ఉత్పత్తుల కంపెనీలను ప్రోత్సహించాలి
- ఏపీఎండీసీని మరింత బలోపేతం చేయాలి
- గనుల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు

3



## 'మొంథా' నష్టం రూ.6,352 కోట్లు

- కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మంత్రులు లోకేష్, అనిత భేటీ
- తుపాను నష్టంపై నివేదిక అందజేత

4

## మొంథా తుపానుతో.. వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం



4

- కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు మంత్రులు లోకేష్, అనిత నివేదన

## నల్లజర్లలో నేడు 'రైతున్నా.. మీకోసం'

- వర్క్‌షాప్‌నకు హాజరవుతున్న సీఎం చంద్రబాబు
- తూర్పు గోదావరి, ఎన్టీఆర్ జిల్లాలో పర్యటన
- విజయవాడలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవానికీ హాజరు

3

## జగన్ హయాంలో విధ్వంసం.. నేడు శరవేగంతో ప్రాజెక్టులు

- ఐదేళ్ల వైసీపీ పాలనలో నిర్వహణ, మరమ్మత్తులకూ మొండిచేయి
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో 17 నెలల్లోనే సాగునీటి ప్రాజెక్టుల పరుగులు
- ఏడాదిలోనే హంద్రీనీవా పూర్తి
- గోదావరి పుష్కరాలకు ముందే పోల'వరం'
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల

8



## ఉత్తరాంధ్రకు గేమ్‌ఛేంజర్.. ఏవియేషన్ ఎడ్యుసిటీ!

- అభివృద్ధి ప్రణాళిక ఖరారు
- ఢిల్లీలో జీఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులతో మంత్రి లోకేష్ భేటీ

4

## పీపీపీ మోడల్‌తో అదనంగా మెడికల్ సీట్లు

- మంచి చేస్తుంటే వైసీపీకి ఎందుకు కడుపుమంట?
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

7

## అక్రమ కేసులు కాబట్టే వీగిపోతున్నాయ్..

8

- చంద్రబాబు తప్పు చేయలేదు..చేయబోరు
- జగన్‌రెడ్డి ఎందుకు తప్పించుకుంటున్నారు
- లిక్కర్ కుంభకోణంలో దోచుకుంది వారే
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి

## ప్రజా రాజధానిపై దాడి చేయడమంటే.. యువత భవిత.. రాష్ట్ర ప్రగతిపై దాడి చేయడమే

- ప్రాంతీయ విద్వేష కుట్రల్ని కొనసాగించడమే
- ప్రజలు తిరస్కరించిన మూడు ముక్కలాటలో మునిగిపోవడమే
- అమరావతి స్వయం సమృద్ధ ఉద్యోగ కల్పవృక్షం
- అవినీతి విషపుత్రిక సాక్షి ఉద్యోగి వర్దెల్లి మురళి కుతంత్రం -30

5

# వినియోగదారే ఉత్పత్తిదారు!

- ప్రభుత్వ భవనాలపై విస్తృతస్థాయిలో సౌర విద్యుదుత్పత్తి
- ఫెర్రో అల్లాయ్స్‌కు మరో ఏడాది ప్రోత్సాహకాలు పొడిగింపు
- ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు
- రాష్ట్రంలో 5 వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు
- ఎనర్జీ రంగంలో ఒప్పందాలు 60 రోజుల్లో కార్యారూపం దాల్చాలి
- పీపీఏల రద్దుతో ప్రజలపై రూ.9 వేల కోట్ల భారం మోపిన గత పాలకులు
- విద్యుత్ వ్యవస్థల సమర్ధ నిర్వహణతో భారాన్ని జీరో చేశాం
- విద్యుత్ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు ఉద్ఘాటన




అమరావతి (చైతన్య రథం): ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాదిపాటు ప్రోత్సాహకాలను పొడిగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కీలకమైన పరిశ్రమలుగా వీటిని గుర్తించి మరో ఏడాదిపాటు ప్రోత్సాహకాలను పొడిగిస్తున్నట్టు ప్రకటించారు. తద్వారా ప్రభుత్వంపై రూ.1,053 కోట్ల భారం పడనుంది. మంగళవారం సచివాలయంలో విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి.. రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పరిస్థితి, పీఎం కుసుమ్, ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద సోలార్ రూఫ్‌టాప్ పథకం, విద్యుదుత్పత్తి, పంపిణీ వ్యయం తగ్గింపు తదితర అంశాలపై ఉన్నతాధికారులతో చర్చించారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేకించి విద్యుత్ సరఫరా, పంపిణీ నష్టాలను 2029నాటికి 9.20 శాతం నుంచి గణనీయంగా తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. విద్యుత్ కొనుగోలు భారం తగ్గించుకునేందుకు ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఒప్పందాలు కుదుర్చుకోవాలని సూచించారు. పీఎం కుసుమ్ సహా ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. పీఎం కుసుమ్ ప్రాజెక్టు కింద 4,792 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ భవనాలపై సౌర ఫలకలను ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈమేరకు 483కు పైగా ప్రభుత్వ భవనాలపై సౌర ఫలకలను ఏర్పాటు చేసి 150 మెగావాట్లమేర విద్యుదుత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టనున్నారు. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు కూడా విద్యుత్ పొదుపు చేసేలా ఉపకరణాలు వినియోగించేందుకు అవగాహనా కార్యక్రమాల్ని చేపట్టాలని సీఎం సూచించారు.

### ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలు 60 రోజుల్లో కార్యాచరణ

రాష్ట్రంలో విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ముందుకొచ్చిన సంస్థలు ఐస్ (ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ) పాలసీ ద్వారా 60 రోజుల్లోనే తమ కార్యాచరణ ప్రారంభించేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. ఎలాంటి సమస్యలున్నా వాటిని పరిష్కరించి అనుమతులు జారీ చేయాలని స్పష్టం చేశారు. తద్వారా విద్యుదుత్పత్తిలో ఏపీ ఓ న్యూ ఎనర్జీ హబ్‌గా మారాలని స్పష్టం చేశారు. ఈ రంగంలో వినూత్న ఆవిష్కరణలు రావాల్సి ఉందన్నారు. అలాగే విద్యుత్ సంస్థలు రుణ సమీకరణలో వడ్డీ భారాన్ని తగ్గించుకోవాలని సూచించారు. విద్యుత్ కొనుగోలులోనూ వ్యయం తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో యూనిట్‌కు 20 పైసలచొప్పున కొనుగోలు వ్యయం తగ్గించినట్టు సీఎస్ కె విజయానంద్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈపీఎంఎస్ విధానంతో నిరంతర పర్యవేక్షణ ద్వారా రూ.400 నుంచి రూ.500 కోట్ల మేర పొదుపు చేయగలిగామని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఒప్పందాల ద్వారా కొనుగోలు వ్యయం తగ్గుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమలకు,వాణిజ్యం, గృహ అవసరాలు, వ్యవసాయ రంగానికి జరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషించాలని.. డిమాండ్‌కు తగినట్టుగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పీఎం కుసుమ్ కింద దేవాదాయ, జలవనరుల శాఖలకు చెందిన భూముల్లో విద్యుదుత్పత్తి చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. వినియోగదారులే విద్యుదుత్పత్తి చేయటం ద్వారా తాము వినియోగించుకున్న అనంతరం మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా ఆదాయం ఆర్జించేలా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగానే సోలార్ రూఫ్ టాప్ పథకం కింద సౌర ప్యానెళ్లు ఏర్పాటు చేస్తున్నామని సీఎం తెలిపారు. బీసీ వినియోగదారుకు 3 కిలోవాట్ల వరకూ రూ.20 వేల సబ్సిడీ అమలు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. చేనేతలకు ప్రభుత్వం ప్రకటించిన 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కూడా అమలు చేయాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా మూలధన రాయితీ, జీఎస్టీ మినహాయింపు సహా 9 అంశాలకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు.

### వెయ్యి ఈవీ బస్సుల కొనుగోలు

రాష్ట్రంలోని రిజర్వాయర్ల వద్ద పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుల ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను జెన్‌కో ఇరిగేషన్ అధికారులతో కలిసి అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల వద్ద పీఎస్పీ ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకుంటే పెద్ద ఎత్తున విద్యుదుత్పత్తి సాధ్యమవుతుందన్నారు. ఐదేళ్లలో ఆర్టీసీ బస్సులను ఈవీలుగా మార్చాలని సీఎం సూచించారు. త్వరలోనే వెయ్యి ఈవీ బస్సుల్ని కొనుగోలు చేయాలన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా 5 వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ పంపిణీ సంస్థలు నాన్ టారిఫ్ ఆదాయంపై దృష్టి పెట్టాలని సీఎం సూచనలు చేశారు. థర్మల్ పవర్ స్టేషన్లలోని బూడిదను వివిధ అవసరాలకు సద్వినియోగం చేసుకునే అంశాన్ని పరిశీలించాలని, కాలుష్యానికి అడ్డుకట్ట వేసేందుకు ఐఐటీ బృందంతో అధ్యయనం చేయించాలన్నారు.

### గత పాలకుల నిర్ణయాలతో విద్యుత్ వ్యవస్థ విధ్వంసం

గత పాలకులు విద్యుత్ వ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చేశారని ముఖ్యమంత్రి సమీక్షలో ప్రస్తావించారు. పీపీఏల రద్దు నిర్ణయంతో రూ.9వేల కోట్లమేర భారం ప్రజలపై పడిందన్నారు. విద్యుత్‌ను వినియోగించుకోకుండానే ఆయా విద్యుత్ కంపెనీలకు రూ.9 వేల కోట్ల ప్రజాధనాన్ని చెల్లించాల్సి వచ్చిందని గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఈ వ్యవస్థలను గాడిలో పెట్టామని తెలిపారు. విద్యుత్ వ్యవస్థల సమర్ధ నిర్వహణ ద్వారా విద్యుత్ ఛార్జీలను పెంచకుండానే ఆ భారాన్ని జీరో చేయగలిగామని సీఎం వివరించారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయటంతోపాటు దానికి రేటింగ్ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుదుత్పత్తికి లోటులేకుండా దీర్ఘకాలిక ప్రణాళికలు చేయాలని సూచించారు. విద్యుత్ రంగంలో నూతన ఆవిష్కరణల కోసం ప్రతీ ఏటా హ్యాకథాన్ నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు సూచించారు. సమీక్షకు మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ కె.విజయానంద్, ట్రాన్స్‌కో, జెన్కో, డిస్కమ్ సీఎండీలు హాజరయ్యారు.

# ‘స్క్రబ్ టైఫస్’పై అవగాహన కల్పించండి

- వ్యాధి విస్తృతానికి ముందే చికిత్సలు అందించండి
- స్క్రబ్ టైఫస్ కేసులు నమోదుపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఇది అంటువ్యాధి కాదని సీఎం దృష్టికి తచ్చిన అధికార్లు



అమరావతి (చైతన్య రథం): స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వ్యాధికి సంబంధించిన కేసుల నమోదుపై వైద్యారోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి సౌరభ్ గౌర్‌తో మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షించారు. ఇటీవల విజయనగరం జిల్లాలో స్క్రబ్ టైఫస్ బారినపడి చందక రాజేశ్వరి మృతి చెందిన తరహా ఘటనలు మరెక్కడా జరగకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. చిగ్గర మైట్ తరహా కీటకాలు కుట్టడంవల్ల వచ్చే వ్యాధితో పాటు, ప్రమాదాన్ని ఏవిధంగా కట్టడి చేయాలనేదానిపై ప్రజలకు వివరించాలన్నారు.

ఈ క్రమంలో చందక రాజేశ్వరి మృతికి సంబంధించిన అంశాలను ముఖ్యమంత్రికి సౌరభ్ గౌర్ వివరించారు. విజయనగరానికి చెందిన రాజేశ్వరీ అనే మహిళను చిగ్గర్ మైట్ అనే కీటకం కుట్టిందని, దీంతో ముందుగా టైఫాయిడ్ చికిత్స అందించారని... తర్వాత రాపిడ్ టెస్ట్ ద్వారా స్క్రబ్ టైఫస్ పాజిటివ్ అని తేల్చారని సౌరభ్ గౌర్ సీఎంకు వివరించారు. విజయనగరం క్వాసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రాజేశ్వరి చనిపోయారని అధికారులు చెప్పారు. స్క్రబ్ టైఫస్ కేసులు, ఆ వ్యాధి లక్షణాలు, అలాగే వాటివల్ల ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోననే అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సీఎం సూచించారు.

### స్క్రబ్ టైఫస్ అంటువ్యాధి కాదు..

ఓరింటియా సుసుగాముషి అనే బాక్టీరియా ద్వారా ఈ వ్యాధి సంక్రమిస్తుందని, ఇది అంటువ్యాధి కాదని అధికారులు స్పష్టం చేశారు. చిగ్గర మైట్స్ అనే కీటకాలు కుట్టడం ద్వారా ఈ వ్యాధి వస్తుందని, అధిక జ్వరం, చలి,తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పుల తోపాటు... మైట్ కుట్టిన తర్వాత పుండ్లు ఏర్పడడం వంటివి వ్యాధి లక్షణాలని సీఎంకు వివరించారు. సకాలంలో చికిత్స అందిస్తే, ఎటువంటి ఇబ్బందీ ఉండదన్నారు. ఈమేరకు స్క్రబ్ టైఫస్‌వంటి వ్యాధిపట్ల ప్రజలు, గ్రామీణ ప్రాంతాల్లోని వారికి అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకునేలా అధికారులు చూడాలన్నారు. ఏవైనా కీటకాలు కుట్టిన వెంటనే పరీక్షలు చేయించేలా చూడాలని... వ్యాధి తీవ్రత పెరగకముందే అవసరమైన చికిత్స అందించేలా వైద్యారోగ్యశాఖ సిద్ధంగా ఉండాలని సీఎం సూచించారు.ఈఏడాదిలో చిత్తూరు, కాకినాడ జిల్లాల్లో కేసులు నమోదయ్యాయని అధికారులు చెప్పారు. చిన్న చిన్న కీటకాలు కుడితే మృత్యువాతపడే స్థాయికి పరిస్థితి రాకూడదని... పూర్తిస్థాయిలో అవగాహన పెంచడమే దీనికి సరైన మార్గమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

చైతన్యరథం

# ఉత్తరాంధ్రలో మెటల్ క్లస్టర్

- ఖనిజ ఉత్పత్తుల కంపెనీలను ప్రోత్సహించాలి
- ఏపీఎండీసీని మరింత బలోపేతం చేయాలి
- గనుల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు



అమరావతి (చైతన్య రథం): ఏపీఎండీసీని ఆర్థికంగా మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో గనుల శాఖను సీఎం సమీక్షించారు. సమీక్షలో గనుల తవ్వకాలు... ఉచిత ఇసుక అమలువంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "లీజుకిచ్చిన గనులు కాకుండా... ఇతర ప్రాంతాల్లో ఎక్కడైనా అక్రమ తవ్వకాలు జరిగితే వాటిని ఆర్టీజీఎస్ వ్యవస్థ ద్వారా గుర్తించేలా చూడాలి. దీనికోసం డ్రోన్, శాటిలైట్ చిత్రాలను వినియోగించుకోవాలి. అలాగే గనులద్వారా వచ్చే ఆదాయం విషయంలో ఇతర రాష్ట్రాల్లో జరుగుతున్న పరిణామాలను అంచనా వేసుకోవాలి. గనుల ద్వారా ఆదాయాన్ని పొందుతున్న రాష్ట్రాల్లో ఒడిషా మొదటిస్థానంలో ఉంది. ఆ రాష్ట్రంలో ఎలాంటి పద్ధతులను అనుసరిస్తున్నారో గమనించి, వాటిని ఏపీలో అమలుచేసే అంశాన్ని పరిశీలించాలి. అలాగే గనులనుంచి వచ్చే వివిధ ఖనిజాలకు సంబంధించిన ముడి సరుకును ఇతర దేశాలకు ఎగుమతి చేయడంతోపాటు... ఆ ఖనిజాలకు వాల్యూయాడెడ్ చేయడం ద్వారా దేశీయంగా వాటిని వినియోగించుకుని.. మరింత ఆదాయం వచ్చేలా చేయాలి. విశాఖలో పెద్దఎత్తున కంపెనీలు వస్తున్నాయి. బాగా అభివృద్ధి జరగబోతోంది. ఉత్తరాంధ్ర కేంద్రంగా మెటల్‌కు సంబంధించిన క్లస్టర్ ఏర్పాటు చేయండి. విశాఖలో ఏర్పాటు కాబోయే వివిధ కంపెనీల నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్ సరఫరా జరిగేలా చూడాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## ఏయే ఖనిజాలు... ఏయే రంగాల్లో వాడతారో విశ్లేషించండి


"రాష్ట్రంలో లైమ్‌స్టోన్, బీచ్ శాండ్, ఐరన్ ఓర్, మాంగనీస్, క్వార్ట్జ్, సిలికా శాండ్, క్లేస్, గ్రానైట్ సహా వివిధ ఖనిజాలున్నాయి. ఈ ఖనిజాలు ఏయే ఉత్పత్తులకు ముడిసరుకుగా ఉపయోగపడుతాయో విశ్లేషించండి. ఆమేరకు ఏయే ఖనిజాలను నేరుగా ముడిసరుకు రూపంలో ఎగుమతులు చేయవచ్చు. ఏయే ఖనిజాలకు వాల్యూయాడ్ చేసి దేశంలోనూ.. రాష్ట్రంలోనూ వినియోగించుకోవచ్చోననే అంశంపై విశ్లేషించాలి. ఆ మేరకు గనుల శాఖ ఆలోచన చేయాలి. సిమెంట్ ఫ్యాక్టరీలు ఇప్పటికే లైమ్ స్టోన్ ఖనిజాన్ని తీసుకుంటున్నాయి. ఇదేవిధంగా ఐరన్ ఓర్ స్థానికంగా ఉన్న స్టీల్ పరిశ్రమలు ఉపయోగించుకుంటున్నాయి. అలాగే బీచ్ శాండ్ ద్వారా టైటానియం ఉత్పత్తులు, మాంగనీస్ ఖనిజం ద్వారా ఫెర్రో ఎల్లాయిస్ ఉత్పత్తులు, క్వార్ట్జ్-సిలికా శాండ్ ద్వారా సోలార్ ప్యానెళ్లు, సోలార్ పీవీ సెల్స్ ఉత్పత్తి, గ్లాస్ ఉత్పత్తులు, గ్రానైట్ ద్వారా కటింగ్-పాలిషింగ్ పరిశ్రమలు వంటివి వస్తాయి. ఇలాటి వాటిని ప్రోత్సహించాలి.

ఇలా వాల్యూ ఎడిషన్ చేసే పరిశ్రమలను ప్రోత్సహించే దిశగా గనుల శాఖ చర్యలు తీసుకోవాలి. అవసరమైతే ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాకాల పథకం ఏయే కంపెనీలకు వర్తిస్తుందో చూసి... ఆయా కంపెనీలకు ఇన్సెంటివ్ ఇచ్చేలా కేంద్రంతో సంప్రదిద్దాం. అప్పుడే రాష్ట్రానికి మరింతగా ఆదాయం పెరుగుతుంది. వీటితో పాటు... ఫ్యూచరస్టిక్ మినరల్స్ మీద ఫోకస్ పెట్టాలి. ఈమేరకు నిపుణుల సహాయాన్ని తీసుకోండి" అని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## రాజధాని పనులకు మెటీరియల్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకూడదు

"రాజధాని నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక, గ్రావెల్, మెటల్‌వంటి వాటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయండి. నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్ కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో లభ్యమవుతాయి. ఈ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలి. సింగిల్ విండో విధానంలో నేరుగా కలెక్టర్లతో మాట్లాడి... ఆ మెటిరీయల్‌ను సీఆర్డీఏకు పంపండి. మధ్యలో ఎవరైనా ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తే... చర్యలు తీసుకుంటాం. ఇక ఇసుక సరఫరా విషయంలో సంతృప్తస్థాయి మరింత పెరగాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర సరిహద్దుల వద్దనున్న చెక్ పోస్టులు, సీసీ కెమెరాల ద్వారా నిత్యం పరిశీలిస్తూ ఉండాలి" అని సీఎం చంద్రబాబు సూచించారు. సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర, గనుల శాఖ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కామన్ డేటా సెంటర్.. ఆర్టీజీఎస్



- నెలాఖరునుంచి డేటాలేక్ ద్వారా సమాచార విశ్లేషణ
- ప్రజల్లో సానుకూల దృక్పథం పెరిగేలా పౌరసేవలు
- ఆర్టీజీఎస్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి (చైతన్య రథం): ప్రభుత్వ శాఖలన్నిటికీ కామన్ డేటా సెంటర్‌గా ఆర్టీజీఎస్ వ్యవహరిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నెలాఖరునుంచి ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారమంతా క్రోడీకరించి డేటా లేక్ ద్వారా విశ్లేషించనున్నట్టు వెల్లడించారు. మంగళవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంనుంచి వివిధ అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ప్రజల్లో సానుకూల దృక్పథం పెరిగేలా మెరుగైన పౌరసేవలు అందించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రజలనుంచి వస్తున్న సమాచారాన్ని విశ్లేషించి సేవలను సులభతరం చేయాలని ఆదేశించారు. సమాచార మాధ్యమాల్లో వచ్చిన వివిధ అంశాలపై స్పందించి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రజలకు సంబంధించిన అంశాల్లో ఎక్కడా రాజీపడొద్దని వెల్లడించారు. ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాలు, కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 175 నియోజకవర్గాల్లోని స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ల ద్వారా విస్తృత ప్రచారం జరగాలన్నారు. వ్యవసాయం, నీటి భద్రత, మార్కెటింగ్ తదితర డిమాండ్ డ్రివెన్ పంటలులాంటి అంశాలపై 'రైతన్నా... మీకోసం' పేరిట రైతుల వద్దకు వెళ్లామని అన్నారు. ఏపీలో ఆర్థిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వివిధ సంస్థలు, కాంట్రాక్టర్లు నిబంధనల ప్రకారం పన్నులు చెల్లించేలా డేటాను విశ్లేషించాలని సీఎం ఆదేశించారు. డిసెంబరు నెలాఖరులోగా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన 794 సర్వీసులు వాట్సప్ గవర్నెన్సు ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఇక ప్రతీ నెలా జీఎస్డీపీ సహా ఎకనమిక్ ఇండికేటర్లను పరిశీలించనున్నట్టు తెలిపారు. కేంద్రానికి పంపే నివేదికలు కూడా కీ పెర్ఫార్మెన్సు ఇండికేటర్ల ఆధారంగానే ఉంటాయని.. ఆమేరకు అధికారులు, ప్రభుత్వోద్యోగులు సామర్థ్యాలు పెంచుకోవాలని సూచించారు. ప్రజావసరాలకు అనుగుణంగానే పనులు చేపట్టాలని సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు.

# నల్లజర్లలో నేడు 'రైతున్నా.. మీకోసం'

- వర్క్‌షాప్‌నకు హాజరవుతున్న సీఎం చంద్రబాబు
- తూర్పు గోదావరి, ఎన్టీఆర్ జిల్లాలో పర్యటన
- విజయవాడలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవానికీ హాజరు

అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు తూర్పు గోదావరి జిల్లా, ఎన్టీఆర్ జిల్లాల్లో పర్యటించనున్నారు. బుధవారం జరగనున్న రెండు కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు హాజరవుతారు. బుధవారం ఉదయం గోపాలపురం నియోజకవర్గం నల్లజర్లలో జరగనున్న "రైతన్నా... మీ కోసం" వర్క్‌షాప్‌లో పాల్గొంటారు. గతనెల 24నుంచి 29వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా "రైతన్నా... మీ కోసం" పేరుతో రైతుల ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఇంటింటా చేసిన ప్రచారంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం రూపొందించిన పంచసూత్రాలను ప్రచారం చేశారు. అలాగే సీఎం చంద్రబాబు రాసిన లేఖను ప్రతి రైతు ఇంటికి వెళ్లి ఈ ప్రచారంలో క్షేత్రస్థాయి అధికారులు మొదలుకుని ఉన్నతాధికారులు, అన్ని స్థాయిల్లోని ప్రజాప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం రాష్ట్రవ్యాప్తంగా "రైతన్నా... మీ కోసం" వర్క్ షాప్ నిర్వహించనున్నారు. నల్లజర్లలో జరగనున్న వర్క్‌షాప్‌నకు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు సీఎం క్యాంప్ ఆఫీస్‌నుంచి నల్లజర్లకు బయలుదేరతారు. 10.55 గంటలకు నల్లజర్లకు చేరుకుంటారు. స్థానికంగా ఉన్న పంటలను పరిశీలిస్తారు.అనంతరం వర్క్‌షాప్ ప్రాగంణంలో ఏర్పాటు చేసిన "రైతన్నా... మీ కోసం" స్టాళ్లను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 11.50 గంటలకు ప్రజావేదిక సభలో రైతులు, రైతు కుటుంబాలతో సీఎం ముఖాముఖి ముచ్చటిస్తారు. అనంతరం మధ్యాహ్నం 01.45 గంటలనుంచి 03.15 గంటల వరకు కార్యకర్తల సమావేశంలో సీఎం పాల్గొంటారు. సాయంత్రం 6 గంటలకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం చేరుకుని అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవానికి సీఎం చంద్రబాబు హాజరవుతారు.

# 'మొంథా' నష్టం రూ.6,352 కోట్లు

- కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మంత్రులు లోకేష్, అనిత భేటీ
- తుపాను నష్టంపై నివేదిక అందజేత



న్యూఢిల్లీ (చైతన్యరథం): ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో సంభవించిన మొంథా తుపాను కారణంగా రాష్ట్రంలో అన్ని రంగాలకు కలిపి రూ.6,352 కోట్ల మేర నష్టం వాటిల్లిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్, హోంమంత్రి అనిత తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మంగళవారం మంత్రులు లోకేష్, అనిత లు భేటీ అయి మొంథా తుపాను నష్టంపై నివేదికను అందజేశారు. తుపాను కారణంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొనడమే కాకుండా మౌలిక సదుపాయాలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయని చెప్పారు. మొంథా తుపాను వల్ల మొత్తం 3,109 గ్రామాలు ప్రభావితమయ్యాయి. అక్టోబర్ 28వ తేదీ రాత్రి కాకినాడ సమీపంలో తుపాను తీరం దాటింది. ఆ సమయంలో గంటకు 100 కి.మీ. వేగంతో గాలులతో భారీవర్షం కురవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది.

రాష్ట్ర ప్రభుత్వం వెనువెంటనే అప్రమత్తమై 1.92 లక్షల మందిని 2,471 పునరావాస శిబిరాలకు తరలించింది. వారికి అవసరమైన ఆహారం, తాగునీరు, పాలు, ఇతర వస్తువులను అందించింది. ప్రతి ప్రభావిత కుటుంబానికి తక్షణ సాయంగా రూ.3వేలు అందించాం. ఇదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కూలిన చెట్ల తొలగింపు, తాత్కాలిక నివాస సౌకర్యాలు, నీటి సరఫరా పునరుద్ధరణ వంటి పలు చర్యలను చేపట్టింది. తక్షణ సహాయం కింద రూ.60 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించింది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.271 కోట్లు, గృహ నష్టం రూ.7 కోట్లు, రహదారులు, మౌలిక సదుపాయాలకు రూ.4,324 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.41 కోట్లు, నీటి వనరులు, నీటిపారుదల ప్రాజెక్టులకు రూ.369 కోట్లు, శాశ్వత నిర్మాణాలకు రూ.1,302 కోట్లు, సామూహిక ఆస్తులకు రూ.48కోట్ల మేర నష్టం వాటిల్లింది. మొత్తం రూ.6,356 కోట్ల నష్టంలో ఎన్‌డీఆర్‌ఎఫ్ మార్గదర్శకాల ప్రకారం రూ.902 కోట్లు తక్షణ ఉపశమనం, తాత్కాలిక పునరుద్ధరణ కోసం అవసరమన్నారు. తాము సమర్పించిన నివేదికపై గత నెల 12వ తేదీన కేంద్ర బృందం క్షేత్రస్థాయి పరిశీలన కూడా జరిపిందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. అమిత్ షాను కలిసిన వారిలో రాష్ట్రానికి చెందిన ఎంపీలు ఉన్నారు.

## మొంథా తుపానుతో
# వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం

- కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు మంత్రులు లోకేష్, అనిత నివేదన



న్యూఢిల్లీ (చైతన్యరథం): ఈ ఏడాది అక్టోబర్ నెల చివర్లో విరుచుకుపడిన మొంథా తుపాను ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం కలిగించిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్,హోంమంత్రి అనిత తెలిపారు. అక్టోబర్ 28,29 తేదీల్లో మొంథా తుపాను కారణంగా ఉధృతంగా వీచిన గాలులు, భారీ వర్షపాతం, వరదలు.. అనేక గ్రామాలు, వ్యవసాయ భూములను తీవ్రంగా ప్రభావితం చేశాయన్నారు. న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో మంత్రి లోకేష్.. హోం మంత్రి అనితతో కలిసి మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మొంథా తుపాను నష్టాన్ని వివరిస్తూ... ఈ తుఫాను మొత్తం 24 జిల్లాల్లోని 443 మండలాల పరిధిలో 3,109 గ్రామాలను ప్రభావితం చేసిందన్నారు. సుమారు 9.53 లక్షల మంది ప్రజలు నష్టాన్ని చవిచూశారు. పంట మునిగిపోవడం, నదుల ఉధృతి, సముద్ర అలల ప్రభావం వల్ల వ్యవసాయ జీవనోపాధి, మౌలిక సదుపాయాలు, పౌర సేవా రంగాలకు భారీనష్టం సంభవించింది.

### వ్యవసాయ రంగంపై ప్రభావం

తీరప్రాంతం, డెల్టా ప్రాంతాల్లో నిరంతర వర్షపాతం,ఎక్కువ కాలం పంట నీట మునగటం కారణంగా వ్యవసాయ పంటలకు భారీగా నష్టం సంభవించింది. సుమారు 1.61లక్షల హెక్టార్లలో పంటలు (వరి, మొక్కజొన్న, పత్తి, వేరుశనగ, కంది పప్పు, చిరుధాన్యాలు మొదలైనవి) దెబ్బతిన్నాయి. 3.27లక్షల మంది రైతులు ప్రభావితమయ్యారు.ఉత్పత్తి నష్టం అంచనా సుమారు 4.36లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంది. పంటలతోపాటు చెరువులు, కాలువలు, పుంత రోడ్లు దెబ్బతినడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు.

### పండ్ల తోటలు, ఉద్యాన పంటలపై ప్రభావం

సుమారు 6,250 హెక్టార్లలో (33% కంటే అధికం) – అరటి, బొప్పాయి, కొబ్బరి, పసుపు, మిరప, కూరగాయలు, పూలు, ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ విపత్తు వల్ల తోటలు విధ్వంసానికి గురై రైతులకు జీవనోపాధి సవాళ్లను సృష్టించింది. తోటలకు అనుబంధ మౌలిక సదుపాయాలు – నర్సరీలు, షేడ్‌నెట్‌లు, వ్యవసాయ చెరువులు, నిల్వ గదులు, చిన్న నీటి వనరులు కూడా తీవ్రమైన నష్టాన్ని చవిచూశాయి. రాష్ట్ర ప్రభుత్వం సమయోచితంగా చర్యలు తీసుకుని, ప్రజల తరలింపు, సహాయ శిబిరాల నిర్వహణ, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాల మోహరింపు, వివిధ శాఖల ద్వారా నష్టాల అంచనా వంటి చర్యలను వేగంగా అమలు చేసింది. ఈ చర్యలు మానవ నష్టాలను తగ్గించడంతోపాటు బాధితులకు నిరంతర సహాయాన్ని అందించడంలో ఇబ్బందులు లేకుండా చేశాయని మంత్రి లోకేష్ వివరించారు.




## ఉత్తరాంధ్రకు గేమ్‌ఛేంజర్..
# ఏవియేషన్ ఎడ్యుసిటీ!



- అభివృద్ధి ప్రణాళిక ఖరారు
- ఢిల్లీలో జీఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులతో మంత్రి లోకేష్ భేటీ

న్యూఢిల్లీ (చైతన్యరథం): విమానాశ్రయాల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణలో అంతర్జాతీయంగా పేరెన్నికగన్న జీఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో మంగళవారం సమావేశం అయ్యారు. ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం వద్ద దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఇందుకు సంబంధించి ఏవియేషన్ ఎడ్యుసిటీ మొత్తం అభివృద్ధి ప్రణాళికను ఈ సందర్భంగా ఖరారు చేశారు. ఈ ఎడ్యుసిటీని జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయనున్నారు.

విశాఖ ప్రాంతంలో ఏవియేషన్ ఎడ్యుసిటీ అభివృద్ధి ద్వారా విమానయాన, అంతరిక్ష, రక్షణ రంగాల విద్య, శిక్షణలకు హబ్‌గా మారుతుంది. ఇందుకోసం ప్రత్యేక నైపుణ్యం కలిగిన అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను తీసుకురానున్నారు. ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు ఉత్తరాంధ్ర ప్రాంతానికి గేమ్ ఛేంజర్‌గా మారడంతో పాటు ఆంధ్రప్రదేశ్ ఏవియేషన్ క్లస్టర్ అభివృద్ధిని వేగవంతం చేయనుంది. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో పాటు జీఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులు ఎస్జీకే కిషోర్, సి.ప్రసన్న, పీయూష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి లోకేష్‌కు పార్లమెంట్‌లో

## టీడీపీ ఎంపీల ఘనస్వాగతం

న్యూఢిల్లీ (చైతన్యరథం): కేంద్ర మంత్రులను కలిసేందుకు పార్లమెంట్‌కు చేరుకున్న విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్, హోంమంత్రి అనితకు మంగళవారం టీడీపీ ఎంపీలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం టీడీపీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఎంపీలతో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు.



### ప్రజా రాజధానిపై దాడి చేయడమంటే..

# యువత భవిత.. రాష్ట్ర ప్రగతిపై దాడి చేయడమే

- ప్రాంతీయ విద్వేష కుట్రల్ని కొనసాగించడమే
- ప్రజలు తిరస్కరించిన మూడు ముక్కలాటలో మునిగిపోవడమే
- అమరావతి స్వయం సమృద్ధ ఉద్యోగ కల్పవృక్షం
- అవినీతి విషపుత్రిక సాక్షి ఉద్యోగి వర్దెల్లి మురళి కుతంత్రం -30

30.11.2025 ఆదివారం సాక్షి ఎడిట్ పేజీలో అమరావతిపై విషం చిమ్ముతూ.. వర్దెల్లి మురళి సుదీర్ఘ వ్యాసం రాశారు. తన యజమాని జగన్ అవినీతి బురదను ఎదుటివారికి అంటగట్టే కుతంత్రపు రాతలు రాశారు. 2024 ఎన్నికల్లో ప్రజలు తీవ్రంగా తిరస్కరించిన మూడుముక్కలాట నుండి సరైన పాఠాలు నేర్చుకోకుండా.. పాడిందే పాడరా పాచిపళ్ల దాసరి అన్నట్టుగా ఆ పాచి పాటనే పాడారు. ప్రాంతీయ విద్వేష కుట్రను వెలిబుచ్చారు. కాలానుగుణంగా మారకుండా, తన ప్రకారం లోకం ఉండాలనుకునే మూర్ఖు కాలగర్భంలో కలిసిపోక మానరు. అసూయ, విద్వేషాలతోనే దుర్యోధనుడు పతనమయ్యాడు. అబద్ధాలది అల్పాయుష్షు మాత్రమే.

**1. రాజధాని అప్పు ప్రజల నెత్తిన వేస్తారనేది అబద్ధం**

ప్రజా రాజధాని నిర్మాణాల కోసం రాష్ట్ర నిధులు ఖర్చు చేయడం లేదు. చేసే అప్పు రైతులిచ్చిన మిగులు భూములమ్మి అప్పు తీర్చేవిధంగా ప్లాన్ చేయబడింది. సైబరాబాద్ అభివృద్ధివల్ల కోకాపేటలో 10 ఎకరాలు అమ్మితే తెలంగాణ ప్రభుత్వానికి

> **కియాకు భూములు దారాదత్తం చేస్తున్నారని, పెద్దమొత్తంలో రాయితీలు ఇస్తున్నారని నాడు జగన్ ముఠా విమర్శలు చేసింది. కియా పరిశ్రమ నేడు 18 వేలమందికి ఉపాధి కల్పించింది. కేంద్ర, రాష్ట్ర, స్థానిక సంస్థలకు రూ.10వేల కోట్లకు పైగా పన్నులు చెల్లించింది. కియా పరిశ్రమ స్థాపించక పూర్వం ఆ ప్రాంతంలో ఎకరా ధర రూ.5 నుండి రూ.10 లక్షలలోపు ఉండేది. నేడు కియా చుట్టుపక్కల 50 కిలోమీటర్ల పరిధిలో ఎకరా ధర రూ.50 లక్షలనుండి కోటి రూపాయల పలుకుతోంది. కియా నేడు రాయలసీమకు పెట్టుబడుల ఆకర్షణకు అయస్కాంతంగా ఉపయోగపడుతోంది.**

రూ.1,300 కోట్లకుపైగా నిధులు సమకూరాయి. 20 ఏళ్లకింద కోకాపేటలో ఎకరా ఖరీదు రూ.3 లక్షలు కూడా ఉండేది కాదు. నేడు ఎకరా రూ.130 కోట్లకుపైగా అమ్ముడుబోయింది.

అమరావతిలో 10వేల ఎకరాలు ప్రభుత్వం వద్ద ఉండబోతున్నది. కొన్నేళ్లలోనే ఈ భూముల విలువ రూ.3 లక్షల కోట్లకు పైగా పెరుగుతుంది. అమరావతి నిర్మాణాల ఖర్చుకుపోను ఇంకా నిధులు మిగిలే అవకాశం ఉన్నది. ఈ నిధులు 175 నియోజకవర్గాల అభివృద్ధికి వినియోగిస్తారు.

**2. నాడు హైటెక్ సిటీ.. కియాపై దుష్ప్రచారం - నేడు తిరిగి అమరావతిపై**

తొండలు గుడ్లుపెట్టే చోట హైటెక్ సిటీ నిర్మిస్తే అక్కడికి ఎవరు వస్తారు? కంప్యూటర్లు కూడు పెడతాయా? అని వైయస్ రాజశేఖర్‌రెడ్డి ముఠా చంద్రబాబును హేళన చేశారు. ఇప్పుడు వైయస్ సైబరాబాద్‌ను నిర్మించారని క్రెడిట్ చౌర్యానికి పాల్పడుతున్నారు. పైగా తమ క్రెడిట్ చౌర్యలక్షణాన్ని చంద్రబాబుకు అంటగట్టి చెప్పిన అబద్ధమే 100సార్లు చెబుతోంది జగన్ ముఠా.

ఉమ్మడి రాష్ట్రంలోని ప్రతి పల్లె, ప్రతి పట్టణంనుండి 30 లక్షలమంది సైబరాబాద్‌లో ఉద్యోగాలు, ఉపాధి పొందుతున్నారు. రూ.2.7 లక్షల కోట్ల ఎగుమతులు అక్కడనుండి జరుగుతున్నవి. తెలంగాణ ఆదాయంలో 60 శాతానికి పైగా ఈ రాజధాని నుండే వస్తోంది. ఈ ఆదాయంతో తెలంగాణలోని అన్ని జిల్లాల అభివృద్ధికి నిధులు ఇవ్వబడుతున్నవి. తొండలు గుడ్లుపెట్టే హైటెక్ సిటీ ప్రాంతంలో ఎవరు నివసిస్తారన్న ప్రాంతంలో 30 లక్షలమందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించింది. కంప్యూటర్లు కూడు పెడతాయా? అన్న వైయస్ ముఠా విమర్శలు తప్పని రుజువైంది కదా!

అలాగే కియాకు భూములు దారాదత్తం చేస్తున్నారని, పెద్దమొత్తంలో రాయితీలు ఇస్తున్నారని నాడు జగన్ ముఠా విమర్శలు చేసింది. కియా పరిశ్రమ నేడు 18 వేలమందికి ఉపాధి కల్పించింది. కేంద్ర, రాష్ట్ర, స్థానిక సంస్థలకు రూ.10వేల కోట్లకు పైగా పన్నులు చెల్లించింది. కియా పరిశ్రమ స్థాపించక పూర్వం ఆ ప్రాంతంలో ఎకరా ధర రూ.5 నుండి రూ.10 లక్షలలోపు ఉండేది. నేడు కియా చుట్టుపక్కల 50 కిలోమీటర్ల పరిధిలో ఎకరా ధర రూ.50 లక్షలనుండి కోటి రూపాయల పలుకుతోంది. కియా నేడు రాయలసీమకు పెట్టుబడుల ఆకర్షణకు అయస్కాంతంగా ఉపయోగపడుతోంది. ఈ వాస్తవాన్ని బట్టి నాడు కియా భూకేటాయింపులు, రాయితీలపై జగన్ ముఠా చేసిన విమర్శలు రాజకీయ స్వార్థ ప్రయోజనం కోసమేగాని రాష్ట్ర ప్రయోజనం కోసం కాదని రుజువైంది.

**పొరుగు రాష్ట్రాలకు దీటైన రాజధాని అవసరం లేదా?**

ప్రపంచస్థాయి ప్రజా రాజధాని అమరావతి కావాలని 2024 ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. మూడుముక్కలాటను తిరస్కరించారు. రాజకీయ రాజధాని వద్దు.. ఆర్థిక రాజధాని కావాలని విశాఖ ప్రజలు తీర్పు ఇచ్చారు. సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు కావాలని రాయలసీమ ప్రజలు తీర్పు ఇచ్చారు. కుల, మత, ప్రాంతీయ విద్వేష రాజకీయాల చెంప ఛెళ్లుమనిపించేలా కూటమికి 164 సీట్లు ఇచ్చారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే నేడు ఒకే రాజధానితోపాటు అభివృద్ధి వికేంద్రీకరణ జరుగుతున్నది. 175 నియోజకవర్గాల అభివృద్ధితోపాటు ప్రతి కుటుంబ అభివృద్ధికీ చంద్రన్న ప్రభుత్వం కృషి చేస్తున్నది.

దక్షిణాది రాష్ట్రాలలో అన్నింటికన్నా ఏపీకి ఎక్కువ వనరులున్నాయి. అయినా తలసరి ఆదాయంలో అన్నిటికన్నా అడుగున ఎందుకు ఉన్నాము? హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, ముంబైలాంటి మహానగరం ఏపీకి లేదు. గుజరాత్‌లోలాగా మనకు స్థిరమైన ప్రభుత్వం లేదు. 2004లో చంద్రబాబు ప్రభుత్వం కొనసాగి ఉంటే ఉమ్మడి రాష్ట్రంలోని 23 జిల్లా కేంద్రాలు 23 మినీ సైబరాబాద్‌లు అయ్యేవి. 2019లోనైనా చంద్రన్న ప్రభుత్వం కొనసాగి ఉంటే ఇప్పటికే పోలవరం నదుల అనుసంధానం పూర్తై ప్రతి ఎకరాకూ నీరు పారి ఉండేది. ప్రజా రాజధాని పూర్తై.. అది సైబరాబాద్‌కు దీటుగా 175 నియోజకవర్గాల యువతకు లక్షలాది ఉద్యోగాలు, ఉపాధి కల్పించి ఉండేది. అమరావతిలో జరిగే సంపద సృష్టితో 175 నియోజకవర్గాల అభివృద్ధికి నిధులు సమకూర్చి ఉండేది. దేశంలో ఏపీ అగ్రస్థానంలో ఉండేది. ఈ ప్రగతి కోల్పోవడానికి కారణం ఏమిటి? నాడు వైయస్, నేడు జగన్ ముఠా రెచ్చగొట్టిన కుల, మత, ప్రాంతీయ విద్వేషాల్లో దారి తప్పడం శాపంగా మారింది. కనుక తిరిగి కొరివితో తల గోక్కోకుండా జగన్ ముఠా అబద్దాల్ని తిప్పి కొట్టడం ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకోవాలి.

**నాడు శంషాబాద్‌కు 5వేల ఎకరాలు ఎందుకన్నవారు నేడు చెంపలు వేసుకొంటారా?**

ఒక అంచనా ప్రకారం శంషాబాద్ అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్.. 10 లక్షలమందికిపైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు, ఉపాధి కల్పించింది. ప్రస్తుతం ఏడాదికి 3 కోట్లమంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. 1.67 లక్షల మెట్రిక్ టన్నుల సరుకు రవాణా (కార్గో) చేయబడుతున్నది. తెలంగాణ పెట్టుబడుల ఆకర్షణ, టూరిజానికి అది ఆయువుపట్టుగా ఉన్నది. 2000 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ 5,500 ఎకరాల్లో ఏర్పాటుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)తో ఒప్పందం చేసుకున్నారు. నేడు 5 కోట్ల ప్రయాణికుల రాకపోకలకు అనుగుణంగా రూ.8,500 కోట్ల ఖర్చుతో జీఎంఆర్ విస్తరణకు వెళు_న్నారు. 5 వేల ఎకరాలు చాలని పరిస్థితి ఉన్నది. శంషాబాద్ హైదరాబాద్‌కు మణిహారమైంది. ఇదీ చంద్రబాబు ముందుచూపు. బేగంపేటకే పరిమితమైవుంటే పరిస్థితి ఏమిటి?

ప్రజా రాజధాని అమరావతికి 50 వేల ఎకరాలు ఎందుకు అని విమర్శ చేస్తున్న జగన్ ముఠా ముందు చూపులేని మందభాగ్యులా? లేక స్వార్థ రాజకీయ చకోరాలా? ప్రజలు ఆలోచించాలి. కియా పరిశ్రమకు వందల ఎకరాలు ఇవ్వబట్టే దాని చుట్టూ 50 కిలోమీటర్ల పరిధిలో ఉన్న లక్షలాది ఎకరాల రైతుల భూములకు 10 రెట్లు విలువ పెరిగింది. వారి బిడ్డలకు ఉద్యోగాలు, ఉపాధి వచ్చింది. చంద్రబాబు ప్రభుత్వం సైబరాబాద్‌లో పరిశ్రమలకు భూములిస్తేస్తే.. అందులో లక్షలాది ఉద్యోగాలు వచ్చాయి. వైఎస్ ప్రభుత్వం లేపాక్షి, వాన్ పిక్‌లో వేలాది ఎకరాలు ఇచ్చినప్పటికీ ఉద్యోగాలు లేవు. రైతులు నష్టపోయారు. జగన్ ఐదేళ్ల పాలనలో పది లక్షల ఎకరాలు కబ్జాలపాలై అతని ముఠా మాత్రమే లబ్ధి పొందారు. రైతులు, యువత నష్టపోయారు.

> **దక్షిణాది రాష్ట్రాలలో అన్నింటికన్నా ఏపీకి ఎక్కువ వనరులున్నాయి. అయినా తలసరి ఆదాయంలో అన్నిటికన్నా అడుగున ఎందుకు ఉన్నాము? హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, ముంబైలాంటి మహానగరం ఏపీకి లేదు. గుజరాత్‌లోలాగా మనకు స్థిరమైన ప్రభుత్వం లేదు. 2004లో చంద్రబాబు ప్రభుత్వం కొనసాగి ఉంటే ఉమ్మడి రాష్ట్రంలోని 23 జిల్లా కేంద్రాలు 23 మినీ సైబరాబాద్‌లు అయ్యేవి. 2019లోనైనా చంద్రన్న ప్రభుత్వం కొనసాగి ఉంటే ఇప్పటికే పోలవరం నదుల అనుసంధానం పూర్తై ప్రతి ఎకరాకూ నీరు పారి ఉండేది. ప్రజా రాజధాని పూర్తై.. అది సైబరాబాద్‌కు దీటుగా 175 నియోజకవర్గాల యువతకు లక్షలాది ఉద్యోగాలు, ఉపాధి కల్పించి ఉండేది**

చంద్రబాబు పాలనలో భూములు పొందిన పరిశ్రమలతో లక్షలాది ఉద్యోగాలు, ఉపాధిపొంది -ఎవరికీ లాభంలేని ఫ్యూడల్ వ్యవసాయంకన్నా పారిశ్రామిక అభివృద్ధి, ఆధునిక వ్యవసాయంవల్ల రైతులు, యువత, రాష్ట్రం బాగుపడుతుంది.

*జగన్ ముఠా దురుద్దేశపూరిత అబద్ధపు ప్రచారాల్ని తిప్పి కొడదాం.*
*స్వర్ణాంధ్రప్రదేశ్‌ను సాధించుకొందాం*
*అమరావతి, పోలవరం.. సంపద సృష్టికి పెన్నిధులని చాటుదాం.*

**- గురజాల మాల్యాద్రి,**
**జాతీయ అధికార ప్రతినిధి,**
**తెలుగుదేశం పార్టీ**



## చంద్రబాబుపై నమ్మకంతోనే రాజకీయాల్లోకి...

# టిడిపిలోనే దళితులకు పెద్దపీట





లిడ్ క్యాప్ చైర్మన్
పిల్లి మాణిక్యరావు

**(చైతన్యరథం ప్రతినిధి, అమరావతి)**

ప్రకాశం జిల్లా కారంచేడులో నిరుపేద దళిత కుటుంబంలో పుట్టిన పిల్లి మాణిక్యరావు చీరాలలో డిగ్రీ, గుంటూరు ఎసి కళాశాలలో న్యాయవిద్యను అభ్యసించారు. చిన్నతనం నుంచే విప్లవోద్యమాల్లో చురుగ్గా పాల్గొంటూ... 1994 జూలై 7న మంద కృష్ణ మాదిగ నేతృత్వాన ఎంఆర్ పిఎస్ ఏర్పాటుచేసి, ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో కీలకపాత్ర పోషించారు. ఎన్టి రామారావు గారు వర్గీకరణకు హామీ ఇస్తే, చంద్రబాబు నాయుడు అమలుచేసి చూపించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే తత్వం గల బాబుగారి నాయకత్వానికి ఆకర్షితుడ్ని అయి 2017లో తాను రాజకీయాల్లోకి వచ్చానని మాణిక్యరావు చెప్పారు. తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధిగా జగన్ అరాచక పాలనపై గళంవిప్పి పలుమార్లు నిర్బంధానికి గురయ్యారు. దళితుల్లో అనాదిగా వెనుకబడిన మాదిగజాతికి న్యాయం జరగాలన్నా, దళితుల మధ్య ఐక్యత సాధించాలన్నా తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అంటున్న మాణిక్యరావు అంతరంగం ఆయన మాటల్లోనే...

### దళితులకు ప్రాధాన్యత ఇచ్చింది ఎవరు?

తెలుగుదేశం ఆవిర్భావం తర్వాతే దళితులకు అత్యధిక ప్రాధాన్యత లభించింది. దళితుడైన మహేంద్ర నాథ్ ను అన్న ఎన్టీఆర్ తొలిసారి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిని చేశారు. అంతకు ముందున్న కాంగ్రెస్ ఎప్పుడూ కూడా ఆర్థిక శాఖ అంటే కొన్ని కులాలకు మాత్రమే పరిమితం చేసింది. దళితుడైన బాలయోగిని లోక్ సభ స్పీకర్, ప్రతిభాభారతిని శాసన సభ స్పీకర్ చేసింది తెలుగుదేశమే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దళితులకు 39 ఎమ్మెల్యే సీట్లు సమానంగా పంచింది టిడిపినే. చంద్రబాబుగారి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులు ఆత్మగౌరవంతో స్వేచ్ఛగా బతికే పరిస్థితులు కల్పించారు. కూటమి ప్రభుత్వంలో కీలకమైన సాంఘిక సంక్షేమం, హెూం శాఖలను దళితులకే ఇవ్వడమేగాక వాస్తవ నిర్ణయాధికారం ఇచ్చారు.

### మాదిగలకు న్యాయం చేసిందెవరు?

1994లో ఎన్టీఆర్ గారిని కలిసి వర్గీకరణ చేయాలని కోరాం. అందరికీ సమన్యాయం చేయాలన్న ఉద్దేశంతోనే వర్గీకరణ అంశాన్ని మేనిఫెస్టోలో పెట్టానని ఆనాడు అన్న ఎన్టీఆర్ చెప్పారు. ఆరోజు అన్నగారు చెప్పిన మాటలు నాకు ఇప్పటికీ గుర్తున్నాయి. చంద్రబాబు నాయుడు గారు 1997 లోనే ఆర్డినెన్స్ ద్వారా మొట్టమొదటిసారి వర్గీకరణ చేశారు. రెండోసారి ముఖ్యమంత్రి అయ్యాక 2000 సంవత్సరంలో ఆర్టికల్ 16/4 ప్రకారం అప్పటి రాష్ట్రపతి గారి సలహా మేరకు అమలు చేశారు. ఫలితంగా 2000 నుంచి 2004 నవంబర్ వరకు వర్గీకరణ అమలై, దాదాపు 25వేలమంది మాదిగ, ఇతర ఉపకులాల వారికి ఉద్యోగాలు లభించాయి. తర్వాత అధికారంలోకి వచ్చిన రాజశేఖర్ రెడ్డి 2004 సెప్టెంబర్ 5వ వర్గీకరణ ఆర్డినెన్స్ ను పక్కనబెట్టారు. తర్వాత న్యాయపరమైన చిక్కులు, 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడంతో మా చిరకాల కోరిక నెరవేరలేదు. చంద్రబాబు గారు నాలుగోసారి ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చాక ఇప్పుడు మేం వర్గీకరణ ఫలాలను అందుకుంటున్నందుకు ఆనందంగా ఉంది.

### ఎవరి పాలనలో దళితుల సంక్షేమం బాగుంది?

దళితులకి సంబంధించిన అనేక పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలుచేసింది తెలుగుదేశం పార్టీ. ఇల్లు లేని ప్రతి పేదవాడికి సొంతిల్లు కల్పించాలన్న ఉద్దేశంతో అన్న ఎన్టీఆర్ పక్కాగృహనిర్మాణ పథకాన్ని ప్రవేశపెడితే, చంద్రబాబుగారు






సమర్థవంతంగా అమలుచేశారు. తెలుగుదేశం పాలనలోనే అంబేద్కర్ గురుకుల పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లు, అంబేద్కర్ విదేశీ విద్య పథకాలు ప్రవేశపెట్టారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి గతంలో దళితులకు అమలుచేసిన పథకాలన్నీ రద్దు చేశాడు. ప్రపంచమంతా కీర్తించే అంబేద్కర్ గారి పేరు మీద ఉన్న విదేశీ విద్యను తొలగించి, పథకాన్ని నీరుగార్చి తన పేరు పెట్టుకున్నాడు. ఎస్సీ కార్పొరేషన్ నిధులు నిలిపివేశారు. భూమి కొనుగోలు పథకాన్ని రద్దు చేశారు. డప్పు కళాకారులకు ఇచ్చే పెన్షన్లు తొలగించారు. ఇప్పుడు మళ్లీ చంద్రబాబు గారు నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యాక జగన్ రద్దుచేసిన పథకాన్నింటినీ ఒక్కొక్కటిగా పునరుద్ధరిస్తూ మాల, మాది, రెల్లి కార్పొరేషన్ల ద్వారా అమలు చేస్తున్నారు.

### జగన్ పాలనలో దళితులకు ఏం చేశారు?

జగన్మోహన్‌రెడ్డి అయిదేళ్లపాటు దళితుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయం చేసి మా బిడ్డలపై దమనకాండ సాగించాడు. ఇసుక అక్రమాలపై ప్రశ్నించిన దళిత సోదరుడికి వరప్రసాద్ కు శిరోముండనం చేశారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేశారు. 2019లో జగన్మోహన్ రెడ్డి హయాంలో అన్ని వ్యవస్థల్ని నాశనం చేసినట్టుగానే మా లిడ్ క్యాప్ ను కూడా సర్వనాశనం చేశాడు. లిడ్ క్యాప్ కేటాయించిన భూములను జగన్మోహన్ రెడ్డి వైసిపి వాళ్ళకి ధారాదత్తం చేశారు. గుంటూరు జిల్లా 34 ఎకరాల లిడ్ క్యాప్ భూమిని జగనన్న లే అవుట్ పేరు లాక్కున్నారు. తిరుపతిలో దాదాపు నాలుగున్నర ఎకరాలు ఉంటే వైసపి వాళ్ళకి కట్టబెట్టాలని చూశారు. కృష్ణా జిల్లా జి.కొండూరు మండలం వెల్లటూరులో దాదాపు 18 ఎకరాలు ఉంటే వైసిపి వారు కబ్జా చేశారు. విజయవాడ నడిబొడ్డున గతంలో చంద్రబాబు గారు లిడ్ క్యాప్ కు కేటాయించిన అత్యంత విలువైన భూమిని జగన్ జమానాలో వైఎస్ఆర్ ట్రేడర్స్ అప్పగించారు.


### అమరావతితో సమగ్రాభివృద్ధి సాధ్యమేనా?

ఖచ్చితంగా సాధ్యమే. ఒక మనిషికి అన్ని అవయవాలు సరిగా ఉన్నప్పటికీ గుండె పనిచేయకపోతే ఉపయోగం లేదు. మహనీయుడు అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా భారతదేశానికి ఒక రాజధాని ఉంది. దేశంలోని ప్రతి రాష్ట్రానికి ఒక రాజధాని ఏర్పాటైంది. 2014లో రాష్ట్రం విడిపోయిన తర్వాత మనకొక ప్రపంచస్థాయి రాజధాని ఉండాలన్న సంకల్పంతో అమరావతిని రాజధానిగా ప్రకటించి, నిర్మాణ పనులు చేపట్టారు. 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకపోయి ఉంటే ఇప్పటికే రాజధాని నిర్మాణం పూర్తయి, అన్ని జిల్లాలు సమగ్రంగా అభ్యవద్ధి చెందేవి. చంద్రబాబు నాయుడు గారు రాజధాని అభివృద్ధితోపాటు అభివృద్ధిని వికేంద్రీకరణ చేస్తున్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్రలో ఆ ప్రాంత పరిస్థితులకు అనువైన పరిశ్రమలు తెస్తున్నారు. ఐటి పరిశ్రమలు, డాటాసెంటర్ల రాకతో విశాఖపట్నం రాష్ట్ర ఆర్థిక రాజధానిగా శరవేగంగా అభివృద్ధి సాధిస్తుంది. అలాగే రాయలసీమలో రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు పెద్దఎత్తున ఏర్పాటవుతున్నాయి. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అన్న నినాదాన్ని కేవలం మాటలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపుతున్నారు.

### లిడ్ క్యాప్ చైర్మన్‌గా ఏం చేస్తున్నారు?

భారత దేశ చరిత్రలో చర్మకారులు గురించి ఆలోచించిన తొలి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వందల ఎకరాలు చర్మకార పరిశ్రమ కోసం కోసం కేటాయించారు. చర్మకార వృత్తిదారులకు శిక్షణ ఇచ్చి, ఉపాధి అవకాశాలు కల్పించారు. నేను చైర్మన్ పదవి చేపట్టేనాడికి లిడ్ క్యాప్ లో ఒక్క ఉద్యోగి కూడా లేరు. వేరే డిపార్ట్మెంట్ నుంచి 10 మందిని డెప్యుటేషన్ పై తెచ్చి కార్యకలాపాలు ప్రారంభించాం. చంద్రబాబు గారి చొరవతో రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలకు అవసరమైన వస్తువులను లిడ్ క్యాప్ ద్వారా కొనుగోలుచేసేలా జిఓ నెం.70 జారీచేశారు. దీనివల్ల పోలీసు, అటవీశాఖల సిబ్బంది బెల్టులు, క్యాప్స్, షూస్ కూడా మా సంస్థ ద్వారానే కొనుగోలు చేయాల్సి ఉంది. దీనివల్ల చర్మకార సోదరులకు ఉపాధి లభిస్తుంది. గిద్దలూరు నియోజక వర్గంలో ఆరు కోట్ల రూపాయలతో మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పెట్టాం. ఆ యూనిట్ రెండు నెలల్లో ఉత్పత్తి ప్రారంభిస్తుంది. కృష్ణాజిల్లా జి.కొండూరు మండలం వెల్లటూరులో ఆరుకోట్లతో మరో యూనిట్ ఏర్పాటుచేయబోతున్నాం. రెండు యూనిట్లు ప్రారంభమైతే ఆయా శాఖల నుంచి ఆర్డర్స్ ని తీసుకొని సప్లై చేస్తాం. సిడాప్ మేము కలిసి ఒక ఎంఓయూ కుదుర్చుకొని దాదాపు 45 రోజుల పాటు ట్రైనింగ్ ఇచ్చి, సర్టిఫికెట్లు ఇచ్చాం. ఇక్కడ శిక్షణ పొందిన వారికి పలు సంస్థల్లో ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయి. చర్మకారులు సొంతకాళ్లపై నిలబడేలా చేయాలన్నది మా సంకల్పం. చంద్రబాబు గారి ఆశీస్సులతో ఆ కలను నిజం చేస్తాం.





# చిత్ర పరిశ్రమ, పర్యాటక రంగాల్లో అవకాశాలు

- పెట్టుబడులకు ఏపీ సరైన గమ్యస్థానం
- ప్రోత్సాహకాలు, రాయితీలతో భరోసా
- కలిసి పనిచేయడానికి ప్రభుత్వం సిద్ధం
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్
- ముంబయి సమ్మిట్‌లో ఇన్వెస్టర్లకు పిలుపు




అమరావతి (చైతన్యరథం): పెట్టుబడులకు ఏపీ సరైన గమ్య స్థానం,,రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి చలనచిత్ర, పర్యాటక రంగాలను కీలక సాధనాలుగా వినియోగించుకోవాలని మంత్రి కందుల దుర్గేష్ ఇన్వెస్టర్లకు పిలుపునిచ్చారు. ముంబయిలో సోమ, మంగళ వారాల్లో జరిగిన ప్రతిష్టాత్మక 12వ సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ -2025 వేదికగా ఆయన ప్రసంగించారు. పర్యాటక ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట పాల్గొన్నారు. తీర ప్రాంతాల నుంచి సినీ కారిడార్ల వరకు సంబంధించిన అన్ని రంగాలలో ప్రపంచ పెట్టు బడిదారులతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని, పెట్టుబడిదారులకు రాష్ట్రం అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు. చలనచిత్ర నిర్మాణం, పర్యాటక రంగాలలో ఉన్న అవకాశాలు, కల్పించే ప్రోత్సాహకాలు, రాయితీలపై స్పష్టతనిచ్చారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే స్వర్ణాంధ్ర విజన్ 2047ను పంచుకున్నారు.

ఈ ప్రణాళికలో కీలకమైన సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ,డీప్ టెక్నాలజీల పాత్రను వివరించారు. ఏపీ టూరిజం కొత్త పాలసీ 2024-29 ద్వారా ఇన్వెస్టర్లకు అందించే ప్రోత్సాహకాలు, రాయితీలు ప్రత్యేకంగా అక్కడికి వచ్చిన ఇన్వెస్టర్లతో భేటీ అయి వివరించారు. రాష్ట్రంలో సాహస, ఆధ్యాత్మిక, తీరప్రాంత, ఫిల్మ్ టూరిజం సర్క్యూట్‌లను అభివృద్ధి చేయడానికి విశాఖపట్నం, తిరుపతి, గండికోట, రాజ మండ్రి, అమరావతి, శ్రీశైలం, అరకు లోయలను యాంకర్ హబ్ లుగా గుర్తించి అభివృద్ధి చేస్తున్నామని, ఆయా ప్రాంతాల ప్రత్యేక తలను వివరించారు. యానిమేషన్, గేమింగ్, వీఎఫ్ఎక్స్ రంగాల లో గ్లోబల్ లీడర్‌గా ఎదగడానికి, ఏఐ, ఎక్స్ ఆర్ టెక్నాలజీలు, క్లౌడ్ మౌలిక సదుపాయాలలో పెట్టుబడి పెట్టి ఆంధ్రప్రదేశ్‌ను సృజనాత్మక పరిశ్రమల కోసం ఆంధ్ర వ్యాలీగా మారుస్తామని ప్రకటించారు. అదేవిధంగా సినిమా షూటింగ్‌ల కోసం అనుమతు లను సులభతరం చేసే లక్ష్యంతో కొత్త సమగ్ర కొత్త ఫిల్మ్ టూరిజం పాలసీని త్వరలో తీసుకురానున్నామని, ఈ క్రమంలో సినిమా రంగ అభివృద్ధికి పెట్టుబడులు పెట్టి సహకరించాలని కోరారు. రెండో రోజు సమ్మిట్‌లో భాగంగా కూ, బుక్ మై షో ప్రతినిధులు అనిల్ మఖిజా, చిరాగ్ సరైయా, 91 ఫిల్మ్ స్టూడియోస్ వ్యవస్థాప కులు నవీన్ చంద్ర, గగన్ విహార్ స్పేస్ సిటీ, స్పేస్ ఎగ్జిబిషన్ ఫౌండర్ శ్రీకాంత్ కోడెబోయిన, యూఎస్ఏకు చెందిన బ్లూ ఐ సాఫ్ట్ కార్ప్, బీఈఎస్ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు, డెల్లా రిసార్ట్స్, డెల్లా అడ్వెంచర్ పార్క్ (ఎంఓయూ భాగస్వామి) ఫౌండర్ జిమ్మి మిస్త్రీ, ఐలైన్ స్టూడియోస్ డైరెక్టర్ డి.రాకేష్‌లతో మంత్రి చర్చించారు. అదేవిధంగా సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రవి కొట్టార్కర్ సినిమా రంగానికి సంబంధిం చిన పలు ప్రతిపాదనలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.త్వర లోనే విజయవాడ వచ్చి కలుస్తామని చెప్పగా మంత్రి ఆయనను ఆహ్వానించారు.

రెండురోజుల సమ్మిట్‌లో ఏపీలో స్టూడియోల నిర్మాణానికి పలువురు ఆసక్తి చూపారని, ప్రత్యేకించి వైజాగ్‌లో డిజిటల్ స్టూడియోల ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నారని తెలిపా రు. త్వరలోనే చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పీపీపీ మోడల్‌తో అదనంగా మెడికల్ సీట్లు

- పేదలకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యసేవలు
- మంచి చేస్తుంటే వైసీపీకి ఎందుకు కడుపుమంట?
- జగన్‌రెడ్డి వైఖరిని ప్రజలు అర్థం చేసుకోవాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య



మంగళగిరి (చైతన్యరథం): పీపీపీ విధానంతో అదనంగా 220 మెడికల్ సీట్లు వస్తుంటే వైసీపీ నేతలకు ఎందుకు కడుపు మంట అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ప్రశ్నించారు. పేదలకు మంచి జరుగుతుంటే ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం మీడి యా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌రెడ్డి ఆలోచన విధానం..పేదవాడు పేదగానే ఉండాలి, ధనవంతుడు మరింత ధనవం తుడు కావాలి అనేదే స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. చంద్రబాబు పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు అభివృద్ధి చేద్దాం అంటే..దానికి అడ్డుపడటం ఏం న్యాయం? పేదవారికి మంచి జరుగుతుంటే అడ్డుకోవడం ఆయన స్వభావమని ప్రజలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. జగన్‌రెడ్డి రాజకీయం కోసం పేదల భవిష్యత్తును అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

**పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలతో లాభాలు**

పీపీపీతో రాష్ట్రానికి 220 అదనపు మెడికల్ సీట్లు లభిస్తాయి. కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుతాయి. ఆసుపత్రులకు ఇది ఏ ప్రైవేటు వ్యక్తుల పేర్లు పెట్టే వ్యవహారం కాదు. ప్రభుత్వ పేరు, ప్రభుత్వ నిబంధనలే ఉంటాయి. కేటాయించిన భూముల్లో వాణిజ్య కార్యకలాపాలకు పూర్తిగా నిషేధం. చంద్రబాబు స్వయంగా కండిషన్ పెట్టి చెప్పారు. 625పడకల ఆసుపత్రి.. 150 మెడికల్ యూజీ సీట్లు..24 పీజీ సీట్లు..రెండేళ్లలో సిద్ధం అవుతాయి. భవిష్యత్‌లో దంత, నర్సింగ్, టెలీమెడిసిన్ కేంద్రాలు వస్తాయి. వీటి వల్ల పేదలకు మేలు జరుగుతుంది. పీపీపీ వల్ల భవిష్యత్‌లో ప్రతి ఇంటికీ వైద్యం చేరుతుంది. అదనపు అభివృద్ధి ద్వారా వచ్చే ఆదాయంలో 3శాతం ప్రభుత్వం పొందుతుంది. పీపీపీ అనేది ప్రభు త్వానికి నష్టం చేసే విధానం కాదు.. ప్రజలకు మేలు జరిగేది.. ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించాలని హితవుపలికారు. జగన్ పద్ధతిలో మెడికల్ కాలేజీలు నిర్మించాలంటే 15 సంవత్సరాలు పడుతాయి. అంతవరకూ పేదవాళ్లు బతకకూడదా? అని ప్రశ్నించారు.

**మహాయజ్ఞానికి జగన్ అడ్డంకులు**

రెండేళ్లపాటు నిర్మాణ సమయంలో కూడా ఉద్యోగుల జీతాలు ప్రభుత్వం భరిస్తోంది. ఇది ప్రజాసేవ కోసం రూపొందించిన విధా నం. పేదల విద్య, వైద్యాన్ని మెరుగుపరిచేందుకు జరుగుతున్న మహా యజ్ఞాన్ని అడ్డుకోవద్దని కోరారు. జగన్‌రెడ్డి దుష్ప్రచారాలు విని మోసపోవద్దు.. మీ పిల్లలు చెక్క బల్లల మీద చదవాలా? లేక కుషన్ సీట్ల మీద హాయిగా కూర్చుని చదవాలా? ప్రజలు ఆలోచించుకోవాలని సూచించారు. పేదల సంక్షేమం చంద్రబాబు, కూటమి ప్రభుత్వ సంకల్పం. పీపీపీ విధానం ప్రజల కోసమే వచ్చిందని స్పష్టం చేశారు.



## జార్జియా, భారత్ ద్వైపాక్షిక చర్చలు

### పాల్గొన్న నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి

అమరావతి (చైతన్యరథం): భారత్ - జార్జియా దేశాల మధ్య న్యూఢిల్లీలో మంగళవారం లోక్‌సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా నాయకత్వంలో జార్జియా ప్రతినిధి బృందంతో ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. జార్జియా ప్రతినిధుల బృందానికి భారత్ తరుపున నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్‌సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బృందం స్వాగతం పలికారు. జార్జియా షల్వా పాపువాష్విలి పార్లమెంటు చైర్మన్, ఆయన ప్రతినిధి బృందం భారతదేశానికి వచ్చారు. రెండు దేశాలకు సంబంధించిన ద్వైపాక్షిక చర్చలలో కూడా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. చర్చల అనంతరం భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, జార్జియా ప్రతినిధులతో కలిసి లోక్‌సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా, భారత ప్రతినిధులు, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విందుకు హాజరయ్యారు. ఈ ద్వైపాక్షిక చర్చలు భారత్, జార్జియా దేశాల సంబంధం బలోపేతం, ఉమ్మడి ప్రజాస్వామ్యం, విలువలు, సమీప భవిష్యత్‌లో భారత్ - జార్జియా దేశాల పార్లమెంటరీ స్నేహ వాతావరణం ఏర్పాటుకు దోహదపడుతాయని ఎంపీ శబరి పేర్కొన్నారు.

# పరకామణి దొంగల పాపాల చిట్టా సిద్ధం

- భూమనపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి
- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్



మంగళగిరి (చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానం పరకామణి విభాగంలో జరిగిన డాలర్ల అవకతవకల వ్యవహారం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పరకామణి కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న సతీష్‌కుమార్, రవికుమార్‌లను మాజీ చైర్మన్ భూమన హయాంలో దేవుడి సొమ్మును దొంగిలించినా వారిపై చర్యలు తీసుకోకుండా కేసులను రాజీ చేయించి అక్రమాలకు పాల్పడ్డారన్నారు. పరకామణిలో కోట్లాది రూపాయ ల డబ్బు (విదేశీ కరెన్సీ) కాజేసిన విషయం బయటికి రాకూడదనే ఉద్దేశంతో భూమన ఫిర్యాది సతీష్‌కుమార్, ముద్దాయి రవి కుమార్‌లతో రాజీనామా చేయించి స్టేషన్లలో వారే కేసులు పెట్టు కోవడం.. వారే కాంప్రమైజ్ పిటిషన్లు వేసుకోవడం జరిగిందన్నా రు. చోరీకి గురైన మొత్తం విలువ దాదాపు రూ.40 కోట్ల పైనే ఉండగా నిందితుడు రవికుమార్ ద్వారా కేవలం రూ.14.43 కోట్ల విలువైన ఆస్తులను టీటీడీ పేర రాయించి, లోక్ అదాలత్‌లో రాజీ కుదిర్చారు. ఈ ఆస్తులను కూడా నిందితుడు “భక్తుడి దానం”గా చూపించడం భూమన దౌర్భాగ్యానికి నిదర్శనమన్నారు. మిగతా సొమ్మునంతా వైసీపీ ముఠా కాజేశారన్నారు. నిజానికి టీటీడీ ఫిర్యాదు చేసిన తర్వాత ఎఫ్ఐఆర్ నమోదైనప్పుడు నిందితుడి ఆస్తులను ఛార్జిషీట్ వేయకముందే స్వాధీనం చేసుకునే అధికారం టీటీడీకి ఉందా? చట్ట ప్రక్రియలో భూమన బృందం ఎలా జోక్యం చేసుకుందని ప్రశ్నించారు. పరకామణి కేసులో కీలక ఫిర్యాది మాజీ ఏవీఎస్వో అయిన సతీష్‌కుమార్, సీఐడీ విచారణకు హాజరుకావడానికి కొద్దిరోజుల ముందు అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. భూమన, వైసీపీ నాయ కులు ఈ మరణాన్ని పోలీసుల వేధింపుల వల్ల జరిగిన ఆత్మహ త్యగా ప్రకటించడం వెనుక కుట్ర ఉందన్నారు. వారి పేరు బయటికి రాకుండా ఉండేందుకే ఈ హత్య జరిగిందని తెలిపారు. ఈ కుంభకోణంపై సీబీఐ విచారణ జరిపించాలని బీజేపీ నేత భానుప్రకాష్ ఫిర్యాదు చేయగా ఆయనను కూడా బెదిరింపులకు గురిచేశారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ పరకామణి కేసులో టీటీడీ అనుమతి లేకుండా రాజీ కుదిర్చారని హైకోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసి ఈ కేసును అత్యంత త్వరగా దర్యాప్తు చేయాలని సీఐడీకి ఆదేశించింది. దీంతో తిరు పతిలో తాత్కాలిక సీఐడీ ఆఫీసును స్థాపించి అయ్యనార్ నేతృ త్వంలో విచారణ జరుగుతున్నట్లు తెలిపారు. గతంలో పరిటాల రవి హత్య కేసులో సాక్షులు మొద్దు శీను, అజీజ్‌రెడ్డి, డాక్టర్ సాంబశివరావు, గోవర్ధన్‌రెడ్డి, మద్దెలచెరువు సూరి, ఓంప్రకాశ్ హత్యకు గురయ్యారు. వివేకా కేసులోని సాక్షులుగా ఉన్న ఈసీ గంగిరెడ్డి, కనుమూరి శ్రీనివాస్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, డ్రైవర్ నారాయణ, వైఎస్ అభిషేక్‌రెడ్డి, వాచ్‌మెన్ రంగన్నలు వరుస హత్య చేయబడ్డారు. ఒక నేరంలో భాగస్వాములైన కీలక సాక్షులను ఒక్కొక్కరిని తొలగించడం వైసీపీకి అలవాటైన విద్య.. వైసీపీ ఒక దొంగల పార్టీ, మోసగాళ్ల పార్టీ.. ప్రజల సొమ్మును దోచుకునే నాయకత్వం ఆ పార్టీకి ఉందని మండిపడ్డారు. భూమన ఆడుతున్న వింత నాటకాన్ని ప్రజలు గుర్తించాలని, సతీష్‌కుమార్ మరణంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జగన్ హయాంలో విధ్వంసం..

# నేడు శరవేగంతో ప్రాజెక్టులు

- ఐదేళ్ల వైసీపీ పాలనలో నిర్వహణ, మరమ్మత్తులకూ మొండిచేయి
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో 17 నెలల్లోనే సాగునీటి ప్రాజెక్టుల పరుగులు
- ఏడాదిలోనే హంద్రీనీవా పూర్తి
- గోదావరి పుష్కరాలకు ముందే పోల'వరం'
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల



అమరావతి (చైతన్యరథం): ఐదేళ్ల వైసీపీ పాలనలో కుదేలైన సాగునీటి రంగాన్ని కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు ప్రగతి పథంలో పయనింప చేస్తున్నారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సాగునీటి ప్రాజెక్టులను వేగంగా నిర్మిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పురోగమిస్తోందన్నారు. 17 నెలల కాలంలోనే సాగునీటి రంగాన్ని పరుగులు పెట్టించాం, అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించాం. గత ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టులు, డ్యామ్‌లు, కాలువల మరమ్మతులు, నిర్వహణకు కూడా నిధులు కేటాయించలేదు. దీంతో సాగునీరు సక్రమంగా పారక చివరి ఆయకట్టుకు నీరు అందలేదు. జగన్ పాలనలో ప్రతి నియోజకవర్గంలో 5 వేల ఎకరాల నుంచి 20 వేల ఎకరాల వరకు సాగు దిగుబడి తగ్గిపోయింది. వ్యవసాయం కుంటుపడి పంటల ఉత్పత్తి తగ్గిపోయింది. రైతులు వలసబాట పట్టేలా జగన్ ప్రభుత్వం సాగునీటి రంగంపై తీవ్ర నిర్లక్ష్యం వహించిందని మంత్రి నిమ్మల విమర్శించారు.

**గత ప్రభుత్వంలో విధ్వంసమే..**

2014-19 మధ్య కాలంలో సాగునీటి ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేయాలనే సంకల్పంతో పనిచేస్తే... అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ రెడ్డి రివర్స్ టెండరింగ్ పేరుతో పనులను రద్దు చేశాడు. ఇసుక మాఫియా కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 42 మంది అమాయక ప్రజలు ప్రాణాలను బలితీసుకున్నారు. జగన్ హయాంలో పులిచింతల, పింఛా డ్యామ్, తుంగభద్ర, గుండ్లకమ్మ ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోయాయి. అలాంటి ప్రాజెక్టులకు రక్షణ కల్పించేందుకు కూటమి ప్రభుత్వం వచ్చిన మొదటి 17 నెలల్లోనే ప్రాధాన్యతగా తీసుకుని నిధులు కేటాయించి పనులు చేపట్టాం. శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు రూ.200 కోట్లు, ధవళేశ్వరం ప్రాజెక్ట్ మరమ్మతులకు రూ.150 కోట్లు విడుదల చేశాం. ఇతర డ్రైయిన్లు, రిజర్వాయర్ల రిపేర్లకు రూ.344 కోట్లతో పనులు చేశామని మంత్రి నిమ్మల వివరించారు.

**గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి**

గోదావరి పుష్కరాల కంటే ముందే 2027 జులై నాటికి పోలవరం పూర్తి చేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు. నిర్వాసితులకు ఒక్క ఏడాదిలోనే రూ.1900 కోట్లు అందజేశాం. 2026 నాటికి నిర్వాసితుల పునరావాస కాలనీల నిర్మాణం పూర్తి చేస్తాం. పోలవరం ఎడమ కాలువ పనులు రూ.1,350 కోట్లతో మొదలుపెట్టాం. ఇప్పటివరకు రూ.800 కోట్లు పనులు పూర్తయ్యాయి. పోలవరం ఎడమ కాలువ ద్వారా 20 టీఎంసీల నీటిని ఉత్తరాంధ్ర పరిశ్రమలకు, ఉమ్మడి విశాఖ జిల్లాకు సాగునీరు అందిస్తాం. జగన్ హయాంలో పోలవరం ప్రాజెక్ట్ డయాఫ్రం వాల్ ధ్వంసం అయింది. 2020లో ధ్వంసం అయితే 2022 వరకు జగన్‌కు ఆ విషయమే తెలియదు. పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేమని జగన్ చేతులెత్తేశాడు. ఉత్తరాంధ్రకు ఉపయోగపడే ప్రాజెక్టు పనులను నిర్వీర్యం చేశాడు. రాయలసీమకు జీవనాడి హంద్రీనీవా. జగన్ ఐదేళ్ల పాటు అప్పటివరకు జరుగుతున్న పనులను విస్తరణ పేరుతో రద్దు చేశాడు. కనీసం విద్యుత్ మోటర్లకు చెల్లించాల్సిన బిల్లులను కూడా జగన్ చెల్లించలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.3870 కోట్లుతో హంద్రీనీవా పనులు ఏడాదిలో చేసి చూపించి 738 కి.మీ. మేర రాయలసీమలో కృష్ణా జలాలను పారించి రతనాల సీమగా చేస్తున్నాం. ఆనాడు శ్రీకృష్ణదేవరాయల పాలనలో ఇలాంటి జలకళ చూశాం. మళ్లీ చంద్రబాబు పాలనలో చూస్తున్నామని రాయలసీమ రైతులు, ప్రజలు అంటున్నారు. వెలిగొండ ప్రాజెక్టుపై ప్రతి ప్రభుత్వం మాట్లాడుతునే ఉంది కానీ చంద్రబాబు ప్రభుత్వం మాత్రమే చేతల్లో చేసి చూపిస్తోంది. మొదటి ఏడాదిలోనే 3 కి.మీ. లైనింగ్ పనులు చేశాం. 4.2 కి.మీ బ్యాలెన్స్ ఉంది. ప్రతి నెల 600 మీటర్ల లైనింగ్ పనులు చేస్తున్నాం. 2026 జూన్ నాటికి పూర్తిచేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఏ పనిచేయకుండానే వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసి జగన్ నవ్వులపాలయ్యాడు. మా ప్రభుత్వం వచ్చాక రూ.456 కోట్లతో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాం. నిర్వాసితులకు రూ.900 కోట్లు ఇవ్వాల్సి ఉంటే జగన్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. రూ.2,352 కోట్ల నిధులు కేటాయించి లిఫ్ట్ ప్రాజెక్టులకు మరమ్మతులు, నిర్వహణకు ఖర్చు చేస్తూ నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. ఉత్తరాంధ్రలో వంశధార తోటపల్లి, హిరమండలం వంటి అనేక ప్రాజెక్టులు జగన్ హయాంలో నిర్వీర్యం అయ్యాయి. రూ.2000 వేల కోట్లతో రెండేళ్లలో ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని మంత్రి నిమ్మల తెలిపారు.

**కృష్ణా జలాలపై చర్చకు కారణమే జగన్**

కృష్ణా జలాల పంపిణీపై జగన్ లేఖ చూస్తే దొంగే దొంగ దొంగ అన్నట్లుగా ఉంది. కృష్ణా నదీజలాలపై సమీక్ష చేసే అధికారం ఇచ్చిందే జగన్. ఆయన అసమర్థత కారణంగా నేడు కృష్ణా జలాలపై చర్చ చేయాల్సి వస్తుంది. కృష్ణా జలాల్లో 512 టీఎంసీలు సాధించిన ఘనత చంద్రబాబుది. 2020 అక్టోబర్‌లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీలో కేసీఆర్ కొత్త ప్రతిపాదన తీసుకొస్తే జగన్ మౌనంగా ఉన్నాడే కానీ అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. నేడు కూటమి ప్రభుత్వం కృష్ణా జలాలపై బలమైన వాదన వినిపిస్తోందని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.

**ఆధారాలు లేవు కాబట్టే..**

ప్రతి జిల్లాలో జగన్ కు ఆస్తులు ఉన్నాయి. తండ్రి పదవిని అడ్డంపెట్టుకొని జగన్ రాష్ట్రాన్ని లూటీ చేశాడు. లక్ష కోట్లు సంపాదించాడు. రూ.43 వేల కోట్ల అక్రమ ఆస్తులపై జైలుకు వెళ్లాడు. ఆ డబ్బులతో రాజకీయాల్లోకి వచ్చాడు. చంద్రబాబు రాజకీయ ప్రస్థానం అదికాదు. కడిగిన ఆణిముత్యం చంద్రబాబు. కావాలనే చంద్రబాబుపై బురద జల్లుతున్నారు. జగన్ హయాంలో ప్రభుత్వమే మద్యం అమ్ముతుందని చెప్పి మొత్తం వ్యాపారాన్ని తన గుప్పిట్లో పెట్టుకొని రూ.వేల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డాడు. ఉచిత ఇసుక విధానం ప్రభుత్వం వద్ద ఉన్నదాన్ని ప్రైవేట్‌కు అప్పగించాడు. ప్రైవేట్ పరంగా అమ్మాల్సిన మద్యాన్ని ప్రభుత్వంలోకి తీసుకొని కోట్లు కొల్లగొట్టాడు. చంద్రబాబుపై జగన్ హయాంలో పెట్టినవన్నీ ఆధారాలు లేని కేసులు, అందుకే కోర్టులు కొట్టేస్తున్నాయని మంత్రి నిమ్మల వివరించారు.

## అరటి ధరలపై జగన్ తప్పుడు ప్రచారం

**- వాస్తవాలు వక్రీకరించి ట్వీట్లు**

అమరావతి (చైతన్యరథం): అరటి పండ్ల ధరలపై జగన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వం స్పష్టం చేసింది. కిలో అరటిపండ్లు కేవలం 50 పైసలకు మాత్రమే అమ్ముడవుతున్నాయంటూ జగన్ చేసిన ట్వీట్‌పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. ఈ వాదన పూర్తిగా సత్యదూరమని స్పష్టం చేసింది. ఈ మేరకు జగన్ చేసిన ట్వీట్‌పై ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్‌చెక్ విభాగం 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ వివరణ ఇచ్చింది. ఈ ఏడాది అక్టోబర్‌లో సీజన్ ప్రారంభం కాగానే టన్ను అరటి రూ.12 వేల నుంచి రూ.14 వేల వరకూ అమ్ముడు పోయింది. నవంబరు మొదటి వారంలో ఏ గ్రేడ్ అరటి పండ్లు రూ.7 వేలు, బీ గ్రేడ్ రూ.4 వేలు, సీ గ్రేడ్ రూ.3 వేలకు అమ్ముడయ్యాయి. రెండో వారంలోనూ అవే ధరలు నిలకడగా కొనసాగాయి. మూడో వారంలో మాత్రం ఏ గ్రేడ్ రూ. 8వేలు, బీ గ్రేడ్ రూ. 4 వేలు, సీ గ్రేడ్ రూ. 3 వేల చొప్పున విక్రయాలు జరిగాయి. నాలుగో వారంలో ఈ ధరలు ఏ గ్రేడ్‌కు రూ.8 వేల నుంచి రూ.10 వేలకు పెరిగింది. బీ గ్రేడ్ ధర రూ.6 వేల నుంచి రూ.8 వేలకు, సీ గ్రేడ్ ధర రూ. 4 వేల నుంచి రూ.6 వేల వరకు అమ్ముడయ్యాయి.

అనంతపురం, సత్యసాయి జిల్లా, కడప, నంద్యాల జిల్లాల్లో 34,000 హెక్టార్లలో అరటి పంట వేయగా.. సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో అత్యధిక వర్షాలు కురవడంతో చాలా వరకు అరటి పంట దెబ్బతింది. అయితే, పంటల పరిస్థితిని ముందుగానే అంచనా వేసినందున అరటి పంట పండే అన్ని జిల్లాల్లో ట్రేడర్లు, ఎగుమతిదారులతో కలెక్టర్లు సమావేశాలు ఏర్పాటు చేసి తగిన ఆదేశాలు ఇచ్చారు. ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ మార్కెట్లోనూ ఇలాంటి సమావేశాలే నిర్వహించారు. హర్యానాలోని శీతల గిడ్డంగుల వారితోనూ మాట్లాడారు. ఫలితంగా ఉత్తర భారత దేశంలోని కొనుగోలుదారులు ఆంధ్రప్రదేశ్‌లో పండిన అరటి కొనుగోలు ప్రారంభించారు. కడప, అనంతపురం జిల్లాల నుంచి 700 మెట్రిక్ టన్నుల అరటిని ఉత్తర భారతదేశానికి పంపి విక్రయాలు జరిపాం. గత వారం రోజులుగా మెట్రిక్ టన్నుకు రూ.2 వేల నుంచి రూ.4 వేలు ధర పెరిగింది. అరటి రైతులకు రవాణా రాయితీ ఇవ్వాల్సిందిగా భారతీయ రైల్వేను కోరాం. డిసెంబర్ రెండో వారం నుంచి అరటి ధర మరింత పెరిగే అవకాశం ఉంది. వాస్తవాలు ఇలా ఉండగా రైతుల్లో నిరాశను నింపే విధంగా ప్రకటనలు చేయడం సబబు కాదు. రైతు సోదరులు వాస్తవాలను గ్రహించి, ఇలాంటి ప్రచారానికి ప్రభావితం కావొద్దని ప్రభుత్వం కోరింది.

# అక్రమ కేసులు కాబట్టే వీగిపోతున్నాయ్..

- చంద్రబాబు తప్పు చేయలేదు..చేయబోరు
- జగన్‌రెడ్డి ఎందుకు తప్పించుకుంటున్నారు
- లిక్కర్ కుంభకోణంలో దోచుకుంది వారే
- టీడీపీ పొలిట్‌బ్యూరోసభ్యుడు సోమిరెడ్డి



మంగళగిరి(చైతన్యరథం): జగన్‌రెడ్డి ప్రభుత్వంలో చంద్రబా బుపై తప్పుడు కేసులు బనాయించారు..లిక్కర్, ఫైబర్‌నెట్, స్కిల్ డెవలప్‌మెంట్ కేసులన్నీ వైసీపీ కక్షసాధింపులో భాగమేనని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు ఏ కేసు లోనూ పారిపోలేదు.. నిజాయతీ నిరూపించుకుంటు న్నారు. జగన్‌రెడ్డి తప్పు చేయకపోతే సీబీఐ కేసుల్లో కోర్టుకెళ్లకుండా సాకులు చెబుతూ 12 ఏళ్లుగా ఎందుకు తప్పించుకుంటున్నాడని ప్రశ్నించారు. సూపర్‌సిక్స్ పథకాలతో చరిత్ర సృష్టిన్నది ఏపీలోని కూటమి ప్రభుత్వమే..నిత్యం నోరుపారేసుకుంటున్న వైసీపీ నేతలు చేసిన పాపాలకు ఫలితం అనుభవిస్తున్నారని మండిపడ్డారు.ఫైబర్ నెట్ కేసు అన్యాయమైనదని కోర్టులో రుజువైంది. 2014 -19 మధ్య ఏపీలో లిక్కర్ పాలసీ అత్యంత పారదర్శకంగా అమలైంది. జగన్‌రెడ్డి జమానాలో ఒక్క లిక్కర్ విషయంలోనే రూ.3500 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారు. పక్కాగా సాక్ష్యాధా రాలతో సహా నిరూపణ అయింది. డిస్టలరీలకు డిస్టలరీలు తమ గుప్పెట్లో పెట్టుకుని నాసిరకమైన మద్యాన్ని అమ్మి 30 వేల మందికి పైగా ప్రాణాలు తీశారని ధ్వజమెత్తారు.

టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎంతో పారదర్శకంగా లిక్కర్ పాలసీ అమలు చేసిన చంద్రబాబుపై అక్రమ కేసు బనాయించారు. మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్స్ అని గౌరవ హైకోర్టు కేసులను కొట్టేసింది. నైపుణ్య అభివృద్ధిలో భాగంగా సీమెన్స్ కంపెనీ ఆధర్యంలో 2.30 లక్షల మంది వివిధ రంగాల్లో శిక్షణ పొందారు.

ఇతర రాష్ట్రాల కంటే తక్కువ ఖర్చుకే శిక్షణ కార్యక్రమాలు చేపడితే అవినీతి జరిగిందనడం దుర్మార్గం. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.43 వేల కోట్లు జగన్‌రెడ్డి అక్రమంగా దోచుకున్నాడని ఆధారాలతో సహా సీబీఐ కేసులు నమోదయ్యాయి. నిర్దోషిననే నమ్మకం ఉంటే కోర్టు వాయిదాలకు హాజరై నిరూపించుకోవాలని హితవుపలి కారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో పారదర్శకంగా అమలైన లిక్కర్ పాలసీ గురించి మాట్లాడే అర్హత నోరుపారేసుకుంటున్న వైసీపీ నేతలకు లేదన్నారు. సూపర్ సిక్స్ అమలు, కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు ఎంపీపీలకు శిక్షణ తరగ తుల్లో మా కేడర్‌కు వివరిస్తున్నాం. 1983లో ఎన్టీఆర్ హయాం నుంచి కార్యకర్తలు, నాయకులకు శిక్షణ ఇచ్చే సంప్రదాయం మా పార్టీలో కొనసాగు తోంది. మేం కూడా అప్పట్లో శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్నామని తెలిపారు.

# కార్యకర్తల సంక్షేమానికి భరోసా



- పార్టీ కోసం కష్టపడిన వారికి భవిష్యత్
- ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ
- డివిజన్ల ప్రతినిధులకు దిశా నిర్దేశం

నెల్లూరు(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే వారికి భవిష్యత్తు ఉంటుందని పురపాలక మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నగరంలోని 28 డివిజన్లకు సంబంధించి నూతనంగా బాధ్యతలు చేపట్టిన నేతలతో మెడికల్ కాలేజ్‌లోని కాంపు కార్యాలయంలో మంగళవారం మంత్రి సమావేశమయ్యా రు. పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పనిచేయాలని వారిచేత సామూ హిక ప్రమాణం చేయించారు. డివిజన్లలో పార్టీ బలోపేతంపై వారికి దిశా నిర్దేశం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తన గెలుపు కోసం సుమారు 3600 మంది కార్యక ర్తలు ఎన్నికల్లో కష్టపడ్డారని.. ప్రజల ఆకాంక్షలు తీరుస్తూ కార్యకర్త లకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఎన్నికల్లో చెప్పిన దానికంటే ఎక్కువగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కార్యకర్తల సంక్షేమానికి ఏడాదికి 10 కోట్ల సొంత నిధులు ప్రకటించానని మరోసారి గుర్తు చేశారు. మాట ప్రకారం ఆర్థిక సాయం కోరిన కార్యకర్తలకు 25 వేల వంతున ఇస్తున్నట్లు తెలిపారు.

అంతేకాకుం డా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు, లోకేష్ ఆదేశానుసారం పార్టీ బలోపేతానికి ముందు కు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు రూప్‌కుమార్ యాదవ్, తహసీన్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులు, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవ రం సుబ్బారావు, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, టీడీపీ నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతారెడ్డి, కార్పొరేటర్లు, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసిన మంత్రి భరత్

**- డిఫెన్స్ ప్రాజెక్టుల శంకుస్థాపనకు ఆహ్వానం**



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయ కత్వంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో అధునాతన రక్షణ తయారీ కేం ద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసె సింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. ఢిల్లీలో మంగళవారం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను భరత్ కలిశారు. రాష్ట్రంలో నాలుగు ప్రధాన రక్షణ తయారీ ప్రాజెక్టులకు శంకుస్థాపన కార్యక్రమానికి అధికా రికంగా ఆహ్వానించారు. సత్యసాయి జిల్లాలో కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్ ద్వారా డిఫెన్స్ ఎనర్జి టిక్స్, మందుగుండు సామగ్రి ఫిల్లింగ్ కాంప్లెక్స్, మడకశిర, హెచ్ఎఫ్‌సీఎల్ ద్వారా ఆర్టిలరీ షెల్/ మల్టీమోడ్ హ్యాండ్ గ్రనేడ్ సౌకర్యం, దొనకొండ, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ద్వారా ప్రొపెల్లెంట్/వెపన్ సిస్టమ్ ఇంటిగ్రేషన్ సౌకర్యం, అనకాపల్లిలో బీడీఎం ద్వారా అండర్ వాటర్ వెపన్స్/టార్పెడో తయారీ యూనిట్ల శంకు స్థాపనకు ఆహ్వానించారు. ప్రాజెక్టులకు రాష్ట్రం నుంచి పూర్తి మద్దతు, వేగవంతమైన ఆమోదాలు ఉంటాయని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై చర్చించినట్లు మంత్రి పేర్కొన్నారు. కేంద్ర మంత్రితో చాలా సానుకూలంగా చర్చ సాగినట్లు తెలిపారు.

# పేదలకు భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

**ఆత్మకూరుకు ఇప్పటివరకు రూ.5.72 కోట్లు - దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

ఆత్మకూరు (చైతన్యరథం): పేదల ఆరోగ్యభద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ భరోసాగా నిలుస్తుందని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం ఆత్మకూ రు ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో 28 కుటుంబాలకు రూ.35.21 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు మంత్రి ఆనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లోని కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యచికిత్సలు పొందిన కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఒక్క ఆత్మకూరు నియోజక వర్గంలోనే తమ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు 565 మందికి రూ.5.72 కోట్లు మంజూరు చేసి ఆ కుటుంబాలకు అండగా నిలిచినట్లు చెప్పారు. పేదల సంక్షే మంతో పాటు ఆరోగ్య భద్రతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుం దని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, కమిషనర్ గంగా ప్రసాద్, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.



# ఏపీలో మెరుగైన పెన్షన్ పథకం

- దేశంలోనే ఆదర్శంగా రాష్ట్ర ప్రభుత్వం
- తిరుపతి కేంద్రంగా ఆధ్యాత్మిక పర్యాటకం
- పరిశ్రమలతో రాయలసీమ జోన్ అభివృద్ధి
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్



తిరుపతి (చైతన్యరథం): ప్రతి పేద కుటుంబానికి నేరుగా వారి ఇంటి వద్దకే వెళ్లి స్వయంగా పెన్షన్ అందిస్తున్న దేశంలోనే ఆదర్శ ప్రాయమైన ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం నిలిచిందని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల జీవకోన 48, 49 వార్డులలో ఎన్టీఆర్ భరోసా భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్.మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువం శీ ఆయన వెంట ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నెలా సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేస్తూ పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చాటుతున్నా మన్నారు. గత 17 నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రూ.51,000 కోట్ల రూపాయలను పింఛన్ల రూపంలో పంపిణీ చేశామని, తిరుపతి జిల్లాలో ఒక నెలకు 2.62 లక్షల మందికి సుమారు రూ.113 కోట్ల పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. వికసిత భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ను కూడా స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమ న్నారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సీఐ సమిట్‌లో రూ.12 లక్షల కోట్ల పెట్టుబడులు, 6 లక్షల ఉద్యోగ అవకాశాల ప్రకటన ఒక చారిత్రాత్మక ముందడుగు అని తెలిపారు. రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విశాఖపట్నం జోన్, సెంట్రల్ జోన్, రాయలసీమ జోన్‌గా విభజించి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అమలు చేస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా తిరుపతి కేంద్రంగా రాయలసీమ జోన్‌ను స్పిరిచువల్ టూరిజం, ఇండస్ట్రీస్‌తో అభివృద్ధి చేస్తామని తెలిపారు. నాయుడుపేట, సూళ్లూరుపేట వంటి ప్రాంతాల్లో ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్ పరిశ్రమలను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. తిరుపతి చుట్టుపక్కల నూతన టౌన్‌షిప్‌లు, కన్వెన్షన్ సెంటర్లు, టూరిజం హబ్బులు ఏర్పాటు చేయడానికి క్యాబినెట్ ఆమోదం కూడా లభిం చినట్టు చెప్పారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రజలకు హ్యాపీ, హెల్తీ, వెల్తీ వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# నిరంతరం ప్రజల్లోనే ఉండాలి

- పార్టీ నేతలకు మండలిలో ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావు పిలుపు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో శిక్షణా తరగతుల చివరిరోజు చిరంజీవిరావుకి సన్మానం





అమరావతి (చైతన్యరథం): పార్టీ గ్రామ, మండల స్థాయి నేతలు నిరంతరం ప్రజల్లోనే ఉండి వారి విశ్వాసం పొంది రాష్ట్ర స్థాయి నాయకులుగా ఎదగాలని శాసన మండలిలో ప్రభుత్వ విప్, టీడీపీ మానవ వనరుల విభాగం చైర్మన్ వేపాడ చిరంజీవి రావు పిలుపు ఇచ్చారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో చిరంజీవి రావు ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన టీడీపీ మండల అధ్యక్షుల శిక్షణ తరగతులు మంగళవారం విజయవంతం గా ముగిశాయి.

శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా చిరంజీవి రావుని శిక్షణకు హాజరైన మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ శిక్షణ తరగతుల్లో మంత్రులు, మాజీ మంత్రులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జాతీయ అధికార ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేశారు. శిక్షణా తరగతుల నిర్వహణ, శిక్షణ సామగ్రి, ఏర్పాట్లు వంటి అంశాల్లో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, చిరంజీవిరావు చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు మాట్లాడుతూ శిక్షణకు విచ్చేసిన వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించి క్యాడర్ నుంచి లీడర్‌గా ఎదిగేందుకు అవకాశాలు కల్పించడం, కార్యకర్తలు, నాయకులు మరింత ఉత్సాహంతో పని చేసి సుదీర్ఘ కాలం పార్టీ అధికారంలో కొనసాగేటట్లు చూడటమే ఈ శిక్షణ తరగతుల ప్రధాన లక్ష్యమని తెలిపారు.

చైతన్యరథం

# సరికొత్త ఆవిష్కరణలకు పట్టం కడదాం

- గుర్తింపు, భద్రత, ప్రోత్సాహంపై దృష్టి
- కొత్త ఆవిష్కరణలను గుర్తించిన వెంటనే పేటెంట్
- స్టార్టప్‌లకు ప్రోత్సాహం, పారిశ్రామిక అనుసంధానం ముఖ్యం
- రక్షణకు భరోసా ఇస్తే సమాజం నుంచి కొత్తతరం ఆవిష్కర్తలు వస్తారు
- శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రోత్సాహం, నిధులు సమకూర్చడం కీలకాంశం
- ప్రధాని మోదీ మేడిన్ ఇండియా.. మేకిన్ ఇండియాలో భాగస్వామ్యానికి కృషి
- శాస్త్ర, సాంకేతిక శాఖ సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



అమరావతి (చైతన్యరథం): గ్రామ స్థాయిలో సరికొత్త ఆవిష్కరణలకు గుర్తింపు, భద్రత, ప్రోత్సాహం అనే అంశాలపై దృష్టి సారించాలని అధికారులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. నూతన ఆవిష్కరణలను గుర్తించి తక్షణం పేటెంట్ హక్కు కల్పించడంతోపాటు వారి ఎదుగుదలకు కావాల్సిన ప్రోత్సాహం అందించగలిగితే గ్రామ స్థాయి నుంచి కొత్త తరం ఆవిష్కర్తలను బయటకు తీసుకురావచ్చని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంకల్పం మేడిన్ ఇండియా.. మేకిన్ ఇండియాలో మనవంతు భాగస్వామ్యం అయ్యేందుకు కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. అందుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ఉన్నతాధికారులతో పవన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గడచిన ఏడాది కాలంలో రాష్ట్ర శాస్త్ర సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలపై ఆరా తీశారు. రాజమండ్రిలోని స్వామి జ్ఞానంద ప్రాంతీయ సైన్స్ సెంటర్ కార్యకలాపాలపై సమీక్షించారు. నూతన ఆవిష్కర్తల అన్వేషణ, ప్రోత్సాహం తదితర అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థకు నూతన ఆవిష్కరణలే ప్రాథమిక చోదక శక్తి అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో కొత్త ఆలోచనలను గుర్తించడం, ప్రోత్సాహం అందించడం, వాటిని సాకారం చేసుకుని మార్కెట్ కి చేరేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం కీలకం. స్టార్టప్ లతో ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించాలి. ముఖ్యంగా రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి, గ్రామ స్థాయిలో నూతన ఆవిష్కరణలను గుర్తించాలి. విశ్వ విద్యాలయం స్థాయి నుంచి పాఠశాల స్థాయి వరకు ఎంతో మంది సరికొత్త ఆవిష్కరణలతో తమ సామర్థ్యాన్ని చాటుకుంటున్నారు. అలాంటి వారిని గుర్తించి బయటకు తీసుకురావాలి. సరికొత్త ఆలోచనలను గుర్తించి ప్రోత్సాహం అందించాలి. వారిని పారిశ్రామికవేత్తలతో, ఐటీ స్టార్టప్‌లు, ఎన్.ఆర్.ఐ.లు, విశ్వవిద్యాలయం స్థాయి పరిశోధకులతో అనుసంధానం చేయాలి. వారి ఆవిష్కరణలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు రక్షణ కల్పించడం ముఖ్యం. అందుకోసం గుర్తింపు పొందిన ఆవిష్కరణలపై అధ్యయనం ప్రక్రియ పూర్తయిన వెంటనే భద్రత కల్పిస్తూ పేటెంట్ రైట్స్ ఇప్పించాలి. ఇప్పటి వరకు ఈ తరహా ఆవిష్కరణలు రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో గుర్తింపు పొందినా ఓ వేదికపై బహుమతులు అందించడం వద్దే ఆగిపోతున్నాయని పవన్ అన్నారు.

**నూతన ఆవిష్కరణలకు ఎంఎస్ఎంఈ పార్కుల్లో ప్రాధాన్యం**

సరికొత్త ఆవిష్కరణలతో ముందుకు వచ్చే వారిని గుర్తించి వారిని విపణికి పరిచయం చేసే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలి. అవసరం అయితే ఎంఎస్ఎంఈ పార్కుల్లో వీరికి ప్రాధాన్యత ఇచ్చే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చిస్తాం. మన అవసరాలకు తగిన విధంగా మనమే వస్తువులు తయారు చేసుకోవాలి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియా నినాదం వెనుక ఉన్న లక్ష్యం అదే. దిగుమతుల మీద ఆధారపడడం తగ్గించుకోగలిగితే అది మన ఆర్థిక వ్యవస్థకు చోదక శక్తి అవుతుంది. 2047 నాటికి దేశాన్ని ప్రపంచ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దేందుకు దోహద పడుతుందని పవన్ వివరించారు.

**మన అవసరాలు మనమే తీర్చుకునేలా..**

ఒక గ్రామ స్థాయిలో ప్రజల అవసరాలు తీర్చేందుకు ఎలాంటి సాంకేతికత అవసరమో ఆ దిశగా ఆలోచనలు చేసే వారిని ప్రోత్సహిద్దాం. కనీస సౌకర్యాలు లేని కుటుంబంలో పుట్టిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అయ్యారు. ఆయన స్ఫూర్తితో సరికొత్త ఆవిష్కరణలు చేసే యువతకు రాష్ట్రంలో కొదవ లేదు. రాజమండ్రి ప్రాంతీయ సైన్స్ సెంటర్‌కి వెళ్లిన సందర్భంలో అక్కడ విద్యార్థులు తమ తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని తగ్గించాలన్న ఆలోచనతో రూపొందించిన కొన్ని ఆవిష్కరణలు నన్ను ఆకర్షించాయి. అలాంటి వారిని ప్రోత్సహిస్తే భవిష్యత్తులో అద్భుతాలు సృష్టిస్తారు. అది భౌతిక శాస్త్రం కావచ్చు, రసాయన శాస్త్రం కావచ్చు, మరేదైనా కావచ్చు మన అవసరాలకు తగిన విధంగా ఆవిష్కరణలు ఉండేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి. ఆవిష్కరణలకు విద్యార్హత కొలమానం కాదు. వయోభేదాలు, ప్రాంతీయ భేదాలతో సంబంధం లేదు.

ఉదాహరణకు నల్లమల అటవీ ప్రాంతానికి చెందిన శివ అనే ఓ చెంచు యువకుడు తమ ప్రాంతంలో యురేనియం తవ్వకాల కోసం జరుగుతున్న అన్వేషణను నా దృష్టికి తీసుకు వచ్చాడు. తమ ఉనికికి పొంచి ఉన్న ప్రమాదాన్ని వివరించాడు. యురేనియం బారి నుంచి తమ గ్రామాన్ని ఎలా కాపాడాలో తెలిపి సహాయం కోరాడు. ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి మనం దాన్ని ఆపగలిగాం. తీర ప్రాంతాల్లో నివశించే మత్స్యకార యువతలో వలలు, వేట సామాగ్రి తయారీలో అద్భుతమైన నైపుణ్యం ఉంటుంది. ఆ నైపుణ్యానికి సాంకేతికత జోడిస్తే వేటను సులభతరం చేసే అద్భుత ఆవిష్కరణ బయటకు వస్తుంది. అందుకు మనమంతా చేయాల్సిన ముఖ్యమైన పని సరికొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు గుర్తించడమే. అధ్యయనం తర్వాత ఆ ఆవిష్కరణలు విపణికి చేరేందుకు సహకారం అందించాలి. పారిశ్రామికవేత్తలు, ఎన్.ఆర్.ఐ.లు, ఆలోచనలకు మరింత పదును పెట్టేందుకు విశ్వవిద్యాలయం స్థాయి ప్రొఫెసర్లతో కలిపి ఒక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి. నూతన సంవత్సరం.. నూతన ఆవిష్కరణలతో మన రాష్ట్ర యువత మేధస్సుని వెలుగులోకి తీసుకురావాలని పవన్ దిశానిర్దేశం చేశారు.

ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే, మెంబర్ సెక్రటరీ శరవణన్, ఆప్ కాస్ట్ సీఈఓ, మెంబర్ సెక్రటరీ డాక్టర్ కె. శరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### సీఎం చంద్రబాబు సహకారంతో...

## అన్ని రంగాల్లో రాయచోటి అభివృద్ధి

- అధికారులతో సమీక్షలో మంత్రి మండిపల్లి



రాయచోటి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాయచోటి అభివృద్ధి గురించి జిల్లా, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో మంత్రి మండిపల్లి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రం రాయచోటిలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అధికారులు ప్రణాళికలు రూపొందిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, అన్ని మండలాల ఎమ్మార్వోలు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### పరకామణి చోరీ కేసులో..

## సూత్రధారి, పాత్రధారి భూమన

- మంత్రి అనగాని స్పష్టీకరణ



తిరుపతి (చైతన్యరథం): తిరుమల శ్రీవారి ఆలయంలో పరకామణి చోరీ కేసులో సూత్రధారి, పాత్రధారి వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డేనని తిరుపతి జిల్లా ఇంఛార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. పరకామణి కేసులో సీఐడీ నివేదికలో నిందితులెవరో వెల్లడవుతుందన్నారు. దేవుడి సొమ్మును దొంగతనం చేసిన వ్యక్తిని కాపాడేందుకు రాజీ చేయడం చరిత్రలో వినని, చూడని విషయమన్నారు. పరకామణి కేసులో భూమన కరుణాకర్ రెడ్డి ఉండబట్టే ఆ కేసు విచారణపై వ్యంగ్యంగా మాట్లాడుతున్నారన్నారు. దేవుడిపై ఎటువంటి నమ్మకం లేని కరుణాకరెడ్డి పింక్ డైమండ్, గోశాలతోపాటు ఇతర అంశాలపై అబద్ధాలు ప్రచారం చేస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. పరకామణిలో చోరీ చేసిన దొంగ నుండి ఆస్తుల బదలాయింపు కరుణాకరెడ్డికే జరిగిందన్నారు. కల్తీ నెయ్యి కేసులోనూ తప్పు జరిగినట్లు విచారణలో అందరూ అంగీకరించారని, కానీ తప్పు మాత్రం ఒకరిపై ఒకరు నెట్టుకుంటున్నారన్నారు. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని అన్నారు. రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ వ్యవహారంలో స్థానిక డీఐజీది ఏమైనా తప్పుంటే చర్యలు తీసుకుంటామని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు.

## ప్రయాణికుల-బస్సు భద్రతా చట్టాన్ని తీసుకురండి

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరిన మంత్రి టీజీ భరత్



న్యూఢిల్లీ (చైతన్యరథం): దేశానికి సంబంధించిన కీలకమైన రవాణా భద్రతపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఢిల్లీలో ఎంపీ బస్తిపాటి నాగరాజుతో కలిసి కేంద్ర మంత్రిని మంగళవారం మంత్రి టీజీ భరత్ కలిశారు. ఇటీవల బస్సు ప్రమాదాలు ఎక్కువగా జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గుర్తు చేశారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు సమీపంలో బస్సు ప్రమాదంలో మంటల్లో చిక్కుకొని పలువురు ప్రయాణికులు చనిపోయారు. అధునాతన అగ్నిమాపక వ్యవస్థలపై గతంలో ఇచ్చిన వినతి మేరకు ప్రయాణికుల-బస్సు భద్రతా చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర మంత్రిని కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు మంత్రి టీజీ భరత్ తెలిపారు. గుత్తి పెట్రోల్ బంక్ సర్కిల్ నుండి పెద్దటేకూరు వరకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న హైవే లైటింగ్ గురించి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ప్రతిపాదన పరిశీలనలో ఉందని ఆయన తెలిపారన్నారు. ఇక కర్నూలు-బళ్లారి జాతీయ రహదారి ప్రతిపాదనతో సహా ముఖ్యమైన ప్రాంతీయ రహదారి అనుసంధాన అవసరాలను వివరించినట్లు చెప్పారు. ఇది ట్రాఫిక్‌ను సులభతరం చేయడానికి, వాణిజ్యాన్ని పెంచడానికి, మన ప్రజలకు అంతర్రాష్ట్ర అనుసంధానాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో, హైవే మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, భద్రతను పెంచడానికి కృషి చేస్తున్నామని టీజీ భరత్ అన్నారు. కేంద్ర మంత్రితో జరిగిన చర్చ ఎంతో సానుకూలంగా సాగిందన్నారు.

# స్థలం కబ్జా..అక్రమ నిర్మాణం

## రీసర్వేలో భూమి తగ్గించి నమోదు - ప్రజావినతుల్లో బాధితుల ఫిర్యాదు - అర్జీలు స్వీకరించిన మంత్రి నిమ్మల

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రజావినతుల కార్యక్రమంలో జల వనరుల శాఖ నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ అర్జీలు స్వీకరించా రు. చిత్తూరు జిల్లా గంగవరం మండలం కల్లుపల్లి గ్రామానికి చెందిన గంగమ్మ సమస్యను వివరిస్తూ సర్వే నెం.268/15లో య.0.02 సెంట్ల స్థలాన్ని వైసీపీ మద్దతుదారులు గంగప్ప, కలగ టూరు వెంకటమ్మ, ప్రహ్లాద గత ప్రభుత్వంలో ఆక్రమించుకున్నా రని ఫిర్యాదు చేశారు. ఆ స్థలంలో ఇళ్లు నిర్మించేందుకు ప్రయ త్నించి గోడలను సైతం కట్టారని, వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.




### భూమి రీసర్వేలో లోపాలు

తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం ముల్లవలం గ్రామా నికి చెందిన శ్రీనివాసరావు గ్రీవెన్స్‌లో అర్జీ విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలోని సర్వే నెం.259-18, 259-28 సర్వే నెంబర్లలో తనతో పాటు ప్రవీణ్, ప్రణీత్‌లకు 9.20 సెంట్లు భూమి రికార్డుల ప్రకారం స్పష్టంగా ఉంది. అయితే గత ప్రభుత్వం నిర్వహించిన రీ-సర్వే సమయంలో హద్దులు కొలవకుండా తప్పుగా కొలవడం వల్ల తమ అసలు భూమిలో 22 సెంట్లు తక్కువగా నమోదు చేశారు తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### స్థల ఆక్రమణ యత్నం

పల్నాడు జిల్లా దాచేపల్లికి చెందిన లక్ష్మి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో 3 1/2 సెంట్ల స్థలం ఉంది. అందులో సగం స్థలంలో ఇల్లు నిర్మించుకుని మిగతా స్థలంలో ప్రహరీ కట్టుకుని ఖాళీ స్థలం ఉంచాను. తమ ఇంటి ఎదురుగా ఉంటే కొండారెడ్డి అనే వ్యక్తి ఆ ఖాళీ స్థలం తను గతంలో కొన్నాను అని తప్పుడు పత్రాలు పుట్టించి ఆ స్థలం తమది అని దౌర్జన్యం చేస్తున్నాడు. సమస్యను పరిష్కరించాలని కోరారు.

### డ్వాక్రా రుణం కావాలంటే లంచం ఇవ్వాలట

అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం కొండల అగ్రహా రం గ్రామానికి చెందిన నూకరత్నం గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో డ్వాక్రా ఈవో తమ ఇంటికి వచ్చి రూ.20 వేలు లంచం అడిగింది. ఎందుకంటే డ్వాక్రా లోన్ కావాలంటే కట్టాల్సిందే అని..లేకుంటే గ్రూపు నుంచి తొలగిస్తామని చెప్పింది. లంచం ఎందుకు ఇవ్వాలని అడుగుగా తమ కక్ష కట్టి మిగతా గ్రూపులో సభ్యులను రెచ్చగొట్టి దొంగచాటుగా తొలగించింది. ఈ విషయంపై పీజీఆర్‌లో ఫిర్యాదు చేయగా..ఫిర్యాదును వెనక్కి తీసుకోకపోతే కొడతానని బెదిరిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకు ని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

### మఠంబావి కబ్జా

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన వెంకట సూర్యారావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ పట్టణంలో వాసవి కన్యాకపరమేశ్వరీ దేవాలయం ఉంది. ఆ దేవాలయానికి ఎదురుగా డోర్ నెం.13-91 పక్కన దేవాలయానికి సంబంధించిన ప్రభుత్వం వారి బావి ఉంది.. దానిని మఠంబావిగా పిలుస్తారు. ఆ బావిని ఒక వ్యక్తి అక్రమంగా గోడలు కట్టి తలుపులు పెట్టి కబ్జా చేసుకు న్నాడు. ప్రభుత్వ రికార్డుల్లో ఈ బావి స్పష్టంగా ప్రభుత్వ ఆస్తిగా ఉంది. వారిపై చర్యలు తీసుకుని అక్రమ కబ్జా తొలగించి బావి స్థలాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని కోరాడు.

# ముగిసిన ఎంపీపీల శిక్షణ తరగతులు

మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల ఎంపీపీ శిక్షణ తరగతులు మంగళవారంతో ముగిశాయి. సూపర్‌సిక్స్, కార్యకర్తలకు పార్టీ అందించే బీమా, సాధికా రత, సోషల్ మీడియా వినియోగం, టెక్నాలజీ, మై టీడీపీ యాప్ వినియోగం తదితర అంశాలపై ఎమ్మెల్యేలు కూన రవికుమార్, సోమిరెడ్డి చం ద్రమోహన్‌రెడ్డి, మాధవిరెడ్డి, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ, ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ కుప్పం రాజశేఖర్, తేజస్విని, కనకమేడల వీరా శిక్షణ ఇచ్చారు. రెండో సెషన్‌లో వైసీపీ చేసే తప్పుడు ప్రచారాలు వాటిపై నాయకులు అప్రమత్తత అనే అంశంపై టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జోత్స్న మండల స్థాయి నాయకులకు అవగాహన కల్పించారు. రెండు రోజుల నాయకత్వ శిక్షణ తరగతుల్లో మంత్రులు, మాజీ మంత్రు లు, పొలిట్‌బ్యూరో సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జాతీయ అధికార ప్రతినిధులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు మాట్లాడు తూ శిక్షణకు వచ్చిన వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొం దించి క్యాడర్ నుంచి లీడర్‌గా ఎదిగేందుకు అవకాశాలు కల్పిం చాలని, ప్రభుత్వ సంక్షేమ- అభివృద్ధి కార్యక్రమాలను అర్థం చేసుకుని ప్రజలకు వివరించి నిరంతరం ప్రజల్లో ఉండి విశ్వసనీ యత పొందేలా కార్యకర్తలు, నాయకులు మరింత ఉత్సాహంతో పనిచేసి సుదీర్ఘకాలం పార్టీ అధికారంలో కొనసాగేలా చూడటమే ఈ శిక్షణ తరగతుల ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు సమస్యల పరిష్కారానికి..

# కంట్రోల్ రూమ్, 1967 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్

**- పరిశీలించిన మంత్రి నాదెండ్ల మనోహర్**

**- ఇప్పటి వరకు 11.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**



విజయవాడ (చైతన్యరథం): ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 1,77,934 మంది రైతుల నుంచి 11,93,743 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కూటమి ప్రభుత్వం కొనుగోలు చేసి, రైతుల బ్యాంకు ఖాతాల్లో ఇప్పటి వరకు రూ.2,830 కోట్లు జమ చేసినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. రైతులు ధాన్యం విక్రయ ప్రక్రియలో ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు విజయవాడ కానూరు సివిల్ సప్లయిస్ భవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు.

### 1967 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ అందుబాటులోకి

ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ఏ సమస్య వచ్చినా వెంటనే తెలియజేయడానికి 1967 టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామన్నారు. ఈ నంబర్ సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు.

రైతులు ధాన్యం రిజిస్ట్రేషన్ సమస్యలు, టోకెన్ రావడంలో ఆలస్యం, ఆర్ఎస్కే/మిల్లులో తూకం సమస్యలు, ఎఫ్‌టీఓ పెండింగ్, రవాణా లేదా గోనె సంచుల కొరత, ఏదైనా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు ఆగిపోవడం.. తదితర సమస్యలపై 1967 కి కాల్ చేయవచ్చు అన్నారు.

కాల్ చేసే ముందు రైతులు ఈ వివరాలు సిద్ధం చేసుకోవాలి:

**ఆధార్ నెంబర్, రిజిస్ట్రేషన్ నెంబర్, టోకెన్ నెంబర్, గ్రామం పేరు, ఆర్ఎస్కే వివరాలు**

కంట్రోల్ రూమ్‌లో ఫిర్యాదును నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపిస్తారు. సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యేవరకు అధికారులు ఫాలోఅప్ చేస్తారని మంత్రి నాదెండ్ల తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లయిస్ అధికారులు మండలాల వారీగా రైతులు, రైస్ మిల్లర్లు, ఆర్ఎస్కే నిర్వాహకులను ఫోన్ ద్వారా సంప్రదించి ధాన్యం కొనుగోలు సమస్యలను తెలుసుకుని తక్షణ సూచనలు అందిస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయిస్ డైరెక్టర్ ఆర్ గోవిందరావు, అడ్మిన్ మేనేజర్ జీ శిరీష, కంట్రోల్ రూమ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మెగా పీటీఎం... విద్యా విప్లవానికి శంఖారావం

**- జగన్ హయాంలో ప్రభుత్వ బడులు నిర్వీర్యం**

**- మంత్రి లోకేష్ నేతృత్వంలో విద్యలో వెలుగులు**

**- స్వర్ణాంధ్ర విజన్ -2047 లక్ష్యంగా విద్యారంగం అభివృద్ధి**

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**



అమరావతి (చైతన్యరథం): సమాజ భాగస్వా మ్యంతోనే విద్యారంగం అభివృద్ధి సాధిస్తుందని దృఢంగా నమ్మే దార్శనిక నాయకత్వం ఆధ్వర్యంలో, టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యా సంస్కరణల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు. అమరావతిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడలేని విధంగా రాష్ట్ర చరిత్రలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఒకే వేదికపై ఆత్మీ యంగా కలిపే "పాఠశాల పండుగ" కార్యక్రమం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (మెగా పీటీఎం) రాష్ట్ర విద్యా వ్యవస్థలో కొత్త ఒరవడిని సృష్టిస్తోందన్నారు. తల్లిదం డ్రులను పాఠశాలలకు దగ్గర చేసి, విద్యార్థుల అభ్యాస ప్రయాణంలో సమష్టి జవాబుదారీతనాన్ని పెంపొందిం చడానికి పీటీఎం ఒక బలమైన వేదికగా రూపొందిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి పనిచేసే సంస్కృతిని స్థాపించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. గతంలో నిర్వహించిన మెగా పీటీఎం 1.0, 2.0 కార్యక్రమాలు ఎంతగానో విజయవంతమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో కూడా స్థానం సంపా దించిందని ఆయన తెలిపారు. వాటికి కొనసాగింపుగా ఇప్పుడు మెగా పీటీఎం 3.0ను మరింత ప్రభావవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం విస్తృత ప్రణాళికలు సిద్ధం చేసిందని ఆయన తెలిపారు.

### విద్యారంగం బలోపేతం

కూటమి పాలనలో రాష్ట్రంలో విద్యారంగం కొత్త వెలుగులు సంతరించుకుంటోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్య విధానాలతో బలహీనపడిన విద్య వ్యవస్థను బలోపేతం చేయటానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పాఠశాలను మొదటి మెట్టుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నారన్నారు. పాఠశాలల రూపురేఖలు మార్చేస్తామని ప్రగల్భాలు పలికిన జగన్ సర్కార్.. బడుల అభివృద్ధి సంగతి అటుంచితే ఐదేళ్లలో లక్షల మంది విద్యార్థులను ప్రభుత్వ బడులకు దూరం చేసిందని మండిపడ్డారు. రాష్ట్రాన్ని దేశంలో 19వ స్థానానికి దిగజార్చిందని విమర్శించారు. ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా జరపలేదని, టీచర్లకు ఒక్క నెల కూడా జీతాలు సరిగా ఇవ్వలేదన్నారు. నేడు మంత్రి లోకేష్ నేతృత్వంలో మళ్లీ విద్యారంగం వెలుగులు విరజిమ్ముతోందన్నారు. ప్రపంచానికి అవసరమైన ఉత్తమ నైపుణ్యాలు కలిగిన మానవ వనరులుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కేజీ నుండి పీజీ వరకు కరిక్యులంలో మార్పులు తెచ్చారన్నారు. పేదరికం కారణంగా ఎవరూ చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఇంట్లో ఎంతమంది పిల్లల్ని చదువుకుంటుంటే.. అంతమందికీ రూ. 13 వేల చొప్పున అర్హులైన 62.27 లక్షల మంది పాఠశాల విద్యార్థుల తల్లుల ఖాతాల్లో దాదాపు పదివేల కోట్ల రూపాయలను ప్రభుత్వం జమ చేసిందన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద పాఠశాలల్లో పిల్లలకు నాణ్యమైన భోజనం అందజేస్తున్నారన్నారు. బడులు తెరిచే నాటికే 35,94,774 మంది విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు అందజేశారని, మెగా డీఎస్సీ ద్వారా 16, 347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేసి యువ ఉపాధ్యాయులతో విద్యాశాఖను బలోపేతం చేశారన్నారు. నైతిక విలువలు పెంపొందించేలా, మహిళలు గౌరవించేలా పాఠ్యాంశాలు రూపొందించారన్నారు. ప్రతి శనివారం నైతిక విలువల బోధన, ఆటపాటలతో పిల్లల మానసిక వికాసానికి తోడ్పాటు అందిస్తూ "నో బ్యాగ్ డే" అమలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం అస్తవ్యస్త విధానాల కారణంగా బలహీనమైన విద్యారంగాన్ని పునరుద్ధరించేందుకు తమ కూటమి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలు రూపొందించి, ఆ మేరకు చర్యలు చేపట్టిందన్నారు. స్వర్ణాంధ్ర విజన్- 2047 లక్ష్యంగా విద్య రంగాన్ని ఆధునికంగా మార్చుతూ యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తుందని పాతర్ల రమేష్ వివరించారు.

## ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం విషయంలో రాజీపడదు

- ప్రతి కుటుంబం సురక్షితంగా ఉండాలనేది లక్ష్యం
- తాళ్లవలసలో అతిసార బాధిత కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలంలోని తాళ్లవలస గ్రామంలో వెలుగులోకి వచ్చిన డయేరియా బాధిత కుటుంబాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్వయంగా పరామర్శించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణ నీటి సరఫరా అధికారులు,ఇతర శాఖల అధికారులు గ్రామానికి చేరుకుని అక్కడి పరిస్థితిని సమగ్రంగా పరిశీలించిన ఆయన, ప్రజలకు భరోసానిస్తూ అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ఈసందర్భంగా అధికారులకు పలుసూచనలు జారీచేశారు. తక్షణమే డయేరియాకు గల కారణాలను ఖచ్చితంగా నిర్ధారించాలని, వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. గ్రామంలో తాగునీటి నాణ్యతను శాస్త్రీయంగా విశ్లేషించాలని, విశాఖపట్నం పంపాలని సూచించారు. సమీప గ్రామాల పరిస్థితిపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రతి కుటుంబానికీ సురక్షిత తాగునీరు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులను పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. వృద్ధుడు మృతికి గల కారణాలు కుటుంబ సభ్యులకు అడిగి తెలుసుకున్నారు.గ్రామ ప్రజలతో ప్రత్యేక సమావేశ మయ్యారు.సమస్యలు నిన్ను మంత్రి తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం విషయంలో రాజీపడదు. ప్రతి కుటుంబం సురక్షితంగా ఉండేలా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తున్నాయి" అని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 8 మంది ఆరోగ్యంగా ఉన్నారని వెల్లడి. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచించారు. టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, గ్రామీణ నీటి సరఫరా విభాగం, వైద్య ఆరోగ్య శాఖ, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన మంత్రి పయ్యావుల



ఉరవకొండ (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బార్లో ఆయన ప్రజల నుంచి స్వయంగా వినతి పత్రాలను స్వీకరించారు. వాటిని ఆన్లైన్లో నమోదు చేయించి వెంటనే పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# రాజవొమ్మంగిలో వైసీపీకి బిగ్ షాక్

- టీడీపీలోకి "క్యూ" కడుతున్న వైసీపీ నేతలు, కార్యకర్తలు
- పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడే వాళ్లకు సాదరస్వాగతం : మిరియాల



రంపచోడవరం (చైతన్యరథం) :నియోజకవర్గంలో వైసీపీలో నుండి పలువురు ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి ఆధ్వర్యంలో తెదేపాతీర్థం పుచ్చుకున్నారు.మండలంలోని చెరుకుంపాలెంలో పార్టీ నియోజకవర్గం పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, APIIC డైరెక్టర్ మరియు మండల పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు సౌజన్యంలో మంగళవారం పార్టీలో చేరిన వారి విషయమై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలన, రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న సంస్కరణలు చాలా ఉపయోగ కరంగా ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమాల్లో కూటమి సర్కార్ పరుగులు పెట్టిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్న విధానానికి ఆకర్షితులై పలువురు వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యం



సాలూరు (చైతన్యరథం): డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యమని సాలూరు గ్రామీణ ఎస్సై నరసింహారావు అన్నారు. మంగళవారం సాలూరు మండలం మామిడిపల్లి గ్రామంలో మాదకద్రవ్యాలను నిర్మూలించాలంటూ భారీ ర్యాలీ చేపట్టారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం సైకిల్ ర్యాలీ చేస్తున్న సోదరులకు స్వాగతం పలుకుతూ ఈ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం సంబర కూడలిలో ప్రతిజ్ఞ చేశారు. మామిడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. గ్రామ పెద్దలు, టీడీపీ నాయకులు, అంగన్వాడీలు, పోలీసులు, విద్యార్థులు, వైద్యులు, వైద్య సిబ్బంది భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు.

## వంద శాతం గెలుపే లక్ష్యం కావాలి : మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



సాలూరు (చైతన్యరథం): క్రమశిక్షణతో, అంకితభావంతో, పట్టుదలతో, నిబద్ధతతో, అహర్నిశలూ పనిచేసి పార్టీని గెలిపించిన కార్యకర్తలు... రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా అన్ని గ్రామాల్లో వంద శాతం పసుపు జెండా మరోసారి ఎగురవేయాలని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ లేకపోతే మనకు గుర్తింపు, గౌరవం లేదు.. కాబట్టి పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమం తప్పకుండా విజయవంతం చేయాలన్నారు. ప్రతీ ఒకటోవ తేదీన ఇంటింటికి వెళ్లి కార్యకర్తలు, నాయకులు పింఛన్లు పంపిణీ చేయాలని, గ్రామాల్లో ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకోవాలన్నారు. మంగళవారం నియోజకవర్గ సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ అధ్యక్షులతో క్లస్టర్, యూనిట్ ఇంఛార్జులు కలిసి గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. వారంలో రెండు రోజులు నాయకులు గ్రామాల్లో పర్యటించాలని, ప్రజల మనస్సులు గెలుచుకున్నవారే నిజమైన నాయకులు.. వారే విజేతలు అవుతారని, వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలు అనుభవించిన కష్టాలను అందరికీ గుర్తుచేయాలన్నారు. పెన్షన్లు పెంచి, ఇంత పెద్ద స్థాయిలో ఇవ్వడం మన ఆంధ్రప్రదేశ్‌లోనే గాని దేశంలో ఎక్కడా లేదు.. అని ప్రజలకు వివరించాలన్నారు. మై టీడీపీ యాప్‌ను నాయకులు, కార్యకర్తలు ఉపయోగించాలన్నారు. సాలూరు నియోజకవర్గంలో రూ.20 కోట్లతో 40 ఆరోగ్య సబ్ సెంటర్లు మంజూరు చేయడం జరిగిందని, మనం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఈనెల 5వ తేదీన నిర్వహించబోతున్న మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌కు తప్పనిసరిగా వారివారి గ్రామాల్లోని పాఠశాలల్లో పాల్గొని విద్యార్థుల సమస్యలపై దృష్టిసారించాలన్నారు. ఈ సమావేశంలో మండల/టౌన్ పార్టీ ప్రెసిడెంట్లు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కొత్తవలస బిటి రహదారిని ప్రారంభించిన ప్రభుత్వ విప్ : తోయక



పార్వతీపురం (చైతన్యరథం): గుమ్మలక్ష్మీపురం మండలంలో రెల్ల గ్రామం నుండి యారన్నగూడ మీదుగా కొత్తవలస గ్రామం వరకు MGNREGS నిధులతో రూ.145.00 లక్షల ఖర్చుతో నిర్మించిన నూతన తారు రహదారిని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మంగళవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు రహదారి నిర్మాణం వల్ల రవాణా సౌకర్యాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ కడ్రక కళావతి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కడ్రక మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మండంగి భూషణ్ రావు, బిజెపి మండల కన్వీనర్ కడ్రక అప్పలస్వామి, నొండ్రుకోన సర్పంచ్ పత్తిక ముసురు, దుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, మాజీ ఎంపీపీ తాడంగి లక్ష్మణరావు, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, మాజీ సమితి అధ్యక్షురాలు వెంపటాపు భారతి, నాయకులు రామారావు, వెంకట్రావు, దామోదర్ రావు, శ్రీనివాసరావు, బుజ్జేశ్వరరావు, కొండలరావు, శాంతి కుమారి, రామకృష్ణ, రామారావు, రాజేష్, జమ్మయ్య, గుంజన్న, మనోహర్, హితీష్ కుమార్, మురళి, రాజు, సాంబమూర్తి, చిన్న, శాంత కుమార్, దాసు, ధర్మారావు, రాజు, అప్పలస్వామి, బాలు, డిఈ, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు డ్రైనేజీలు అభివృద్ధి చేయండి : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): గన్నవరం నియోజకవర్గంలోని పంచాయతీరాజ్ పరిధిలో ఉన్న రహదారులు, డ్రైనేజీలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చీఫ్ ఇంజనీర్ ను కోరారు. మంగళవారం సాయంత్రం పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీర్ కోటంక విజయకుమారి గన్నవరంలోని కార్యాలయంలో ఎమ్మెల్యే వెంకట్రావును కలిసి నియోజకవర్గంలోని రహదారుల అభివృద్ధిపై చర్చించారు. నియోజకవర్గంలో గుంటలు పడిన రహదారులను తక్షణమే మరమ్మతులు చేయటం లేదా పునర్నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామాల్లో డ్రైనేజీ పనులు చేపట్టి మురుగునీరు సక్రమంగా పారుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిధులు కొరత ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సంబంధిత మంత్రితో మాట్లాడి నిధులు మంజూరు అయ్యేందుకు కృషి చేస్తానని యార్లగడ్డ చెప్పారు.

# ఎన్టీఆర్ జిల్లాలో ఎమ్.ఎస్.ఎమ్.ఈ యూనిట్ల ఏర్పాటుకు ఎంపీ కేశినేని శివనాథ్ కృషి

**●జగ్గయ్యపేటలో ఎమ్.ఎస్.ఎమ్.ఈలకు భూకేటాయింపుపై మంత్రి నారా లోకేష్ సహకారం కోరిన ఎంపీ**



ఢిల్లీ / విజయవాడ (చైతన్యరథం): జగ్గయ్యపేట ఎమ్.ఎస్.ఎమ్.ఈ భూ కేటాయింపు విషయంలో సహకారం అందించి, ఎన్టీఆర్ జిల్లాను ఎమ్.ఎస్.ఎమ్.ఈ పరిశ్రమల ప్రధాన హబ్‌గా తీర్చిదిద్దే అభివృద్ధి కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంగళవారం పార్లమెంటలోని టీడీపీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయానికి విచ్చేసిన మంత్రి నారా లోకేష్‌కు ఎంపీ కేశినేని శివనాథ్ వినతి పత్రం అందించి వివరాలు తెలియజేశారు. జగ్గయ్యపేటలో ప్రతిపాదించిన ఎమ్.ఎస్.ఎమ్.ఈ పార్క్ ప్రాజెక్ట్‌కి సంబంధించి దాదాపు 826 ఎకరాల్లో పలు విభాగాల్లో 198 ఎమ్.ఎస్.ఎమ్.ఈ యూనిట్ల స్థాపనకు రూ.2,872 కోట్ల పెట్టుబడితో, సుమారు 57 వేల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ముందుకొచ్చిందని తెలియజేశారు. దీనివల్ల స్థానిక యువతకు అవకాశాలు పెరగడంతో పాటు, సమగ్ర, స్థిర ఆర్థిక వృద్ధికి దోహదపడే పారిశ్రామిక పర్యావరణం ఏర్పడనుందన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, ఎమ్.ఎస్.ఎమ్.ఈ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి అనేక సమావేశాలు నిర్వహించిన అనంతరం ఎమ్.ఎస్.ఎమ్.ఈ ప్రాజెక్టు కోసం అనుకూలమైన 826 ఎకరాల స్థలాన్ని గుర్తించటం జరిగిందని తెలియజేశారు. అసోసియేషన్ సిద్దంగా ఉండటం, జిల్లా అధికారుల సహకారంతో ఈ ప్రాజెక్టు ప్రారంభ దశలు పూర్తి చేసుకుని కీలక దశకు చేరుకున్నాయని వివరించి...ఈ ప్రాజెక్ట్ ప్రాధాన్యతను దృష్టిలో వుంచుకుని సహకారం అందించాలని మంత్రి నారా లోకేష్‌ను కోరటం జరిగింది. ఎంపీ కేశినేని శివనాథ్ అభ్యర్ధనపై మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించటమే కాకుండా, తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

# దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాల 'బంగారు పాలన' పూర్తి చేసుకున్న సందర్భంగా వినుకొండ పట్టణంలో ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయం నందు శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు 40 ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు దివ్యాంగులకు స్వయంగా ట్రై సైకిళ్లను అందజేసి వారి ఆనందంలో పాలుపంచుకున్నారు. ఈ ట్రై సైకిళ్ల పంపిణీ ద్వారా దివ్యాంగులు తమ దైనందిన పనులను సులభంగా పూర్తి చేసుకుని, స్వయంసమృద్ధి సాధించడానికి వీలవుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్ర గ్రంధాలయ సంస్థ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు నాగ శీను రాయల్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాల వ్యవస్థతో రైతులకు నిర్ణయాత్మక భాగస్వామ్యం

**●సాగు నీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు "ఆళ్ళ"**

విజయవాడ (చైతన్యరథం): సాగునీటి వ్యవసాయానికి కేవలం సాంకేతిక నైపుణ్యం మాత్రమే చాలదని, సామాజిక పరిజ్ఞానం కూడా అవసరమని భావించిన రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి సంఘాల వ్యవస్థతో రైతులకు నిర్ణయాత్మక భాగస్వామ్యాన్ని కల్పించిందని సాగు నీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. మంగళవారం విజయవాడ జలవనరుల శాఖ ఆవరణలో రైతు శిక్షణ కేంద్రంలో ఉమ్మడి కృష్ణా జిల్లా నాగార్జున సాగర్ ఎడమ కాలువ పరిధిలోని సాగునీటి వినియోగ దారుల సంఘాలకు బాధ్యతలను పెంపొందించడం పై జలవనరుల శాఖ ఆధ్వర్యంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ యం.ఆర్. మొహిద్దిన్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... సాగునీటి సంఘాల అధ్యక్షులు పంట క్యాలెండర్లు, వారబంధీ అమలులో సహకరించడం, వివాదాల పరిష్కారం, నేల మరియు నీటి నాణ్యతను అంచనా వేయడం, "నీటి డిమాండ్ – సరఫరా" మధ్య ఉన్న అంతరాన్ని ప్రత్యామ్నాయ చర్యల ద్వారా తగ్గించడం, ఉపరితల జలాలు, భూగర్భ జలాల సమన్వయ వినియోగం ద్వారా సమాన మరియు సమర్థవంతమైన పంపిణీ చేయడానికి కృషి చేయాలని సూచించారు.

# పేదల సొంతింటి కలను నీరుగార్చిన పాపం వైసీపీదే

**●రంగుల పిచ్చితో పేదల నోట్లో మట్టిన ఘనుడు జగన్... మండిపడ్డ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం టిడ్కో గృహాల్ని నిరుపయోగంగా మార్చి లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం చేసిందని, గత పాలకులు రంగుల పిచ్చితో పేదల సొంతింటి కలను నీరుగార్చారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన పట్టణంలోని టిడ్కో గృహాల నిర్మాణం.. కేటాయింపు.. లబ్ధిదారులకు రుణ మంజూరు తదితర అంశాలపై సంబంధిత అధికారులు, బ్యాంకర్లు, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులతో మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించి, మీడియాతో మాట్లాడారు.

**ఫేజ్ -1లో ఇళ్లు మంజూరైన 520 మంది లబ్ధిదారులకు ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల ద్వారా రుణం..**

ఇళ్లు పొందిన లబ్ధిదారులకు జాతీయ బ్యాంకులు ఇప్పటికీ వివిధ కారణాలతో రుణాలు మంజూరు చేయలేదని, వారికి రుణాలు అందించేందుకు కొన్ని హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని ప్రత్తిపాటి చెప్పారు. ఈజీ హౌసింగ్ ఫైనాన్స్, ఐ.ఐ.ఎఫ్.ఎల్ ఫైనాన్స్ సంస్థలు టిడ్కో లబ్ధిదారులకు రుణాలి వ్వడానికి ముందుకొచ్చాయన్నారు. ఇళ్లను సద్వినియోగం చేసుకునేవారికి నిబంధనలు సడలించి లబ్ధిదారులకు న్యాయం చేస్తామని సదరు సంస్థల ప్రతినిధులు చెప్పారని ప్రత్తిపాటి తెలిపారు. ఫేజ్ -1 లో అర్హత పొందిన 520 మంది లబ్ధిదారులకు ఇళ్లు ఇవ్వాల్సి ఉందని, వారంతా ఒకేసారి పూర్తిసొమ్ము కట్టినా, లేదా బ్యాంకులు, ప్రైవేట్ సంస్థల రుణం తీసుకున్నా ఇళ్లు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులు పదిరోజుల్లో రుణాలు అందించేలా చూస్తామని హామీ ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు.

**టీడీపీ ప్రభుత్వం ఎలక్ట్రానిక్ పద్ధతిలో కేటాయించిన ఇళ్లను కూడా జగన్ రద్దుచేసి, పేదల ఆశలపై నీళ్లు చల్లాడు**

2014లో టీడీపీ ప్రభుత్వం పేదలకు సొంతిళ్లు అందించి వారి కలలను నిజం చేయాలనే గొప్పఆశయంతో కేంద్రప్రభుత్వ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా టిడ్కో గృహాల నిర్మాణం చేపట్టిందన్నారు. 80 నుంచి 90శాతం వరకు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి రాజకీయాలకు అతీతంగా.. ఎలక్ట్రానిక్ పద్ధతిలో డ్రా తీసి లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు అందచేయడం జరిగిందన్నారు. కానీ తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం కేటాయించిన ఇళ్లను కూడా రద్దుచేసి, లబ్ధిదారుల ఆశలపై నీళ్లు చల్లిందని, తామే సొంతంగా ఇళ్లు నిర్మించి ఇస్తామన్న వైసీపీనేతలు చివరకు పేదల్ని నమ్మించి మోసగించిందన్నారు.

**వచ్చే ఏప్రియల్ నాటికి 5,520 ఇళ్లల్లో గృహ ప్రవేశాలు చేయిస్తాం..**

వచ్చే ఉగాది నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలనే కృత నిశ్చయంతో కూటమిప్రభుత్వం ఉందన్న ప్రత్తిపాటి. ఆ క్రమంలో పట్టణంలో నిర్మించిన 5,520 ఇళ్లల్లో ఏప్రియల్ నాటికి గృహప్రవేశాలు జరిగేలా కార్యాచరణ చేపట్టామన్నారు. ఇళ్లు పొందిన లబ్ధిదారులు వాటిలో నివాసముండకపోతే.. వారు అర్హులైన ఇతరులకు వాటిని అప్పగించాలని ఆయన సూచించారు.

సమీక్ష సమావేశంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ రైతు బజార్‌ను తనిఖీ చేసిన మంత్రి నాదెండ్ల

**●కూరగాయల ధరలపై ఆరా... పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని ఆదేశాలు**

విజయవాడ (చైతన్యరథం): ప్రజలకు నాణ్యమైన, సహేతుక ధరలతో ఉత్పత్తులు అందేలా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఆహార, పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విజయవాడ పడమట రైతు బజార్ తనిఖీ చేసి, కూరగాయల ధరలను పరిశీలించారు. మంత్రి ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకున్నారు. అనంతపురం నుంచి సాధారణంగా వస్తున్న గింజ రకం చిక్కుడుకాయలు, గోరుచిక్కుడు, టమాటా వంటి కూరగాయలు అందుబాటులో లేవని వినియోగదారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి మాట్లాడుతూ... అన్ని రకాల కూరగాయలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి అని అధికారులకు ఆదేశించారు. బియ్యం మరియు ఇతర ధాన్యాలు నాణ్యతతో విక్రయించాలి అన్నారు. రైతు బజార్ మొత్తం, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలి సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి పర్యటనలో రైతు బజార్ అధికారి ఎం రమేష్ ఇతర అధికారులు ఉన్నారు.



# గుంటూరు పశ్చిమలో మహిళా గ్రీవెన్స్ డే



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మహిళా గ్రీవెన్స్ డే నిర్వహించారు. మహిళల నుండి అర్జీలు స్వీకరించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ప్రతి మంగళవారం మహిళా గ్రీవెన్స్ డే ద్వారా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా విని, సాధ్యమైనంత వేగంగా పరిష్కారం చూపడానికి కృషి చేస్తున్నాము. ఇప్పటికే అనేక మంది మహిళలు తమ సమస్యలకు పరిష్కారం పొంది సంతృప్తితో వెళ్తుండడం తనకు ఎంతో ఆనందంగా ఉంది" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మహిళలు ఈ గ్రీవెన్స్ డే ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. అదే విధంగా గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టటానికి ఇళ్ల పట్టాలు ఇచ్చినా, చాలా మంది మహిళలకు వాటికి సంబంధించిన స్థలాలు ఎక్కడున్నాయో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ఈ అస్తవ్యస్థ విధానం వల్ల నిజమైన అర్హులైన లబ్ధిదారులు ఇబ్బందులు పడ్డారు" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ప్రస్తుత ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాల పంపిణీని పూర్తి పారదర్శకంగా ఇవ్వటానికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

# పార్టీకి నేతలు, కార్యకర్తలు కీలకం: పి. నారాయణ

- డివిజన్లలో పార్టీ బాధ్యతలు చేపట్టిన నేతలకు దిశా నిర్దేశం చేసిన మంత్రి
- పార్టీ కోసం కష్టపడిన వారికి భవిష్యత్తు ఉంటుందని వెల్లడి
- ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన



నెల్లూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే వారికి భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని 28 డివిజన్లకు సంబంధించి నూతనంగా బాధ్యతలు చేపట్టిన నేతలతో మెడికల్ కాలేజ్‌లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం మంత్రి నారాయణ సమావేశం అయ్యారు. పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పనిచేయాలని వారిచేత సామూహిక ప్రమాణం చేయించారు. డివిజన్లలో పార్టీ బలోపేతంపై వారికి దిశా నిర్దేశం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. 2024 ఎన్నికల్లో 72 వేల 489 ఓట్ల మెజారిటీతో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. 2014 చేసిన అభివృద్ధికి ప్రతిఫలాన్ని ఇచ్చారని, అభివృద్ధిని కాంక్షించే అత్యధిక మెజారిటీని ప్రజలు ఇచ్చారన్నారు. సుమారు 3600 మంది కార్యకర్తలు ఎన్నికల్లో కష్టపడ్డారని.. ప్రజల ఆకాంక్షలు తీరుస్తూ కార్యకర్తలకు అండగా ఉంటామని మంత్రి భరోసా కల్పించారు.. ఎన్నికల్లో చెప్పినదానికంటే ఎక్కువగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కార్యకర్తల సంక్షేమానికి ఏడాదికి 10 కోట్ల రూపాయలు నా సొంత నిధులు ప్రకటించానని మరోసారి గుర్తు చేశారు. మాట ప్రకారం ఆర్థిక సాయం కోరిన కార్యకర్తలకు 25వేల రూపాయలు వంతున ఇస్తున్నానన్నారు.. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, యువ నేత లోకేష్ ఆదేశానుసారం పార్టీ బలోపేతానికి ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, తహసీన్, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులు, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, టీడీపీ నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డీ, కార్పొరేటర్లు, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకి ఆర్థిక సహాయం మంజూరు చేయండి...
## సీఎంకు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ విజ్ఞప్తి

అమరావతి /చిత్తూరు (చైతన్యరథం): మొంథా, దిత్వ తుపానుల ధాటికి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా భారీగా పంట నష్టం జరిగిందని, పంట నష్టాన్ని త్వరితగతిన చేపట్టి దెబ్బతిన్న పంటలకు ఆర్థిక సాయం చేయాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ మంగళవారం సీఎం చంద్రబాబునాయుడును కలిసి విజ్ఞప్తి చేశారు. ఇటీవల చిత్తూరు జిల్లాలో భారీ వర్షాలు కురిసి పంటలు చాలా వరకు దెబ్బతిని, రైతులు దిగాలు పడ్డారు. పూతలపట్టు నియోజకవర్గంలో పలు వంకలు, వాగులు తెగిపోయి తాత్కాలిక మరమ్మతులు చేయడం కాకుండా... శాశ్వతంగా బ్రిడ్జిలు నిర్మించాలని కోరారు. మరోవైపు జిల్లాలో అర్హులైన నిరుపేదలందరికీ ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు నిర్మించడానికి అనుమతులు ఒజారు చేయాలన్నారు. ఇంటి స్థలం లేని వారికి కొత్తగా ఇంటి స్థలం కేటాయించాలని విన్నవించారు. 2019- 24 మధ్య ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్‌లో పెండింగ్లో ఉన్న సబ్సిడీలను తక్షణం విడుదల చేయాలని



విజ్ఞప్తి చేశారు. తాను సూచించిన పలు సమస్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించారని టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ మీడియాకు వివరించారు.

# దశాబ్దాల కాలం నాటి చిరకాల స్వప్నం మార్కాపురం జిల్లా

- జనవరి 1 నుండి మార్కాపురం జిల్లాలో పరిపాలన విభాగాలన్నీ ప్రారంభం
- వెనుకబడిన గిద్దలూరుకు 2027 నాటికీ డివిజన్ హోదా
- రాబోయే తరాలకు భవిష్యత్తును అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



మార్కాపురం (చైతన్యరథం): పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల దశాబ్దాల కాలం నాటి చిరకాల స్వప్నం మార్కాపురం జిల్లా అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. మార్కాపురం జిల్లాను ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌లకు నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియచేస్తూ గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాఠశాల విద్యార్థులు వేలాదిమంది పాల్గొన్నారు. థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ హోరెత్తింది. ర్యాలీ అనంతరం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు ఎమ్మెల్యే పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నికల ప్రచారంలో భాగంగా "మార్కాపురం జిల్లా" గా ప్రకటిస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారమే నేడు జిల్లాను ప్రకటించటం కూటమి ప్రభుత్వ విశ్వసనీయతకు నిదర్శనమన్నారు. డిసెంబర్ 30 నాటికి అధికార యంత్రాంగం మార్కాపురం జిల్లాకు మార్పు చేసి, జనవరి 1 నుండి నూతన జిల్లా నుండే పరిపాలన కొనసాగుతుందన్నారు. పశ్చిమ ప్రాంత అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, 2027 నాటికి వెలుగొండ ప్రాజెక్ట్ ద్వారా లక్ష 20 వేల ఎకరాలకు సాగునీరు అందించటమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.. వెనుకబడిన గిద్దలూరును కూడా 2027 నాటికీ డివిజన్ చేస్తానని సీఎం హామీ ఇచ్చారన్నారు. రాబోయే భావితరాలకు భవిష్యత్తును అందించటమే లక్ష్యంగా తమ పాలన కొనసాగుతుందని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విద్యారంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టి విద్యార్థుల భవితకు కృషి చేస్తున్నారన్నారు.. మార్కాపురం జిల్లా సాధనలో గిద్దలూరు జేఏసీ నాయకుల కృషి అభినందనీయమని గతంలో వారు 51 రోజుల పాటు జిల్లా సాధన కోసం అహర్నిశలు పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా జేఏసీ నాయకులు, విద్యార్థులు, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, మాజీ సైనికులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి : ఎమ్మెల్యే ముక్కు



కనిగిరి (చైతన్యరథం) : ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజలు మన్ననలు పొందాలని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వైద్యులకు సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన ఆయన... ఆసుపత్రిలో నూతన ఎక్స్‌రే పరికరాన్ని వైద్యులతో కలిసి ప్రారంభించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోమలి కుమార్తె జన్మదిన సందర్భంగా కంగారు మదర్ కేర్ యూనిట్‌లో శిశువులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొని ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సౌకర్యాలు, ఇకపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ వెంకటసుబ్బయ్య, వైద్యాధికారులు తిరుపతి రెడ్డి, సునీత, సురేష్, సుప్రియ, స్రవంతి, ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు రహిమాన్, చెన్నా కోమలి దేవి, బుల్లా బాలబాబు, అక్బర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాద బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం : గూడూరి ఎరిక్షన్‌బాబు



యర్రగొండపాలెం (చైతన్యరథం): త్రిపురాంతకం మండలం కొత్త అన్న సముద్రం గ్రామంలో గత సోమవారం ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ ప్రమాదంలో మరణించిన పచ్చిగొర్ల విజయ్, వీర్నపాటి దేవయ్య కుటుంబాలను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. కూటమి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని ధైర్యం తెలిపారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివ గొట్టిపాటి రవికుమార్ మృతి చెందిన వారి కుటుంబాలతో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. మృతి చెందిన ఇరువురి కుటుంబాలకు త్వరలోనే రూ.5 లక్షల చొప్పున పరిహారం అందజేస్తామని మంత్రి ఇచ్చారు. అనంతరం గాయపడిన పచ్చిగొర్ల పిచ్చయ్య, యోహాన్, దావీదులను గూడూరి ఎరిక్షన్‌బాబు పరామర్శించారు. తన సొంత నిధుల నుంచి రూ.40,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, త్రిపురాంతకం ఎంఆర్ఓ, మండల అధ్యక్షులు మేకల వల రాజు తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



మంగళగిరి (చైతన్యరథం): గుంటూరు జిల్లాలోని మంగళగిరి మండలం పెద్దవడ్లపూడిలో మంత్రి నారా లోకేశ్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును టీడీపీ నాయకులు బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. పెద్దవడ్లపూడి గ్రామానికి చెందిన దాసరి ఫణి సుమంత్ కార్తిక్ చైతన్యకు రూ.43వేల విలువైన చెక్కును పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబం మంత్రి లోకేశ్, స్థానిక ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. చెక్కు అందజేసిన వారిలో మంగళగిరి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే బి.వి



ఎమ్మిగనూరు (చైతన్యరథం): పేద ప్రజల సంక్షేమం, అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వరరెడ్డి తెలిపారు. మంగళవారం పెసలదిన్నె గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వలు నిర్మించాలని స్థానికులు ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రబీ సీజన్‌లో ఆరుతడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వండి

- జిల్లా మంత్రులు ఎన్ఎండి. ఫరూక్, బీసీ. జనార్ధన్ రెడ్డి సూచన
- ఎస్సార్బీసీ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం



నంద్యాల (చైతన్యరథం): రబీ సీజన్‌లో వరి పంటలకు బదులుగా ఆరుతడి పంటలను వేసుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖా మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధ్యక్షతన నీటిపారుదల సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, కేసీ కెనాల్ చైర్పర్సన్ రామలింగారెడ్డి తెలుగు గంగ ప్రాజెక్టు చైర్మన్ సంజీవ కుమార్ రెడ్డి ఎస్ఆర్బిసి చైర్పర్సన్ కె.రాజశేఖర్ రెడ్డి, సాగునీటి సంఘాల నాయకులు, ఇరిగేషన్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రబీ పంటలకు సాగునీరు అందించే అంశంపై సుదీర్ఘంగా చర్చించిన పిదప వరి పంటలకు బదులుగా ఆరుతడి పంటలను వేసుకోవాలని సూచించారు. కేసీ కెనాల్, ఎస్సార్బీసీ, తెలుగు గంగ ఆయకట్టుల్లో ఎంతమేరకు నీరు విడుదల చేయాలి అనే అంశంపై ఇరిగేషన్ అధికారులతో సమగ్రంగా సమీక్షించామన్నారు. ఎస్సార్బీసీ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కేసీ కెనాల్ పరిధిలో తుంగభద్ర ప్రాజెక్ట్ గేట్లు కొత్తగా నిర్మించడంతో తాత్కాలిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అందువల్ల 120-150 కిలోమీటర్ల వరకు ఈ సీజన్‌లో నీటివిడుదల సాధ్యం కాదని ఎమ్మెల్యేలకు సూచించారు. రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ ఉద్దేశమని, ఏవైనా సమస్యలు తలెత్తితే రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తెలుగు గంగ ఆయకట్టు పరిధిలో మార్చి చివరి వరకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు.

**రైతు ప్రయోజనం కోసం విస్తృత కృషి : బీసీ జనార్ధన్‌రెడ్డి**

తుంగభద్ర ప్రాజెక్ట్ గేట్లు చాలా సంవత్సరాల క్రితం నిర్మించడంతో పూర్తిగా దెబ్బతిన్నాయని, ఆ కారణంగా కర్ణాటక -ఏపీ ప్రభుత్వాల సమన్వయంతో కొత్తగా గేట్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఏ ప్రాజెక్ట్ మరమ్మత్తుల సమయంలోనైనా కొంతకాలం ఇబ్బందులు తలెత్తడం సహజమని, ఈ పరిస్థితిని రైతు సంఘాల నాయకులు అర్థం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మరింత పెద్ద సమస్యలు రాకుండా ఉండేందుకు తుంగభద్ర బోర్డు అత్యవసరంగా మరమ్మతులు చేపట్టాల్సి వచ్చిందని మంత్రి చెప్పారు. ఇలాంటి సందర్భాల్లో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిపై పూర్తి సహకారం అందిస్తున్నదని తెలిపారు. రివర్స్ పంపింగ్ వంటి ప్రత్యామ్నాయ పద్ధతులపై ప్రభుత్వం పరిశీలన చేస్తుందని, ఈ మేరకు ఉన్నతస్థాయిలో చర్చిస్తామని మంత్రులు పేర్కొన్నారు. రైతు ప్రయోజనం కోసం అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్నీ వినియోగిస్తామని స్పష్టం చేశారు. గతంలో రైతులకు నీటి సంఘాల సమావేశాలకు ఆహ్వానం ఇచ్చే పరిస్థితి కూడా లేకపోయినా, నేడు ప్రభుత్వమే రైతులను ఆహ్వానించి వారి సూచనలు స్వీకరిస్తున్నదని తెలిపారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్న సిద్ధాంతంతో ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రులు స్పష్టం చేశారు.

**ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ మాట్లాడుతూ...** ఈ వర్షకాలంలో మంచి వర్షపాతం నమోదవడంతో రబీ కాలానికి నీరు అందుబాటులో ఉండటం రైతుల్లో ఆనందం కలిగించిందని, అందుకుగాను చివరి ఆయకట్టు వరకు నీటివిడుదల చేయాలని కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లాలో ప్రస్తుతం 16 టీఎంసీలు నీరు అందుబాటులో ఉన్నాయని, అదనంగా 5 టీఎంసీలు విడుదల చేసే అవకాశం లభిస్తే చివరి ఆయకట్టు వరకు నీరు అందించవచ్చని తెలిపారు.

**శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ...** సిద్ధాపురం చెరువు ద్వారా 23 వేల ఎకరాలకు నీరు అందించేలా చర్యలు ప్రారంభించినప్పటికీ, ప్రస్తుతం కేవలం 10 వేల ఎకరాలకే నీరు చేరుతున్నదని, మిగిలిన 13 వేల ఎకరాలకు కూడా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత మాట్లాడుతూ...** ఎస్సార్బీసీ వల్ల పాణ్యం మండలం, కొండజూటూరు గ్రామాల్లో పంటలు మునిగిన రైతులను ఆదుకోవడం కోసం 88 లక్షల ప్రతిపాదనలు ప్రభుత్వం పంపించామని, అలాగే తోగరచేడు గ్రామ రైతు నష్టపరిహారం కోసం 84 లక్షల ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఖరీఫ్‌లో తుఫాను కారణంగా రైతులు భారీగా నష్టపోయారని, అందువల్ల ఏప్రిల్ 15 వరకు సాగునీరు ఇవ్వాలని ఆమె కోరారు.

**నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య మాట్లాడుతూ...** కేసీ కాలువ క్రింద ఉన్న రైతులకు నీరు ఇచ్చేందుకు కృషి చేయాలన్నారు.

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ...** రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నదని, వారికి గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నంద్యాల జిల్లా పరిధిలో ఖరీఫ్ సీజన్‌లో నీటిపారుదల, ఆరుతడి పంటల ప్రణాళిక ప్రకారం ఆయకట్టు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ... ఈ సీజన్ భారీగా వర్షాలు పడి రిజర్వాయర్లు నిండినప్పటికీ రబీ పంటలకు నీళ్లు ఇవ్వలేకపోతున్నామన్నారు.

# విమానాలు నడిపే స్థాయికి వెళ్తున్నాం.. ఇంకా మోసపోతామా?

- స్వయం సహాయక సంఘాల సభ్యులతో ఎమ్మెల్యే పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): ఆటోల దగ్గర నుంచి విమానాలు నడిపే వరకు మహిళలు ధైర్యంగా ముందుకు అడుగులు వేస్తున్నారని ఇలాంటి సమయంలో మనం మోసపోకూడదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో మన డబ్బులు - మన లెక్కలు సమావేశాన్ని నిర్వహించారు. అలాగే స్వయం సహాయక సంఘాలకు వివిధ పథకాల కింద వచ్చిన రుణాలకు సంబంధించి మెగా చెక్కును అందజేశారు. రాప్తాడు మండల వ్యాప్తంగా ఉన్న స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, డీఆర్డీఏ అధికారులు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి జండర్ రిసోర్స్ సెంటర్ ని ప్రారంభించారు. మండలంలో ఉన్న 639 సంఘాలకు గాను 3858 సభ్యులకు 32కోట్ల 47లక్షల 50వేల రూపాయలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమంలో భాగంగా జెండర్ కౌన్సిలింగ్ సెంటర్, మైక్రో ఎంటర్ప్రెన్యూర్ డెవలప్మెంట్, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్ వంటి అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇంతమంది మహిళలు ఇలా బయటకు వచ్చి ఇంత పెద్ద కార్యక్రమంలో పాల్గొంటున్నారంటే దానికి మొదట బీజం వేసింది ఆనాడు ఎన్టీఆర్, ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమేనన్నారు. ఒకప్పుడు మహిళా సంఘాలను చూసి చాలామంది నవ్వుకున్నారని... ఎగతాళి కూడా చేశారన్నారు. కానీ ఈరోజు వారే కుటుంబానికి ప్రధాన ఆధారంగా మారుతున్నారన్నారు. ఇంటి పట్టాల దగ్గర నుంచి ప్రభుత్వం నుంచి ఏ లబ్ధి జరిగినా... అది మహిళల పేరు మీదనే ఉంటుందన్నారు. దీనికి ప్రధానమైన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు మొదటి రోజుతో పోల్చుకుంటే ఈరోజు వరకు ఎంతో ప్రగతి సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట



సత్యసాయి జిల్లా (చైతన్యరథం): రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం అమడ గూరు మండలంలోని చినగానిపల్లి పంచాయతీలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి ఏటా రూ.20 వేలు మంజూరులో భాగంగా ఇప్పటికే రెండు విడుదలగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఒక్కొక్క రైతుకు రూ.14వేలు రైతు ఖాతాలో మంజూరు చేసినట్లు తెలిపారు. వైసిపి పాలనలో వ్యవసాయాన్ని పూర్తిగా సంక్షోభంలోకి తీసుకెళ్లారని గుర్తు చేశారు. రైతులను గత ప్రభుత్వం ఆదుకోకపోవడంతో అన్నదాతలు కన్నీరు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుపరిపాలనలో రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద రైతు ఖాతాలో డబ్బులు జమ చేయడంతో పాటు వ్యవసాయానికి డ్రిప్ , స్ప్రింకర్లు తోపాటు వ్యవసాయ పరికరాలను ప్రభుత్వం రాయితీతో అందించి రైతు పక్షపాతిగా ఈ ప్రభుత్వం నిలుస్తోందని తెలిపారు. అంతకుముందు ఆ మలిలిల గురు మండలంలోని మహమ్మదాబాద్ మహమ్మదాబాద్ కసముద్రం, సోలుకుంట్ల బలకవారిపల్లి ఆమడ గూరు,చినగానిపల్లి పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దృష్టికి తీసుకురావడంతో అక్కడే ఉన్న అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించారు. చినగానపల్లి పంచాయతీలోని సచివాలయంలో ఆయా పంచాయతీ అధికారులు మండల అధికారులతో ఆయా గ్రామాల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణం పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు ఆదేశించారు.

# డిసెంబర్ -14 వరకు పీఎం ఆవాస్ యోజన
## జియో ట్యాగింగ్‌కు అవకాశం

- ఏ ఒక్కరు నష్టపోకుండా టీడీపీ నాయకులు చొరవ తీసుకోవాలి
- ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ సూచన
- పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



ధర్మవరం (చైతన్యరథం): ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై 2.0) పథకం కింద జియో టాకింగ్ చేయని వారికి డిసెంబర్ 14 వరకు అవకాశం ఉందని.. దీనిని సద్వినియోగం చేసుకోవాలని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ సూచించారు. ఇదే అంశానికి సంబంధించి ధర్మవరం పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పీఎం ఆవాస్ యోజన కింద గృహ నిర్మాణానికి దరఖాస్తు చేసినవారికి, ఇంకా దరఖాస్తు చేయని అర్హులైన లబ్ధిదారులకు డిసెంబర్ 14 వరకు గడువు పొడిగించినట్లు శ్రీరామ్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు తమ పరిధిలోని సచివాలయాల్లో గృహ నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. హౌసింగ్ ఇంజినీరింగ్ సిబ్బంది ద్వారా తమ స్థలాల్లో జియో ట్యాగింగ్ చేయించుకోవడం తప్పనిసరి అన్నది ప్రజలకు అవగాహన కల్పించాలని నాయకులకు సూచించారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఇళ్లకు జియో ట్యాగింగ్ అన్నది తప్పనిసరిగా అవసరమని... జియో ట్యాగింగ్ చేయించుకోకపోతే లబ్ధిదారులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. వీటిపై నాయకులు, కార్యకర్తలు నేటి నుంచే ప్రజాక్షేత్రంలోకి వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. దరఖాస్తుకు ఎలాంటి పత్రాలు అవసరం అలాగే జియో ట్యాగింగ్‌కు ఏమి ఉండాలన్నది వారికి తెలియజేయాలన్నారు. సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకొని ప్రజలకు అవగాహన కల్పించి ఎవరు నష్టపోకుండా చూడాలని శ్రీరామ్ సూచించారు. 14వ తేదీ వరకు నాయకులు, కార్యకర్తలు ప్రజాక్షేత్రంలో ఉండి ఈ పథకంపై దృష్టి సారించాలని ఆదేశించారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన పరిటాల శ్రీరామ్**

ధర్మవరం నియోజకవర్గ పరిధిలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్సలు పొందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరిటాల శ్రీరామ్ అందజేశారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన 7మందికి రూ. 4.77 లక్షల రూపాయల విలువైన చెక్కులను పార్టీ కార్యాలయంలో అందజేశారు. లబ్ధిదారులు పరిటాల శ్రీరామ్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.





## ఇక రాజ్‌భవన్..లోక్ భవన్

### పీఎంవో సేవాతీర్థ్‌గా మార్పు..

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాజ్‌భవన్ పేరును లోక్ భవన్‌గా మార్చింది. రాజ్ భవన్‌తో పాటు పీఎంఓ పేరు కూడా మార్చింది. పీఎంఓ పేరును సేవా తీర్థ్‌గా మారుస్తూ నిర్ణయం తీసుకుంది.

## గగనతలాన్ని నిరాకరించ లేదు..

### పాక్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టిన భారత్



న్యూఢిల్లీ: శ్రీలంకకు మానవతా సాయాన్ని తీసుకువెళ్తున్న తమ విమానాన్ని భారత గగనతలం మీదుగా వెళ్లేందుకు అనుమతించడం లేదంటూ పాకిస్థాన్ చేస్తున్న ప్రచారాన్ని కేంద్ర విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. ఇది పూర్తి అసంబద్ధమైన ప్రకటన అని, ఇండియాకు వ్యతిరేకంగా తప్పుడు సమాచారం వ్యాప్తి చేసేందుకు పాక్ జరిపిన మరో ప్రయత్నమని పేర్కొంది. పాక్ నుంచి అభ్యర్థన అందిన 4 గంటల్లోనే అనుమతి ఇచ్చామని స్పష్టం చేసింది. మానవతాసాయంతో కూడిన విమానానికి భారత్ క్లియరెన్స్ ఇవ్వలేదంటూ పాక్ చేసిన ప్రకటనను ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మంగళవారంనాడు జరిపిన మీడియా సమావేశంలో తప్పుపట్టారు. 'పాకిస్థాన్ విదేశాంగ శాఖ చేసిన ప్రకటనలో నిజం లేదు. భారతకు వ్యతిరేకంగా జరుపుతున్న మరో తప్పుడు ప్రచారం ఇది' అని తెలిపారు. సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు తమ విమానానికి అనుమతి కోరుతూ ఇస్లామాబాద్‌లోని ఇస్లామాబాద్ ఇండియన్ హైకమిషన్‌కు అభ్యర్థన వచ్చిందని, మానవతా సాయం కావడంతో భారత ప్రభుత్వం అదే రోజు క్లియరెన్స్ ఇచ్చిందని ఎంఈఏ తెలిపింది. సాయంత్రం 5.30 గంటలకు అధికారంగా అనుమతి మంజూరు చేసినట్టు వెల్లడించింది. దిత్వా తుపాను కారణంగా శ్రీలంకలో భారీ ప్రాణనష్టం, ఆస్తినష్టం జరిగింది. 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు. శ్రీలంక ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని ప్రకటించి అంతర్జాతీయ సాయం కోసం అభ్యర్థన చేసింది. మొదటిగా స్పందించిన భారత ప్రభుత్వం 'ఆపరేషన్ సాగర్ సింధు' కింద భారీ ఎత్తున సహాయ సామగ్రిని పంపింది. శ్రీలంకను అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చింది.

## రూపాయి రికార్డు పతనం..

### సూచీలకు భారీ నష్టాలు

దాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ (రూ.90) రికార్డు కనిష్ఠానికి పడిపోవడం మదుపర్లను కలవరపెట్టింది. దీంతో సూచీలకు వరుసగా రెండో రోజు కూడా నష్టాలు తప్పలేదు. రోజంతా సూచీలు నష్టాల బాటలోనే సాగాయి. సోమవారం విదేశీ మదుపర్లు రూ.1, 171 కోట్ల విలువైన షేర్లను అమ్మేయడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తమయ్యారు. అలాగే ఆర్బీఐ వడ్డీ రేట్ల కోత ఇప్పట్లో ఉండదనే అంచనాలు, అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు, క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడం సూచీలను వెనక్కి లాగాయి. దీంతో ఈ రోజు సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలతో రోజును ముగించాయి. గత సెషన్ ముగింపు (85, 6416)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 300 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ నష్టాలు మరింత పెరిగాయి. నెగెటివ్ వార్తల కారణంగా చివర్లో అమ్మకాలు పెరగడంతో సెన్సెక్స్ భారీగా నష్టపోయింది. చివరకు సెన్సెక్స్ 503 పాయింట్ల నష్టంతో 85, 138 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 143 పాయింట్ల నష్టంతో 26, 032 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో ఆసియన్ పెయింట్స్, హిటాచీ ఎనర్జీ, మదర్సన్, వోడాఫోన్ ఐడియా, గ్లెన్‌మార్క్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. ఇండియన్ బ్యాంక్, నవమా హెల్త్‌కేర్, ఎన్‌బీసీసీ, జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, అదానీ ఎనర్జీ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 132 పాయింట్లు నష్టపోయింది. బ్యాంక్ నిఫ్టీ 407 పాయింట్లు కోల్పోయింది. దాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 89.87గా ఉంది.

## చెన్నైలో ఆగని వర్షం

చెన్నై: 'దిత్వా' తుఫాన్ తీరందాటకుండానే బలహీనపడుతుండటంతో నగరంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. దీంతో జనజీవనం స్తంభించింది. చెన్నై, పరిసర జిల్లాలు, తిరువళ్లూరు, చెంగల్పట్టు, కాంచీపురం జిల్లాల్లోని స్కూళ్లు, కాలేజీలకు మంగళవారం సెలవు ప్రకటించారు.

# ఎన్నికల సంస్కరణలపై చర్చకు సిద్ధం




- తేదీలు ఖరారు చేసిన స్పీకర్ ఓంబిర్లా

న్యూఢిల్లీ: పార్లమెంటు శీతాకాల సమావేశాల రెండోరోజైన మంగళవారం కూడా పార్లమెం టులో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ఎస్ఐఆర్)పై విస్తృత చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టడంతో తలెత్తిన ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై చర్చకు కేంద్రం అంగీకరించింది. అయితే ప్రత్యేకంగా 'సర్'పై కాకుండా ఎన్నికల సంస్కరణలు అనే విస్తృత అంశాన్ని సభ ముందు ఉంచనుంది. ఈ మేరకు స్పీకర్ ఓం బిర్లా మంగళవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో కేంద్రం, విపక్షాల మధ్య అవగాహన కుదిరింది. ఆ ప్రకారం డిసెంబరు 8న వందేమాతరంపై, 9న ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో చర్చ జరుగనున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. 'లోక్‌సభ స్పీకర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నందున దానిపై డిసెంబరు 8న మధ్యాహ్నం 12 గంటల నుంచి చర్చ జరపాలని సమావేశం నిర్ణయించింది. అలాగే డిసెంబర్ 9న మధ్యాహ్నం 12 గంటల నుంచి ఎన్నికల సంస్కరణలపై చర్చ మొదలవుతుంది' అని కిరణ్ రిజిజు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు.


**10 గంటల పాటు డిబేట్**

కాగా, అఖిలపక్ష సమావేశానంతరం మీడియాతో కాంగ్రెస్ విప్ కె.సురేష్ మాట్లాడుతూ ఎస్ఆర్ఐ అంశంపై చర్చించాలని విపక్షాలు కోరాయని, ఎస్ఐఆర్‌ను కూడా జతచేసి ఎన్నికల సంస్కరణలపై విస్తృత చర్చకు సమావేశం నిర్ణయించిందని తెలిపారు. సభలో 10 గంటల చొప్పున రెండు డిబేట్లకు సమయం కేటాయించారని, అవసరమైతే సమయం మరింత పొడిగించే అవకాశం ఉంటుందని చెప్పారు.

# పార్లమెంట్‌లో సంచార్ సాథీ రగడ

- దేశ ప్రజల గోప్యతపై దాడి: విపక్షాలు
- ఆ యాప్ తప్పనిసరి కాదు: కేంద్రమంత్రి




ఢిల్లీ: ఇకనుంచి దేశంలో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్లలో 'సంచార్ సాథీ' యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ (డిఫాల్ట్‌గా) చేయాలంటూ కేంద్రం ఇచ్చిన ఆదేశాలపై మంగళవారం పార్లమెంటు దద్దరిల్లింది. ఇది వ్యక్తిగత గోప్యతకు భంగమని, దీనిపై విస్తృత చర్చ జరపాలంటూ విపక్ష కాంగ్రెస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. ఈ అంశం హస్తినతోపాటు దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అయింది. పార్లమెంట్‌లో మంగళవారం ఈ అంశంపై తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. ప్రధానంగా కాంగ్రెస్, శివసేన, యూబీటీ/టీఎంసీ దీన్ని తీవ్రంగా విమర్శిస్తూ ఇది.. ప్రజల ప్రైవసీ ఉల్లంఘనే అంటూ సభా కార్యక్రమాలకు అడ్డుతగిలాయి. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. విపక్ష కాంగ్రెస్ దీని మీద వాయిదా తీర్మానం దాఖలు చేసి సంచార్ సాథీపై విస్తృత చర్చ కావాలని డిమాండ్ చేసింది. సంచార్ సాథీ యాప్.. ఫోన్ యూజర్ల కదలికలు, మెసేజెస్, కాల్స్ మానిటర్ చేస్తుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరన్ రిజిజు.. సంచార్ సాథీ యాప్‌పై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. సంచార్ సాథీ మీద చర్చకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని, కానీ ఎజెండా ప్రకారం సెషన్‌లో 14 బిల్లులపై ఫోకస్ పెడదామని సూచించారు.

**ఫోన్‌లో ఆ యాప్ తప్పనిసరేం కాదు..**

'సంచార్ సాథీ' యాప్‌పై కేంద్ర సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వివరణ ఇచ్చారు. వినియోగదారులు అక్కర్లేదనుకుంటే తమ స్మార్ట్ ఫోన్ల నుంచి యాప్‌ను డిలీట్ చేయవచ్చని చెప్పారు. ఇది ఐచ్ఛికమని అన్నారు. ప్రతిఒక్కరి కోసం ఈ యాప్‌ను ప్రవేశపెట్టడం తన డ్యూటీ అని, డివైస్‌లో యాప్ ఉంచుకోవాలా వద్దా అనేది వినియోగదారుని ఇష్టమని తెలిపారు. దేశంలో ఇక నుంచి విక్రయించే ప్రతి సెల్‌ఫోన్‌లో తప్పనిసరిగా 'సంచార్ సాథీ' యాప్ ముందుగానే ఇన్‌స్టాల్ చేయాలని ఫోన్ దిగుమతిదార్లు, తయారీదార్లను టెలికాం శాఖ ఆదేశించింది. 90 రోజుల్లోపు ఈ నిబంధనలను అమలు చేయాలని స్పష్టం చేసింది. ఇప్పటికే విక్రయించిన ఫోన్లలో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్స్ ద్వారా యాప్‌ను ఇన్‌స్టాల్ చేయాలని పేర్కొంది. ఈ దిశగా తీసుకున్న చర్యలకు సంబంధించిన కంప్లయెన్స్ నివేదికను 120 రోజుల్లోగా సమర్పించాలని తెలిపింది. ఈ యాప్ ఫోన్ యూజర్లకు స్పష్టంగా కనిపించేలా ఇన్‌స్టాల్ చేయాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం యాపిల్, సామ్‌సంగ్, గూగుల్, వివో, ఒప్పో, షియోమీ వంటి ప్రధాన కంపెనీలు ఇండియాలో హ్యాండ్‌సెట్లు తయారు చేస్తున్నారు. వీటికి తాజా ఆదేశాలు వర్తిస్తాయి. దీనిపై డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికామ్(డీవోటీ) స్పందిస్తూ ఈ యాప్ కేవలం సైబర్ సెక్యూరిటీకి ఉద్దేశించినది మాత్రమేనని, ఇందులో ప్రైవసీ ఉల్లంఘన లేదని, యూజర్ డాటాను రక్షిస్తుందని తెలిపింది.

# రోహింగ్యాలకు రెడ్ కార్పెట్ పరవాలా?

### హెబియస్ కార్పస్ పిటిషన్‌పై విచారణలో సుప్రీంకోర్టు సీరియస్




న్యూఢిల్లీ: ఐదుగురు రోహింగ్యాలు కస్టడీ నుంచి అదృశ్యమయ్యారంటూ దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు మంగళవారం కీలక వ్యాఖ్యలు చేసింది. అక్రమ వలసదారులకు దేశం 'రెడ్ కార్పెట్' పరవాలని మీ ఉద్దేశమా అని పిటిషనర్‌ను సూటిగా ప్రశ్నించింది. భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. 'మొదట మీరు సరిహద్దులను అక్రమంగా దాటారు. సొరంగం తవ్వో, కంచె దాటో దేశంలోకి అడుగుపెట్టారు. నేను ఇక్కడకు వచ్చినందున ఇక్కడి చట్టాలు అమలు చేయాలని అంటున్నారు. నాకు ఆహారం, ఆశ్రయం వంటివి హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. మా పిల్లలకు చదువుకునే హక్కు ఉందంటున్నారు. ఆ విధంగా మన చట్టాలను సాగదీయాలనుకుంటున్నారా' అని పిటిషనర్‌ను సీజేఐ నిలదీశారు. భారతదేశంలో కూడా పేదప్రజలు ఉన్నారని, వారు ఈ దేశ పౌరులని, వారికి నిర్దిష్ట ప్రయోజనాలు, సౌకర్యాలు అవసరం లేదనుకుంటున్నారా? వాళ్లపై ఎందుకు దృష్టి సారించరు? అని పిటిషనర్‌ను సీజేఐ ప్రశ్నించారు. శరణార్థికి చట్టబద్ధత లేనప్పుడు, ఎవరైనా చొరబాటుదారు లు అక్రమంగా దేశంలో చొరబడితే వారిని ఇక్కడ ఉంచాల్సిన బాధ్యత మన కుందా? అని వ్యాఖ్యానించారు. ఉత్తర భారతదేశంలో మనకు చాలా సున్నితమైన సరిహద్దు ఉందని, చొరబాటుదారులు చట్టవిరుద్ధంగా ప్రవేశిస్తే వారిని రెడ్ కార్పెట్ స్వాగతం ఇస్తామా అని సీజేఐ వ్యాఖ్యానించారు. కాగా, బాధిత పక్షాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించిన పుడు మినహా పిటిషన్‌ను అనుమతించరాదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పేర్కొన్నారు. దీంతో పెండింగ్‌లో ఉన్న ఈ తరహా పిటిషన్లతో సహా తాజా పిటిషన్‌పై విచారణను కోర్టు డిసెంబర్ 16వ తేదీకి వాయిదా వేసింది.



# వాణిజ్య అంతరాన్ని బ్యాలెన్స్ చేద్దాం

## భారత్ ఆందోళన తమకు తెలుసన్న రష్యా - దిగుమతులు గణనీయంగా పెంచుతామని హామీ

భారత్-రష్యా సంబంధాలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ కీలక ప్రకటన చేశారు. వాణిజ్య లోటు విషయంలో భారత ఆందోళనలు తమకు తెలుసని.. దాన్ని బ్యాలెన్స్ చేసేందుకు దిగుమతులను గణనీయంగా పెంచుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ఉగ్రవాదంపై కలిపి పోరాడేందుకు సిద్ధమని ప్రకటించారు. ద్వైపాక్షిక వాణిజ్యంపై ఇతర దేశాల ఒత్తిడిలేని వ్యాపార విధానాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో పుతిన్ భారత పర్యటనకు రానున్న విషయం తెలిసిందే. ఈ తరుణంలో రష్యానుంచి ఇలాంటి ప్రకటన వెలువడడం గమనార్హం. అమెరికా ఆంక్షలు విధించినప్పటికీ.. భారత్‌కు చమురు సరఫరా తగ్గకుండా చూసేందుకు రష్యా ప్రయత్నిస్తోందని పెస్కోవ్ స్పష్టం చేశారు. భౌగోళిక రాజకీయాలకు అతీతంగా పనిచేసే ఒక వాణిజ్య వ్యవస్థను అభివృద్ధి చేయాలని రష్యా కోరుకుంటున్నట్టు వెల్లడించారు. ఇరుదేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సహకరాన్ని మరింత విస్తరిస్తామన్నారు. ఉక్రెయిన్ సంక్షోభంపై అమెరికా మధ్యవర్తిత్వం 'చాలా ప్రభావవంతంగా ఉందని.. వారి ప్రయత్నాలు ఫలిస్తాయని' ఆశిస్తున్నామన్నారు. పుతిన్ రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు రానున్నారు. ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు 4, 5 తేదీల్లో పర్యటన ఖరారైంది. ఇరు దేశాల 23వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో వాణిజ్యం, రక్షణ తదితర అంశాలపై చర్చించనున్నారు. ఈ సందర్భంగా కొన్ని కీలక ఒప్పందాలూ కుదిరే అవకాశం ఉంది. భారత్‌పై అమెరికా సుంకాలు విధించిన నేపథ్యంలో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# షరతులకు ఒప్పుకుంటే.. నేనే తప్పుకుంటా!

### ట్రంప్‌తో ఫోన్‌కాల్‌లో వెనుజువెలా అధ్యక్షుడు





అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన చర్చల్లో.. తాను, తన కుటుంబం సహా దేశాన్ని వీడేందుకు సిద్ధంగా ఉన్నానని వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో పేర్కొన్నట్టు తెలుస్తోంది. అందుకు కొన్ని షరతులు విధించినట్టు సమాచారం. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. గత నెలలో ట్రంప్, మదురోలు 15 నిమిషాలకంటే తక్కువ సమయంపాటు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఆ సమయంలో తనకు, తన కుటుంబానికి ఆంక్షలనుంచి పూర్తి ఉపశమనం లభిస్తే.. తాను వెనెజువెలాను వీడేందుకు సిద్ధంగా ఉన్నానని మదురో తెలిపినట్టు సమాచారం. యూఎస్ విధించిన అన్ని ఆంక్షలను ఎత్తివేయడంతోపాటు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టునుంచి తాను ఎదుర్కొంటున్న కేసును మూసివేయడం వంటి వాటి గురించి ప్రస్తావించారు. దీంతోపాటు అవినీతి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించి 100మందికి పైగా వెనెజువెలా అధికారులపై విధించిన ఆంక్షలనుంచి యూఎస్ ఉపశమనం కల్పించాలని కూడా ఆయన కోరినట్టు సమాచారం. అయితే, మదురో షరతుల్లో చాలావాటిని ట్రంప్ తిరస్కరించినట్టు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. మదురో తన కుటుంబంతో సహా దేశాన్ని వీడేందుకు ట్రంప్ వారం గడువు విధించినట్టుగా తెలుస్తోంది. అయితే, అది శుక్రవారంతో ముగిసిన నేపథ్యంలో వెనెజువెలా భూభాగంలో ఆపరేషన్లకు ట్రంప్ ప్రకటన చేసినట్టు సమాచారం. ఇక, ఆదివారం మదురోతో ఫోన్‌లో మాట్లాడిన విషయాన్ని ట్రంప్ ధ్రువీకరించారు. అయితే, వారి మధ్య జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను మాత్రం బయట పెట్టలేదు.

**బానిసత్వంతో కూడిన శాంతి అవసరం లేదు..**

ఇదిలాఉండగా.. బానిసత్వంతో కూడిన శాంతిని తాము కోరుకోవడం లేదని నికోలస్ పేర్కొన్నారు. కారకాస్‌లో జరిగిన భారీ ర్యాలీలో మాట్లాడుతూ.. విదేశాలనుంచి వస్తోన్న ఒత్తిడికి, ఆధిపత్యానికి తమ దేశం లొంగదన్నారు. తాము శాంతిని కోరుకుంటున్నామని.. అది సమానత్వం, స్వేచ్ఛతో కూడి ఉండాలన్నారు. అంతేకానీ.. బానిసత్వంతో కూడిన శాంతి తమకు అక్కర్లేదన్నారు. కాగా.. వెనెజువెలా ముఠాలనుంచి మాదక ద్రవ్యాలు అమెరికాను ముంచెత్తుతున్నాయని ట్రంప్ మొదటినుంచి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే వెనెజువెలా భూభాగంపై యూఎస్ దళాల సైనిక కార్యకలాపాలను ట్రంప్ విస్తరించారు. దీనిపై మాట్లాడేందుకు అత్యున్నత జాతీయ భద్రతాధికారులతో సమావేశమయ్యేందుకు ట్రంప్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. వైట్‌హౌస్ కూడా దీన్ని ధ్రువీకరించింది. అయితే, సమావేశానికి గల కారణాలను వెల్లడించేందుకు నిరాకరించింది.



# కండోమ్స్‌పై పన్ను!

**- జననాల రేటు పెంచేందుకు చైనా యత్నం**

**- కొత్త దంపతులకు నగదు ప్రోత్సాహకాలు**

జనాభా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న చైనా జననాల రేటును పెంచేందుకు అనేక చర్యలు చేపడుతోంది. పిల్లలు కనడాన్ని ప్రోత్సహిస్తూ ఇప్పటికే అనేక పథకాలను అమలు చేస్తోంది. తాజాగా కండోమ్ సహా గర్భనిరోధక సాధనాలు, ఔషధాలపై పన్ను బాదుడుకు సిద్ధమైంది. జనాభా పెంపునకు సంబంధించి ఇలాంటి నిర్ణయం తీసుకోవడం గత మూడు దశాబ్దాల్లో ఇదే తొలిసారి కావడం గమనార్హం.

కొత్తగా సవరించిన విలువ ఆధారిత పన్ను చట్టం ప్రకారం.. గర్భనిరోధక సాధనాలు సహా పలు వస్తువులపై 13శాతం పన్ను విధించనున్నారు. కుటుంబ నియంత్రణ కఠినంగా అమలు చేసిన 1993నుంచి వీటిపై పన్ను మినహాయింపు కొనసాగుతోంది. తాజాగా దీనిని ఎత్తివేసేందుకు చైనా సిద్ధమైంది. వీటితోపాటు పిల్లల సంరక్షణ సేవలు (నర్సరీ నుంచి కిండర్‌గార్టెన్ వరకు), వృద్ధుల సంరక్షణ, వికలాంగుల సేవలు, వివాహ సంబంధిత సేవలపై పన్ను మినహాయింపు ఇవ్వనుంది. తద్వారా కాబోయే తల్లిదండ్రులకు పన్ను ఊరట కలిగించాలని చైనా ప్రభుత్వం ఉద్దేశంగా కనిపిస్తోంది. వచ్చే జనవరినుంచి ఈ మార్పులు అమల్లోకి రానున్నట్టు సమాచారం. వీటితోపాటు పిల్లల సంరక్షణకు నగదు ప్రోత్సాహకాలు అందించడం, పితృత్వ, ప్రసూతి సెలవులను పెంచడం, గర్భస్రావాలను తగ్గించడం వంటి చర్యలనూ చేపడుతోంది. వీటికి సంబంధించి మార్గదర్శకాలు జారీచేసినట్టు సమాచారం.

**పిల్లల పెంపకం ఆర్థిక భారంగా..**

పిల్లల పెంపకం అత్యంత ఖరీదైన దేశాల్లో చైనా ఒకటి. 18 ఏళ్ల వరకు పెంచేందుకు సరాసరి 76వేల డాలర్లు (రూ.68లక్షలు) ఖరవుతున్నట్టు అంచనా. దీంతో అనేక మంది చైనా దంపతులు పిల్లల్ని కనేందుకు వెనకాడుతున్నట్టు తెలుస్తోంది. యువతలో ఈ వైఖరిని తగ్గించేందుకు చైనా ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తోంది.

**హెచ్ఐవీపై ఆందోళన..**

ప్రపంచ వ్యాప్తంగా హెచ్ఐవీ కేసులు తగ్గుముఖం పడుతున్న వేళ.. పలు దేశాల్లో వీటి సంఖ్య పెరుగుతున్నట్టు నివేదికలు వెల్లడిస్తున్నాయి. చైనా సీడీసీ ప్రకారం గత ఇరవైఏళ్లతో పోలిస్తే ఇటీవల స్థానికంగా ఎయిడ్స్ కేసుల సంఖ్య పెరిగింది. ఇటువంటి తరుణంలో కండోమ్‌ల ధరలు పెంచడం ప్రతికూల ఫలితాలకు దారితీస్తుందనే వాదన స్థానిక సోషల్ మీడియాలో మొదలైంది. మరికొందరు మాత్రం దీనికి భిన్నంగా స్పందిస్తున్నారు. దశాబ్దాలపాటు వన్ చైల్డ్ పాలసీని అనుసరించిన చైనాలో వృద్ధ జనాభా వేగంగా పెరుగుతున్న విషయం తెలిసిందే. గత మూడేళ్లుగా జననాల రేటు గణనీయంగా తగ్గింది. దశాబ్దం క్రితం.. ఏడాదిలో 1.88 కోట్ల జననాలు నమోదు కాగా గతేడాది ఇది సగానికి పడిపోయి 95.4 లక్షలుగా నమోదైంది. ఈ నేపథ్యంలో జననాల రేటును పెంచేందుకు చైనా అనేక కార్యక్రమాలు చేపడుతోంది.

# వచ్చే పదేళ్లలో అణు యుద్ధం

**- ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు**



ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఐదు, పదేళ్లలో అణుయుద్ధం జరగొచ్చన్నారు. ఎక్స్‌లో ఓ యూజర్ పోస్టుకు సమాధానంగా మస్క్ ఈ వ్యాఖ్యలు చేశారు. హంటర్ యాష్ అనే ఓ యూజర్ ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టాడు. 'అణ్వాయుధాలు ప్రధాన శక్తులమధ్య యుద్ధాన్ని, యుద్ధ ముప్పును నిరోధిస్తాయని ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలు పిచ్చిగా నమ్ముతున్నాయి. కాబట్టి.. ఆ ప్రభుత్వాలపై బయటి శక్తులనుంచి ఎలాంటి ఒత్తిడి ఉండదు' అని రాసుకొచ్చాడు. దీనికి ఎలాన్ మస్క్ బదులిస్తూ యుద్ధం కచ్చితంగా జరుగుతుందని పేర్కొన్నారు. 'యుద్ధం అనివార్యం. 5, 10ఏళ్లలో ఇది జరుగుతుంది' అని రాసుకొచ్చారు. అయితే, తన వ్యాఖ్యలపై మస్క్ ఎలాంటి వివరణ ఇవ్వలేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేసిన డోజ్ శాఖలో పనిచేసిన మస్క్... ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆందోళన రేకెత్తిస్తోంది. ఇక, యుద్ధం జరగబోతోందంటూ మస్క్ చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని కొందరు యూజర్లు గ్రోక్‌ను అడిగారు. దీనికి అది బదులిస్తూ., ఎలాన్ మస్క్ తన పోస్టుకు సంబంధించి ఎలాంటి వివరాలు వెల్లడించలేదని తెలిపింది. అయితే, గతంలో ఆయన చేసిన ప్రకటన ఆధారంగా.. సామూహిక వలసలు, రాజకీయ కారణాలవల్ల యూరప్- యూకేలోని అంతర్యుద్ధం జరగొచ్చని మస్క్ హెచ్చరించినట్టు తెలిపింది. దీంతోపాటు తైవాన్ విషయంలో యూఎస్- చైనా, ఉక్రెయిన్లోని ఘర్షణలు మూడో ప్రపంచయుద్ధంగా మారిందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు గురించి ప్రస్తావించింది.

# -ఇమ్రాన్‌ఖాన్ మృతి కథనాలు-

**- ఉద్రిక్తతల నడుమ రావల్పిండి!**



పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ మృతి చెందినట్టు వస్తోన్న వార్తలను ఆ దేశ ప్రభుత్వం ఖండించిన సంగతి తెలిసిందే. అయితే ఇమ్రాన్‌ఖాన్‌ను చూసేందుకు ఆయన కుటుంబసభ్యులను అనుమతించకపోవడం, అతని ఆరోగ్యపరిస్థితిపై ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో ఇమ్రాన్ పార్టీ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ కార్యకర్తలు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. మంగళవారం మాజీ ప్రధానికి అనుకూలంగా భారీ ర్యాలీకి రంగం సిద్ధం చేశారు. ఆందోళనకారులను అడ్డుకొనేందుకు ప్రభుత్వం రావల్పిండిలో సెక్షన్ 144 విధించింది. ప్రజా భద్రత దృష్ట్యా బుధవారం వరకు అన్ని బహిరంగ సభలు, ర్యాలీలు నిషేధిస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. కొన్ని గ్రూపులు రావల్పిండిలో శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ వెల్లడించింది.

**మానసికంగా హింసిస్తున్నారు: ఇమ్రాన్‌ఖాన్ కుమారులు**

ఈ పరిణామాలవేళ ఇమ్రానాఖాన్ కుమారులు ఖాసీం, సులేమాన్ మీడియాతో మాట్లాడుతూ.. తమ తండ్రి విషయంలో ఏదో జరగకూడనిది జరిగినట్టు అనుమానం వ్యక్తం చేశారు. ఆయన సురక్షితంగా ఉన్నారా, లేదా? ఆరోగ్యంగా ఉన్నారా? మరణించారా? అనే విషయాలు వెల్లడించకుండా జైలు అధికారులు తమను మానసికంగా హింసిస్తున్నారన్నారు. కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ.. తమ తండ్రిని చూసేందుకు అనుమతించట్లేదన్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై తమకు ఎలాంటి సమాచారం అందట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గత నెలన్నర రోజులనుంచి ఆయనను ఎవరూ కలవకుండా 'డెత్ సెల్'లో ఒంటరిగా నిర్బంధించినట్టు వస్తున్న వార్తలు తమను ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు.

## ఏదో సరదాకి...



న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టఫర్ లుక్సాన్ జిలేబీలు వేసి సందడి చేశారు. అక్లాండ్‌లోని టకానినిలో సిక్కు కమ్యూనిటీ నిర్వహించిన క్రీడా పోటీలకు స్థానిక ఎంపీ రిమా నల్లేతో కలిసి న్యూజిలాండ్ ప్రధాని హాజరయ్యారు. అక్కడి అథ్లెట్లు, ప్రదర్శనకారులు, స్వచ్ఛంద సేవకులతో ముచ్చటించిన అనంతరం జిలేబీలు వేస్తున్న వారి దగ్గరకు వెళ్లి.. సరదాగా జిలేబీలు వేశారు. అనంతరం అక్కడున్న వారికి స్వయంగా అందించారు. దీనికి సంబంధించిన వీడియోను ఆయన సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వైరల్‌గా మారింది. స్థానిక ఎంపీ రిమా నల్లే సైతం సిక్కు క్రీడా కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. సిక్కులు నిర్వహించే గేమ్స్‌లో కేవలం న్యూజిలాండ్‌వాసులే కాకుండా ప్రపంచ దేశాల క్రీడాకారులు పాల్గొన్నట్టు తెలిపారు.

# సిరీస్ పట్టేస్తారా..!

# నేడు సౌతాఫ్రికాతో రెండో వన్డే

రాంచీ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో గెలిచిన భారత్ రెండో వన్డే కోసం సిద్ధమయింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌పుర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో బుధవారం రెండో వన్డే జరగనుంది. సౌతాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో భారత్ 17 పరుగుల తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే. కోహ్లి (135) సెంచరీ చేయగా.. రోహిత్ (57) హాఫ్ సెంచరీతో మెరిశాడు. రాయపూర్‌లో జరిగే మ్యాచ్‌లోనూ గెలిచి మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను కైవసం చేసుకోవాలని టీమిండియా పట్టుదలతో ఉంది. ఈ మైదానంలో భారత్ ఇప్పటివరకు ఒకే వన్డే మ్యాచ్ ఆడగా.. ఘన విజయం సాధించింది. స్టార్ బ్యాటర్లు రో–కో సూపర్ ఫామ్‌లో ఉండటం భారత్‌కు కలిసొచ్చే విషయం.



కోహ్లికి ఎర్రగులాబీలతో స్వాగతం

ఈ మ్యాచ్ కోసం సోమవారం సాయంత్రం భారత జట్టు రాయ్‌పుర్‌కు చేరుకుంది. టీమిండియా ప్లేయర్లు హోటల్‌లోకి వెళ్లే ముందు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లికి చిన్నారుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. కోహ్లిని చూసి సంబరపడిన పిల్లలు అతని చేతికి ఎర్ర గులాబీలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. విరాట్ కూడా నవ్వుతూ వాటిని స్వీకరించి నెమ్మదిగా ముందుకు కదిలాడు. కోహ్లిని చూసినప్పుడు పిల్లలు సంబరపడిపోయారు. నక్షత్రాన్ని దగ్గర నుంచి చూస్తే.. ఎలాంటి అనుభూతి వస్తుందో.. పిల్లలకు కూడా కోహ్లిని చూసినప్పుడు అలాంటి అనుభవమే కలిగింది. ఆ విషయం వారి ముఖాల్లో స్పష్టంగా కనిపించింది. ఆ చిన్నారులు చూపిన అభిమానంకు కోహ్లి కూడా ఎమోషనలయ్యాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

**అప్పుడు నేను స్కూల్లో ఉన్నా: బవుమా**



తొలి వన్డేకు దూరంగా ఉన్న సౌతాఫ్రికా కెప్టెన్ తెంబా బవుమా రెండో వన్డేకు అందుబాటులో ఉండనున్నాడు. ఈ నేపథ్యంలో మంగళవారం నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో బవుమా మాట్లాడుతూ.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి రాకతో టీమ్ ఇండియా బలంగా మారిందని, అయితే రో–కోను ఎదుర్కోవడం తమకు కొత్తేమీ కాదన్నాడు. 2007 టీ20 ప్రపంచ కప్ లో రోహిత్ ఆడుతున్నప్పుడు తాను స్కూల్లో ఉన్నానని బావుమా గుర్తుచేసుకున్నాడు. టీమిండియా 2007 టీ20 ప్రపంచ కప్ సాధించిన జట్టులో రోహిత్ శర్మ సభ్యుడిగా ఉన్న సంగతి తెలిసిందే. చాలా అనుభవం, నైపుణ్యం కలిగి ఉన్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి చేరికతో భారత జట్టు బలంగా మారిందని బవుమా అన్నాడు. అయినప్పటికీ వారితో ఆడటం మాకు కొత్తేమీ కాదు. రోహిత్‌తో మా జట్టు 2007 నుంచి ఆడుతోంది. 2007 టీ20 ప్రపంచ కప్‌లో అతను ఆడుతున్నప్పుడు నేను పాఠశాలలో విద్యార్థిగా ఉన్నా. కోహ్లి, రోహిత్ వరల్డ్ క్లాస్ ప్లేయర్స్ వారితో చాలా మ్యాచ్‌లు ఆడాం. కొన్నిసార్లు పైచేయి సాధించాం. ఇవన్నీ సిరీస్‌ను మరింత ఉత్తేజకరంగా మారుస్తాయని బవుమా పేర్కొన్నాడు.

# పడిక్కల్ విధ్వంసం

**తమిళనాడుపై కర్ణాటక ఘన విజయం**

సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీలో కర్ణాటక స్టార్ ప్లేయర్ దేవదత్ పడిక్కల్ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. మంగళవారం తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లో కేవలం 46 బంతుల్లోనే సెంచరీ (102) సాధించాడు. ఈ శతకంలో10 ఫోర్లు, 6 సిక్సర్లు ఉన్నాయి. పడిక్కల్ విధ్వంసకర సెంచరీతో పాటు శరత్ (23 బంతుల్లో 53), స్మరణ్ రవిచంద్రన్ (29 బంతుల్లో 46 నాటౌట్) కూడా సత్తా చాటడంతో కర్ణాటక జట్టు భారీ స్కోర్ చేసింది. అనంతరం బ్యాటింగ్ దిగిన తమిళనాడు 100 పరుగులకే ఆలౌటైంది. దీంతో 145 పరుగుల భారీ తేడాతో కర్ణాటక ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన తమిళనాడు బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ దిగిన కర్ణాటక జట్టు నిర్ణీత 20 ఓవర్లకు 3 వికెట్లు కోల్పోయి.. 245 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఓపెనర్లు శరత్, మయాంక్ అగర్వాల్ మంచి ఆరంభాన్ని ఇచ్చారు. తొలి వికెట్ కు 69 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు.



నటరాజన్ బౌలింగ్‌లో మయాంక్ అగర్వాల్ పెవిలియన్ చేరాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్ కు వచ్చిన దేవదత్ పడిక్కల్ తమిళనాడు బౌలర్లపై విరుచుకుపడ్డాడు. దేవ్‌దత్ పడిక్కల్ ఆకాశమే హద్దుగా చెలరేగి.. కేవలం 46 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మయాంక్ అగర్వాల్ 24, కరుణ్ నాయర్ 4 పరుగులకే ఔటయ్యారు. తమిళనాడు బౌలర్లలో సోనూ యాదవ్ 2, టి నటరాజన్ ఒక వికెట్ తీశారు. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా పడిక్కల్ నిలిచాడు. కాగా, ప్రస్తుత సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో ఇప్పటికే తొమ్మిది సెంచరీలు (పడిక్కల్ శతకంతో కలిపి) నమోదయ్యాయి. ముంబై ఆటగాడు ఆయుష్ మాత్రే 2, అభిమన్యు ఈశ్వరన్, రోహన్ కున్నుమ్మల్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, ఉర్విల్ పటేల్, వైభవ్ సూర్యవంశీ తలో సెంచరీ చేశారు.

# ఐపీఎల్ వేలానికి మ్యాక్స్‌వెల్ దూరం



ఐపీఎల్– 2026 సీజన్ కోసం ఈ నెల 16న అబుదాబిలో మినీ వేలం జరగనుంది. అయితే, ఈసారి చాలామంది స్టార్ ఆటగాళ్లు వివిధ కారణాలతో ఈ సీజను దూరమవుతున్నారు. మినీ వేలానికి ముందు స్టార్ ప్లేయరంతా ఈ లీగ్‌కు వీడ్కోలు పలుకుతున్నారు. ఇప్పటికే ఫాఫ్ డుప్లెసిస్, ఆండ్రీ రస్సెల్, మొయిన్ అలీ వంటి ఆటగాళ్లు ఐపీఎల్‌కు గుడ్ బై చెప్పిన విషయం తెలిసిందే. ఈ జాబితాలోనే మరో స్టార్ ఆటగాడు గ్లెన్ మ్యాక్స్‌వెల్ కూడా చేరినట్లు తెలుస్తోంది ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఈ వేలానికి తన పేరును రిజిస్ట్రేషన్ చేసుకోలేదని సమాచారం. గతేడాది పంజాబ్‌కు ఆడిన మ్యాక్సీ నిరాశపర్చాడు. ఏడు మ్యాచ్‌ల్లో 48 పరుగులే చేసి నాలుగు వికెట్లు మాత్రమే పడగొట్టాడు. తర్వాత గాయం కారణంగా టోర్నీకి దూరమయ్యాడు.

# పిన్న వయసులో సెంచరీ.. వైభవ్ రికార్డ్



సెంచరీల సంచలనం వైభవ్ సూర్యవంశీ.. మరో రికార్డు నెలకొల్పాడు. దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాద్ అలీ ట్రోఫీలో బీహార్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న వైభవ్.. ఈ టోర్నీలో అతి పిన్న వయసు(14 ఏళ్ల 250 రోజులు)లో సెంచరీ చేసిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. మంగళవారం మహారాష్ట్ర–బీహార్ మధ్య జరిగిన మ్యాచ్‌లో సూర్యవంశీ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో అతడు 61 బంతులు ఎదుర్కొని 7 ఫోర్లు, 7 సిక్సుల సాయంతో 108 పరుగులు చేశాడు. వైభవ్‌కు ముందు ఈ రికార్డు మహారాష్ట్ర ఆటగాడు విజయ్ జోల్ పేరిట ఉంది. మహారాష్ట్ర తరపున ఆడిన విజయ్ 2013లో ముంబయితో జరిగిన 63 బంతుల్లో సెంచరీ చేశాడు. అప్పుడు అతని వయసు 18 ఏళ్ల 118 రోజులు. ఇటు వైభవ్‌కు ఈ టోర్నీలో ఇదే తొలి శతకం. అతడు 15 ఏళ్లు నిండక ముందే టీ20ల్లో మూడో శతకం చేయడం విశేషం. అంతకు ముందు ఐపీఎల్ 2025, ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2025లోనూ వైభవ్ సెంచరీల మోత మోగించిన విషయం తెలిసిందే. ఇక మ్యాచ్ విషయానికొస్తే, సూర్యవంశీ సెంచరీతో చెలరేగడంతో తొలుత బ్యాటింగ్ చేసిన బీహార్ 20 ఓవర్లకు మూడు వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది.

**మహారాష్ట్ర విజయం**

కాగా 177 పరుగుల లక్ష్యాన్ని మహారాష్ట్ర ఐదు బంతులు మిగిలుండగానే 7 వికెట్లు కోల్పోయి ఛేదించిది. కెప్టెన్ పృథ్వీ షా (66, 30 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్) మెరిశాడు. అతను 21 బంతుల్లో హాఫ్ సెంచరీ చేశాడు. నీరజ్ జోషి (30), రంజిత్ (27), నిఖిల్ నాయక్ (22) రాణించారు.

**రీ ఎంట్రీలో అదరగొట్టిన హార్దిక్**

# పంజాబ్‌పై బరోడా గెలుపు



సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 ట్రోఫీలో బరోడా వరుసగా రెండో విజయం సాధించింది. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో మంగళవారం పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో బరోడా ఏడు వికెట్ల తేడాతో గెలిచింది. గాయం బారిన పడిన టీమిండియా స్టార్ ప్లేయర్ హార్దిక్ పాండ్య ఈ మ్యాచ్‌తోనే పునరాగమనం చేశాడు. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 222 పరుగులు చేసింది. ఈ భారీ లక్ష్యాన్ని బరోడా.. 19.1 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి ఛేదించింది. హార్దిక పాండ్య(77) మెరుపు ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఓపెనర్లు విష్ణు సోలంకి(43), శాశ్వత్ రావత్(31) శుభారంభాన్ని అందించారు. వన్‌డౌన్‌లో వచ్చిన శివాలిక్ వర్మ(47) రాణించాడు.

పంజాబ్ బ్యాటర్లలో కెప్టెన్ అభిషేక్ శర్మ(50) అర్ధ శతకం బాదాడు. అన్మోల్ ప్రీత్ సింగ్(69), నమన్ ధీర్(39) రాణించారు. బరోడా బౌలర్లలో రాజ్ లింబానీ 3, రసిఖ్ సలామ్, హార్దిక్ పాండ్య, అతిత్ షెత్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న హార్దిక్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. ఈ ఏడాది జరిగిన ఆసియా కప్ సూపర్4లో శ్రీలంకతో మ్యాచ్ సందర్భంగా గాయపడిన హార్దిక్ ఇటీవల కోలుకుని ఫిట్‌నెస్ సాధించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ బరిలోకి దిగి డిసెంబర్ 9 నుంచి సౌతాఫ్రికాతో మొదలుకానున్న టీ20 సిరీస్‌కు సిద్ధమవుతున్నాడు.

# ఓటమికి హెడ్‌కోచ్ బాధ్యత వహించాలి



గౌతమ్ గంభీర్ ప్రధాన కోచ్ అయిన తర్వాత స్వదేశంలో భారత్ రెండు టెస్టు సిరీస్‌ల్లో వైట్‌వాష్‌కు గురైంది. గతేడాది న్యూజిలాండ్ చేతిలో వైట్ వాష్.. ఆ తర్వాత శ్రీలంక, ఆసీస్‌తో వన్డే సిరీస్ ఓటమి.. తాజాగా సౌతాఫ్రికాతో టెస్టుల్లో వైట్‌వాష్. గౌతమ్ గంభీర్ టీమిండియాకు ప్రధాన కోచ్ అయిన 16 నెలల కాలంలో భారత్ వరుసగా ఘోర పరాభవాలు ఎదుర్కొంటోంది. స్వదేశంలోనే టీమిండియా ఓడిపోతుండటంతో గంభీర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. సౌతాఫ్రికాతో టెస్టులో భారత్ అత్యంత పేలవమైన ఆటతీరు ప్రదర్శించింది. ప్రొటీస్ స్పిన్నర్లను ఎదుర్కోలేక భారత బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. బౌలర్లు కూడా అంతగా ప్రభావం చూపలేకపోయారు. ఫలితం.. సిరీస్ ఓటమి. ఈ నేపథ్యంలో సౌతాఫ్రికాతో టెస్టు సిరీస్ వైట్‌వాష్ గురించి మాజీ కోచ్ రవిశాస్త్రి తాజాగా స్పందించాడు. తాను గంభీర్‌ను సపోర్ట్ చేయడం లేదని, కానీ ఆటగాళ్లు కూడా మరింత బాధ్యతాయుతంగా ఆడాల్సిన అవసరముందని పేర్కొన్నాడు. గువాహటి టెస్టులో భారత్ టాప్ ఆర్డర్ విఫలమైంది. 95/1 నుంచి చూస్తుండగానే వరుసగా వికెట్లు కోల్పోయి 130/7తో కష్టాల్లో పడింది. అలా అని టీమ్ ఇండియా పేలవమైన జట్టు కాదు. మన ఆటగాళ్లు ఎంతో ప్రతిభావంతులు. వారికి స్పిన్ బౌలింగ్ ఎదుర్కోవడం కొత్త కాదు. చిన్నప్పటి నుంచి స్పిన్ ఆడుతున్నారు. కాబట్టి, కచ్చితంగా వారు మరింత బాధ్యత తీసుకుని ఆడాలని రవిశాస్త్రి అన్నాడు. జట్టు పేలవ ప్రదర్శన విషయంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను మీరు మద్దతు ఇస్తున్నారా అని ప్రశ్నించగా.. నేను అతడిని కాపాడాలనుకోవటం లేదు. 100 శాతం అతను కూడా బాధ్యత తీసుకోవాలి. నేను కోచ్‌గా ఉన్నప్పుడు ఇది జరిగుంటే మొదటి నేనే బాధ్యత తీసుకునేవాడిని. కానీ, జట్టు సమావేశంలో ఆటగాళ్లను కచ్చితంగా ప్రశ్నించేవాడినని రవిశాస్త్రి సమాధానమిచ్చాడు.



## అఖండ-2 టికెట్ ధరల పెంపు

బాలకృష్ణ, బోయపాటి కాంబోలో రూపొందిన పాన్ ఇండియా చిత్రం ‘అఖండ2: తాండవం’. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న సినిమా డిసెంబరు 5న థియేటర్లను హిట్ చేయనుంది. ఈక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ‘అఖండ2’ టికెట్ ధరలను పెంచుకునేందుకు అనుమతినిచ్చింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. సింగిల్ స్క్రీన్‌లో రూ.75, మల్టీ ప్లెక్స్‌లో రూ.100 (జీఎస్టీతో కలిపి) ధర పెంచుకునేందుకు వెసులుబాటు కల్పించింది. డిసెంబరు 4న రాత్రి 8 గంటల నుంచి 10 గంటల మధ్యలో ప్రీమియర్‌కు కూడా అనుమతి లభించింది. ఈ టికెట్ ధరను రూ.600గా (జీఎస్టీతో కలిపి) నిర్ణయించారు. రోజుకు ఐదు షోలతోపాటు, పెంచిన ధరలు విడుదల తేదీనుంచి 10 రోజులపాటు అమల్లో ఉంటాయి.

## నవ్వులు పంచనున్న ‘జీవోఏటీ’



‘జీవోఏటీ’తో నవ్వులు కురిపించేందుకు సిద్ధమయ్యాడు సుడిగాలి సుధీర్. ఆయన హీరోగా నటించిన కామెడీ మూవీ ఇది. దివ్య భారతి హీరోయిన్. తాజాగా విడుదలైన టీజర్ నవ్వులు పంచేలా ఉంది. ఈ సినిమా విడుదల తేదీని త్వరలో ప్రకటించనున్నారు.

## పేరెంట్స్‌ని ఆరాధించండి



కుటుంబానికి అధిక ప్రాధాన్యమివ్వాలంటూ నటుడు శివ కార్తికేయన్ ఫ్యాన్స్‌కు పిలుపునిచ్చాడు. తల్లిదండ్రులను, భగవంతుడిని ఆరాధించాలని విజ్ఞప్తి చేశాడు. సోషల్ మీడియాని సరైన రీతిలో వినియోగించుకుని, కెరీర్‌లో ముందుకెళ్లాలని సలహా ఇచ్చారు. చెన్నైలో నిర్వహించిన ఎంటర్‌టైన్‌మెంట్ యాప్ లాంచ్ ఈవెంట్లో మాట్లాడారు. కార్యక్రమంలో బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, ప్రపంచ చెస్ చాంపియన్ గుకేశ్ దొమ్మిరాజు పాల్గొన్నారు. “సోషల్ మీడియాకు అతుక్కుపోయి విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దు. కెరీర్‌పై దృష్టిపెట్టండి. అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో నాకు ఖాతాలున్నా.. ఆయా యాప్స ఎప్పుడు? ఏ చర్చ జరుగుతుంటుందో నాకు తెలియదు. మీరు కూడా మీ అవసరం మేరకు సోషల్ మీడియాని వాడండి. మిగిలిన విషయాలు పట్టించుకోవద్దు. అలాగే నన్ను అభిమానించే బదులు మీ తల్లిదండ్రులను ఆరాధించండి” అని శివ కార్తికేయన్ పేర్కొన్నారు. ఇటీవల ‘మదరాసి’తో ప్రేక్షకుల ముందుకొచ్చిన శివ కార్తికేయన్ ప్రస్తుతం ‘పరాశక్తి’లో నటిస్తున్నారు. పొలిటికల్ డ్రామాగా సుధా కొంగర తెరకెక్కిస్తున్న సినిమాలో శ్రీలీల హీరోయిన్. రవిమోహన్, అధర్వ కీలక పాత్రలు పోషిస్తున్నారు. 2026 సంక్రాంతికి విడుదల కానుంది.

## ‘ధురంధర్’.. మోహిత్ కథ కాదు

రణ్వీర్‌సింగ్ హీరోగా నటించిన ‘ధురంధర్ సినిమా కథకు, అమరుడైన మేజర్ మోహిత్‌శర్మ జీవితానికి సంబంధం లేదని ‘సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్’ (సీబీఎఫ్‌సీ) స్పష్టం చేసింది. దిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు సినిమాని పునఃపరిశీలించింది. అనుమతి లేకుండా తమ కుమారుడి జీవితాధారంగా ‘ధురంధర’ను తెరకెక్కించారంటూ మోహిత్ తల్లిదండ్రులు కొన్ని రోజుల క్రితం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన సంగతి తెలిసిందే. మేజర్ మోహిత్‌శర్మ జీవితాధారంగానే ఈ సినిమా తెరకెక్కిందన్న చర్చ మీడియా, సోషల్ మీడియాలోనూ జరిగిందని, దానిపై చిత్ర బృందం స్పందించడంగానీ, తమను సంప్రదించడంగానీ చేయలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ సినిమాని తాము ప్రత్యేకంగా చూసే అవకాశం కల్పించాలని, అప్పటి వరకూ మూవీ రిలీజ్‌ను ఆపాలంటూ న్యాయస్థానాన్ని కోరారు.



## సెన్సిబుల్ లవ్‌స్టోరీగా మోగ్లీ



తెలుగు బుల్లితెర స్టార్ యాంకర్ సుమ అలాగే పాపులర్ నటుడు రాజీవ్ కనకాల తనయుడు రోషన్ కనకాల డీసెంట్ డెబ్యూతో తెలుగు తెరకు పరిచయమైన సంగతి తెలిసిందే. ఇక తన తరువాతి ప్రాజెక్టుగా ‘మోగ్లీ 2025’తో రాబోతున్నాడు. నేషనల్ అవార్డు విన్నింగ్ దర్శకుడు సందీప్ రాజ్ తెరకెక్కించిన సినిమా నుంచి ఒక ఇంటెన్స్ అండ్ ఎమోషనల్ ట్రైలర్ కట్‌ని తాజాగా వదిలారు. ఈ ట్రైలర్‌లో హీరో హీరోయిన్ల నడుమ ప్రేమ కథ సెన్సిబుల్ అండ్ ఎమోషనల్‌గా కనిపిస్తుండగా.. ఇలాంటి స్టోరీ మధ్యలో ఎంటరైన పోలీస్ ఆఫీసర్‌గా బండి సరోజ్‌కుమార్ ట్రాక్ నుంచి మంచి ఇంటెన్స్‌గా అనిపించింది. అలాగే సినిమా కోసం మేకర్స్ అడవుల్లో చాలానే కష్టపడినట్టు కనిపిస్తుంది. అలాగే రోషన్ కూడా చాలా ఈజ్‌గా మంచి ఎమోషన్స్‌తో కూడిన సాలిడ్ పెర్ఫామెన్స్‌ని ఇచ్చినట్టు అర్థమవుతుంది. ట్రైలర్ స్కోర్ కానీ, కెమెరా వర్క్‌లు బాగున్నాయి. డిసెంబర్ 12న వస్తున్న సినిమా ఎలా ఉంటుందో వేచి చూడాలి. ఈ సినిమాని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే.

## అక్కడ.. స్టార్ స్టేటస్ ప్రదర్శించాలి

హిందీ, మలయాళ చిత్ర పరిశ్రమల మధ్య ఎంతో వ్యత్యాసముందని నటుడు దుల్కర్ సల్మాన్ అన్నారు. భాషతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో అలరిస్తున్న దుల్కర్.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో బాలీవుడ్‌లో పనిచేసిన అనుభవాన్ని పంచుకున్నారు. హిందీ సినిమాలో నటించేటప్పుడు పెద్ద స్టార్ అనిపించుకోకపోతే వాళ్లు ఎంతో నిర్లక్ష్యం చేస్తారని గుర్తు చేసుకున్నాడు. “నేను బాలీవుడ్‌లో నటించేటప్పుడు నా చుట్టూ ఎప్పుడూ ఇద్దరు వ్యక్తులు ఉండేవారు. నేను స్టార్ అని అందరినీ నమ్మించాల్సి వచ్చింది. లేకపోతే నాకు కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా ఉండదు. మోనిటర్ చూడడానికి స్థలం కూడా ఇవ్వరు. మన చుట్టూ జనాలుంటేనే వాళ్లు మనల్ని గుర్తిస్తారు. లగ్జరీ కారులో వస్తేనే మనల్ని స్టార్ అనుకుంటారు. అలాంటి భావన దురదృష్టకరం. మలయాళ సినిమా సెట్‌లో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంటుంది. ఎక్కువ ఖర్చు ఉండదు. లగ్జరీకి ప్రాధాన్యం ఇవ్వరు. రాష్ట్రంలో ఎన్నో ప్రాంతాల్లో షూటింగ్ చేస్తాం. ఇంటినుంచి అన్నీ తెచ్చుకుంటాం. ఎక్కువగా సొంత ఖర్చులే పెట్టుకుంటాం” అని దుల్కర్ అన్నారు. 2018లో దుల్కర్ కార్వాన్ చిత్రంతో హిందీ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ఇటీవలే ‘కాంత’తో ప్రేక్షకులను పలకరించారు. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం డిసెంబర్ 12నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారం కానున్నట్టు వార్తలు వస్తున్నాయి.

# భారీ రన్‌టైమ్‌తో ‘ది రాజా సాబ్’

ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా ఫిల్మ్ ‘ది రాజా సాబ్’. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న మూవీకి సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో సినిమా రన్‌టైంపై స్పష్టత వచ్చింది. ‘ది రాజా సాబ్’కు సంబంధించి అమెరికాలో బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. ఈ క్రమంలో భారీ రన్‌టైంతో మూవీని విడుదల చేస్తున్నారు. టికెట్ బుకింగ్ వెబ్‌సైట్‌లో ఉంచిన వివరాల ప్రకారం మూవీ నిడివి 3 గంటల 14 నిమిషాలుగా కనిపిస్తోంది. ఇటీవలి కాలంలో ప్రభాస్ నటించిన సినిమాల నిడివి 3గంటలపైనే ఉన్నాయి. కానీ, మారుతి సినిమాలు మాత్రం తక్కువ నిడివితోనే వచ్చాయి. ఇద్దరి కాంబోలో వస్తోన్న తొలి చిత్రం కావడం, హారర్ కామెడీ నేపథ్యంలో వస్తుండటంతో ఈ మూవీపై భారీ అంచనాలున్నాయి. ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలుగా కనిపించనున్నారు. సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్నారు. మొదట ఈ సినిమాను డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావించారు. పోస్ట్ ప్రొడక్షన్ పనుల కారణంగా జనవరి 9కు వాయిదా వేశారు. ‘ఐమాక్స్ వెర్షన్‌తో సహా అన్ని ఫార్మాట్లలో ఒకేసారి ప్రేక్షకుల ముందుకురానుంది. వీలైనంత త్వరగా పనులు పూర్తిచేసి ఫస్ట్ కాపీని సిద్ధం చేస్తాం. ఈ సంక్రాంతికి అన్ని థియేటర్లలో సందడిని రెట్టింపు చేసేందుకు ‘రాజా సాబ్’ సిద్ధమవుతున్నాడు. విశ్వప్రసాద్ ఎక్కడా రాజీ పడకుండా దీన్ని నిర్మిస్తున్నారు. మారుతి ప్రతి విషయంలోనూ రెట్టింపు శ్రద్ధ తీసుకొని దీన్ని సిద్ధం చేస్తున్నారు” అని నిర్మాణ సంస్థ ఇటీవల పేర్కొంది.





## కథ ఓకే.. ఎప్పుడనేదే సస్పెన్స్



నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం టాలీవుడ్‌లో రెండో ర్యాంక్ హీరోలలో అగ్రస్థానంలో దూసుకెళ్తున్నారు. థియేట్రికల్ కాకుండా నాని సినిమాల నాన్-థియేట్రికల్ మార్కెట్ కూడా బలంగానే ఉండటంతో, ఆయనతో పనిచేయడానికి అనేక ప్రతిభావంతులైన దర్శకులు ముందుకొస్తున్నారు. ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ‘ది ప్యారడైజ్’ షూటింగ్‌లో నాని బిజీగా ఉన్నారు. ఈ చిత్రం 2026 మొదటి అర్ధభాగంలో విడుదల కానుంది. తర్వాత సుజీత్ దర్శకత్వంలో ఒక యాక్షన్ డ్రామాకు నాని సిద్ధమవుతున్నారు. అంతేకాక, తమిళ దర్శకుడు ప్రేమ్‌కుమార్‌తో కూడా నాని చర్చలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. ఇటీవల ఈ ఇద్దరూ కలుసుకొని ఒక కొత్త కాన్సెప్ట్‌పై మాట్లాడుకున్నారు. ఆ ఐడియా నానికి నచ్చడంతో ఆయన ఫార్మల్‌గా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ‘96’, ‘మెయ్యళగన్’వంటి హృదయానికి హత్తుకునే సినిమాలు తీసిన ప్రేమ్ కుమార్‌పై నానికి చాలాకాలంగా అభిమానముంది. ఇంటర్వ్యూలో కూడా నాని దీనిని ఎన్నిసార్లో వెల్లడించారు. అయితే నాని-ప్రేమ్‌కుమార్ సినిమా త్వరగా మొదలయ్యేలా కనిపించడం లేదు. ఎందుకంటే ఇద్దరికీ ముందుగా పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులు ఉన్నాయి. నాని వరుసగా రెండు చిత్రాలకు కమిట్ అవ్వగా, ప్రేమ్‌కుమార్‌కు విక్రమ్‌తోపాటు మరికొన్ని సినిమాలు లైన్‌లో ఉన్నాయి. అన్నీ సెట్ అయితే త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది.